సాక్షి 24/7
కృష్ణా జిల్లా
మంగళవారం 2-1-2018



పుస్తక సంబరం

29వ పుస్తక మహోత్సవం సోమవారం విజయవాడలోని స్వరాజ్యమైదానంలో ప్రారంభమైంది. భారత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సీఎం చంద్రబాబు పుస్తకాల పండుగను ప్రారంభించగా, సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ స్టాళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా వారు ముగ్గురు కలిసి చిరునవ్వులు చిందిస్తున్న దృశ్యం.

9లో

భక్తితో తమన్నా



ప్రముఖ నటి తమన్నా సోమవారం ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆమెకు వేదపండితులు ఆశీర్వచనం అందజేశారు.

20లో

సినిమా రిలీజ్‌కు ముందు టీజర్ రావడం తెలిసిందే. సినిమాపై ఆసక్తి పెంచడానికి టీజర్ విడుదల చేస్తారు. విజయవాడ శివారు ప్రాంతానికి చెందిన టీడీపీ ప్రజాప్రతినిధి కోడిపందేలకు కూడా టీజర్ రిలీజ్ చేశారు. కొత్త సంవత్సరం ప్రారంభం సందర్భంగా సోమవారం భారీస్థాయిలో కోడిపందేలు నిర్వహించారు. ఇదేదో మామూలు టీజర్ కాదండోయ్. ఏకంగా ఒక్కరోజులోనే రూ.2కోట్ల వరకూ చేతులు మార్చేసిందంటే నమ్మాల్సిందే. దీనిని బేరీజుగా చేసుకుని సదరు తమ్ముడు సంక్రాంతికి వందల కోట్లపందేలకు శ్రీకారం చుట్టనున్నారు.



కొక్కొరొక్కో 'మనీ'

2లో

- టీడీపీ ప్రజాప్రతినిధి అతిథి గృహంలో యథేచ్ఛగా పందేలు
- పోరంకిలో జోరుగా సాగిన న్యూ ఇయర్ జూదం
- ఒక్క రోజులోనే చేతులు మారిన రూ.2కోట్లు
- కన్నెత్తి చూడని అధికార యంత్రాంగం
- ఇక సంక్రాంతికి వందల కోట్లల్లోనే పందేలు

అంతంతమాత్రమే..

- జిల్లాలో ఊపందుకోని ధాన్యం కొనుగోళ్లు
- కొన్ని కేంద్రాల్లో ఇప్పటికీ ప్రారంభం కాలేదు
- మద్దతు ధర, ఆంక్షలతో రైతుల అనాసక్తి
- ఏం చేయాలో పాలుపోని స్థితిలో అన్నదాత

13లో

బొమ్ములూరులో ఇరువర్గాల ఘర్షణ

- న్యూ ఇయర్ వేడుకల్లో అపశ్రుతి
- పోలీసులపై రెచ్చిపోయిన టీడీపీ నాయకులు
- ఎస్సై, ఇతర సిబ్బందిపై దాడి
- కేక్ కట్ చేస్తుండగా వివాదం

మెయిన్‌లో



నాల్గో విడత స్వీకరించిన అర్జీలు **1,83,000**

పరిష్కారానికి నోచుకోనివి (అధికారిక లెక్క ప్రకారం) **10,000**

క్షేత్రస్థాయిలో పరిష్కారానికి నోచుకోనివి **50** శాతం

ఈసారైనా సమస్యలు తీరేనా?

- నేటి నుంచి ఐదో విడత 'జన్మభూమి-మా ఊరు'
- నాల్గో విడతలో పెండింగ్‌లో 50 శాతానికి పైగా అర్జీలు
- ప్రస్తుతం ఐదో విడత ప్రజల్లోకి..
- సమస్యలతో స్వాగతం పలకనున్న జిల్లావాసులు

2లో



గ్రాండ్ వెల్‌కమ్



నూతన సంవత్సరానికి జిల్లా ఘనస్వాగతం పలికింది. ఆదివారం అర్ధరాత్రి 2018కు వెల్‌కమ్ చెప్పిన యువత తెల్లవారుజాము వరకూ రోడ్లపై సందడి చేసింది. కేక్ కటింగ్‌లు, డీజే డ్యాన్సులు, హుషారెత్తించే మ్యూజిక్‌తో ప్రతి ఒక్కరూ కేరింతలు కొట్టారు. విజయవాడలోని బందరురోడ్డు కిటకిటలాడింది.

18లో

పసి మొగ్గపై పైశాచికం



అభంశుభం తెలియని 17ఏళ్ల మూగ, చెవుడు యువతిపై ఓ కామాంధుడు అత్యాచారం చేసిన సంఘటన విజయవాడలోని భవానీపురంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. 55ఏళ్ల సాంబశివరావు అనే వ్యక్తి చిన్నారిపై నెల రోజులుగా ఈ ఘాతుకానికి పాల్పడుతున్నాడని తల్లి సోమవారం భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

2లో

కొక్కొరొక్కో ‘మనీ’

సాక్షి, అమరావతిబ్యూరో: అది విజయవాడ శివారు పోరంకిలోని టీడీపీ ప్రజాప్రతినిధి అతిథి గృహం. సోమవారం ఉదయం ఆయన కొత్త సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఉదయం, మధ్యాహ్నం వరకూ అధికారులు, కార్యకర్తలు వచ్చి టీడీపీ ప్రజాప్రతినిధికి శుభాకాంక్షలు చెబుతూనే ఉన్నారు. మధ్యాహ్నం తరువాత ఆ అతిథి గృహ ప్రాంగణంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. గోదావరి జిల్లాలతోపాటు పలు ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో వాహనాల్లో పలువురు నేతలు అక్కడకు చేరుకున్నారు. కాసేపటికే ఆ అతిథిగృహం ప్రహరీ చుట్టూ డేరాలు కట్టేశారు. అంతవరకు అక్కడే ఉన్న పోలీసులు, అధికారులు మెల్లగా జారుకున్నారు. ఇదంతా ఏమిటా? అని ఆశ్చర్యపోతున్న స్థానికులకు కొంతసేపటికే అసలు విషయం తెలిసింది. ఆ అతిథిగృహం ప్రాంగణంలో కోడిపందేలకు తెర తీశారు. ప్రజాప్రతినిధి దగ్గరుండి మరీ పందేల నిర్వహణను పర్యవేక్షించారు. అందుకోసం ముందుగానే జిల్లాతోపాటు గోదావరి జిల్లాల నుంచి కూడా పలువురిని ఆహ్వానించారు. దీంతో సోమవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకూ కోడిపందేలు జోరుగా సాగాయి. అరుపులు, కేకలతో ఆ ప్రాంగణం హోరెత్తిపోయింది.

రూ.2కోట్లు హాంఫట్

సోమవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకూ 12 పందేలు నిర్వహించారు. ఒక్కో దానికి రూ.10లక్షల నుంచి రూ.15లక్షల వరకూ పందేలు కాసినట్టు తెలిసింది. మొత్తంమీద రూ.2కోట్ల వరకు చేతులు మారాయి. వచ్చే సంక్రాంతికి భారీగా కోడిపందేలు నిర్వహించాలని ఆ టీడీపీ ప్రజాప్రతినిధి ఇప్పటికే సిద్ధపడిపోయారు. రాజధాని ప్రాంతంలో కోడిపందేల దందా తన గుప్పెట్లోనే ఉండాలన్నది ఆయన పట్టుదల. అందుకోసమే కొత్త ఏడాది సందర్భంగా సోమవారం రిహార్సల్స్ నిర్వహించారని ఆయన వర్గీయులే తెలిపారు. అనుకున్న దాని కంటే బాగా పందేలు సాగాయని కూడా వారు చెప్పడం విశేషం. దీంతో సంక్రాంతికి ఇంతకు పది రెట్లు మించి పందేలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. సంక్రాంతి పండుగ మూడు రోజులూ వందలకోట్లలో పందేలు సాగుతాయని కూడా వారు చెబుతున్నారు.

కన్నెత్తి చూడని అధికార యంత్రాంగం

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులు ఇప్పటికే ప్రకటించారు. కానీ, విజయవాడలోనే సోమవారం దర్జాగా పందేలు నిర్వహించడం గమనార్హం. రెవెన్యూ, పోలీసు అధికారులకు ఆ విషయం తెలుసన్నది కూడా స్పష్టమవుతోంది. పందేల ప్రారంభానికి ముందే అక్కడి నుంచి జారుకున్నారు. తాము కోడిపందేలు నిర్వహిస్తామని, ఏమాత్రం పట్టించుకోవద్దని టీడీపీ ప్రజాప్రతినిధి అధికారులకు ముందుగానే తెల్చిచెప్పారన్నది బహిరంగ రహస్యం. అధికార పార్టీ ప్రజాప్రతినిధే దగ్గరుండి మరీ కోడిపందేలు నిర్వహిస్తే.. అధికార యంత్రాంగం పరోక్షంగా సహకరిస్తే.. ఇక అడ్డేముంది.

గ్రూప్-3లో అచ్చెంపాలెం అభ్యర్థికి మొదటి ర్యాంకు



ఘంటసాల (అవనిగడ్డ): ఇటీవల విడుదలైన ఏపీపీఎస్సీ గ్రూపు–3 పంచాయతీ కార్యదర్శి ఫలితాల్లో కృష్ణాజిల్లా ఘంటసాల మండలంలోని అచ్చెంపాలేనికి చెందిన చందన ప్రభుకిషోర్ జిల్లా మొదటి ర్యాంకు సాధించాడు. ప్రస్తుతం తెలంగాణలోని బాలానగర్‌లో పంచాయతీ కార్యదర్శిగా ఉద్యోగం చేస్తున్న ప్రభుకిషోర్ ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగం సాధించడానికి ప్రయత్నించాడు. దీంతో ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో 2017, ఆగస్టులో నిర్వహించిన గ్రూపు–3 పంచాయతీ కార్యదర్శికి జరిగిన పరీక్షలు రాయగా, డిసెంబర్ 29వ తేదీ రాత్రి పరీక్షా ఫలితాలు విడుదల చేశారు. 300 మార్కులకు 187.6 మార్కులు సాధించి ఓపెన్ కేటగిరీలో కృష్ణాజిల్లాలో మొదటి స్థానం, రాష్ట్రస్థాయిలో మూడోస్థానం పొందాడు. గ్రామీణ ప్రాంతమైన అచ్చెంపాలేనికి చెందిన ప్రభుకిషోర్ తల్లిదండ్రులు చందన రామచంద్రరావు– అరుణకుమారి వ్యవసాయ పనులు చేసుకుంటూ కుమారుడిని కష్టపడి చదివించారు. 2017, జూన్ 15, 16 తేదీల్లో గ్రూపు–2కు జరిగిన పరీక్షలకు హాజరైన ప్రభుకిషోర్ విజయం సాధించగా, ప్రస్తుతం సర్టిఫికెట్ల వెరిఫికేషన్ జరుగుతోందని, దానిలో మంచి ఫలితం వస్తే ఉన్నతాధికారిగా ఎంపికయ్యే అవకాశముందని తల్లిదండ్రులు తెలిపారు.

పసిమొగ్గపై పైశాచికం

భవానీపురం (విజయవాడ పశ్చిమ): మూగ, చెవుడు, ఆపై మతిస్థిమితం లేని బాలికపై ఒక వ్యక్తి నెల రోజులుగా లైంగికదాడి చేస్తున్న విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. బాధితురాలి తల్లి భవానీపురం పోలీస్‌స్టేషన్లో సోమవారం రాత్రి ఫిర్యాదు చేసింది. పోలీసుల కథనం మేరకు.. గొల్లపూడి సారాయి కొట్టు సెంటర్‌లో ఓ మహిళ నివసిస్తోంది. భర్తతో పదేళ్ల కిందట విడిపోయిన ఆమెకు ఇద్దరు కుమార్తెలు. పెద్దకుమార్తెకు వివాహం చేసింది. ఇళ్లల్లో పాచిపనులు చేసుకుంటూ మతిస్థిమితంలేని చిన్నకుమార్తె(17)తో కలిసి జీవిస్తోంది. గన్నవరం మండలం జక్కులనెక్కలం గ్రామానికి చెందిన వీర్ల సాంబశివరావు(55) కుమార్తె గొల్లపూడిలో నివసిస్తోంది. ఆమె ఇంటిలోనే బాలికతల్లి అద్దెకు ఉంటూ, ఆ ఇంట్లోనే పాచిపనులు చేస్తోంది. తన కుమార్తె ఇల్లు నిర్మిస్తుండటంతో సాంబశివరావు నాలుగురోజులు ఇక్కడుంటే మూడు రోజులు స్వగ్రామం వెళ్తొస్తున్నాడు. సాంబశివరావు నెల రోజులుగా తల్లి ఇంట్లో లేని సమయంలో మతిస్థిమితంలేని బాలికపై లైంగికదాడి చేస్తున్నాడు. బాలిక సైగలద్వారా తల్లికి విషయం చెప్పడంతో ఆమె సాంబశివరావును నిలదీసింది. తమపైనే ఆరోపణలు చేస్తావా అంటూ వారిని బలవంతంగా ఇల్లు ఖాళీ చేయించారు. దీంతో బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు పోక్సో, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదుచేసి బాలికను వైద్య పరీక్షల కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

సవాలు విసిరి తోకముడిచిన వర్ల రామయ్య

- వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి టీజేఆర్ సుధాకర్‌బాబు సవాల్



వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద వేచి ఉన్న నాయకులు

విజయవాడ సిటీ: వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై చేసిన అవినీతి ఆరోపణలను నిరూపించాలంటూ ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి టీజేఆర్ సుధాకర్ బాబు విసిరిన బహిరంగ సవాల్‌ను స్వీకరించకుండా టీడీపీ నేత వర్లరామయ్య, టీడీపీ నేతలు మొహం చాటేశారు. బిట్ కాయిన్ చీటింగ్ వ్యవహారంలో సైతం రామకృష్ణారెడ్డికి వైఎస్ జగన్‌తో సంబంధాలు ఉన్నాయడంతో పాటు వర్లరామయ్య అనేక ఆరోపణలు చేశారు. ఆ ఆరోపణలను ఖండిస్తూ జనవరి 1వ తేదీన ప్రకాశం బ్యారేజీ వద్దకు వచ్చి తమ పార్టీ అధినేతపై చేసిన అవినీతి ఆరోపణలు రుజువు చేసేందుకు బహిరంగ చర్చకు రావాలని టీజేఆర్ సుధాకరబాబు సవాల్ విసిరారు. దీంతో సోమవారం సాయంత్రం చర్చకు సిద్ధమని టీడీపీ నేతలు చెప్పి చివరకు ప్రకాశం బ్యారేజీ కాదు.. బార్ అసోసియేషన్‌కు రావాలని మెలిక పెట్టారు. అయినా సిద్ధమేనంటూ సుధాకర్‌బాబుతో పాటు వైఎస్సార్ సీపీ నేతలు వెలంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు, పైలా సోమినాయుడు, బొప్పన భవకుమార్, కాకుమాను రాజశేఖర్ సోమవారం వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యాలయంలో అన్ని పత్రాలతో దాదాపు మూడు గంటలకు పైగా ఎదురుచూసినా వర్లరామయ్యతో సహా అధికార పార్టీ నేతలు రాలేదు.

పత్తా లేకుండాపోయారు

ఈ సందర్భంగా టీజేఆర్ సుధాకర్‌బాబు మాట్లాడుతూ వర్లరామయ్య బహిరంగ చర్చకు వస్తానని డాంబికాలు పలికి పత్తాలేకుండా పోయారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు అవినీతిని ఎప్పుడైనా, ఎక్కడైనా సాక్ష్యాధారాలతో నిరూపిస్తామని చెప్పారు. 2018వ సంవత్సరాన్ని జగన్ ప్రజాపోరాట నామ సంవత్సరంగా ఆయన ప్రకటించారు. ప్రకాశం బ్యారేజీ అయినా, టీడీపీ కార్యాలయమైనా, బార్ అసోసియేషన్.. ఇలా ఎక్కడికైనా చంద్రబాబు అవినీతిపై సాక్ష్యాధారాలతో సహా వస్తామని వర్లరామయ్యకు సవాల్ విసిరారు. ధైర్యం లేకపోతే వర్లరామయ్యకు 2018, డిసెంబర్ 31వ తేదీ వరకూ గడువిస్తామని, ఆలోగా దమ్ముంటే చర్చకు రావాలని కోరారు. పార్టీ నేతలు మైలవరపు దుర్గారావు, బుల్లా విజయ్‌కుమార్, ఎస్సీ సెల్ నేతలు కాలే పుల్లారావు, ఎన్.రమేష్, ఎస్టీ సెల్ నేత మేడా రమేష్, యువజన విభాగం నేత తిప్పరమల్లి అశోక్ యాదవ్, నగర లీగల్ సెల్ అధ్యక్షుడు టి.సుబ్బారావు, డాక్టర్స్ సెల్ నేత డాక్టర్ మెహబూబ్ షేక్, యువజన విభాగం జిల్లా కార్యదర్శి పెద్దిరెడ్డి శివారెడ్డి, తంగిరాల రామిరెడ్డి, గుడివాక శివరామ్, శేగు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఈసారైనా సమస్యలు తీరేనా?

సాక్షి, మచిలీపట్నం: ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నామన్న పాలకుల అబద్ధపు మాటలకు పరిష్కారం కాని సమస్యలు అద్దం పడుతున్నాయి. ఏటా జన్మభూమి కార్యక్రమం నిర్వహించడం, గ్రామాల్లో హడావుడి చేయడం, కుప్పలు తెప్పలుగా అర్జీలు నిర్వహించడం పరిపాటిగా మారింది. తీరా సమస్యల పరిష్కారానికి వచ్చేసరికి అందులో 50 శాతం అర్జీలు పరిష్కారానికి నోచుకోకపోగా, మిగిలినవి సైతం తూతూ మంత్రంగా పరిష్కరించడంతో ప్రజల్లో తీవ్ర అసహనం నెలకొంది. గ్రామాల్లో నామ్‌కావాస్తే అన్న చందంగా సమావేశాలు, సదస్సులు నిర్వహించడం, అర్జీలు తీసుకోవడం తీరా వాటిని బుట్టదాఖలు చేయడం.. ఇలాంటి తంతే నడుస్తోంది. దీంతో ప్రజలు సైతం జన్మభూమిలో అర్జీలు ఇచ్చేందుకు విముఖత చూపుతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఎప్పటిలాగే నేటి నుంచి 11వ తేదీ వరకూ జిల్లాలో జన్మభూమి కార్యక్రమ నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. అధికారుల ఖర్చులు, పర్యటనలకు ప్రభుత్వం రూ.కోటి విడుదల చేసింది.

నాల్గో విడతకే దిక్కు లేదు

జిల్లాలో గత ఏడాది నిర్వహించిన నాల్గో విడత జన్మభూమిలో వివిధ సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, రేషన్ కార్డులు, పింఛన్లు తదితర వాటిపై 1,83,000 అర్జీలు అధికారులు స్వీకరించారు. వాటిలో రెవెన్యూకు సంబంధించి (భూ సమస్యలు, అడంగల్ తదితరాలు) 50,000, సివిల్ సప్లైస్ 46,000, ఇళ్లు కావాలని 54,000, వెలుగు, పింఛన్లు తదితర శాఖలకు సంబంధించి 25,000 అర్జీలు స్వీకరించారు. ఇందులో ఇప్పటివరకు 10,000 మినహా అన్ని అర్జీలు పరిష్కరించామని అధికారులు చెబుతున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని చూస్తే కనీసం ఇందులో 50 శాతం మేర సమస్యలు పరిష్కారం కాలేదన్నది స్పష్టం.

నేటి నుంచి రుణాలు, పింఛన్ల పంపిణీకి శ్రీకారం

ప్రజావ్యతిరేకత నుంచి బయట పడేందుకు పాలకులు సరికొత్త ఎత్తులు వేస్తున్నారు. ఇందులో భాగంగానే అర్జీల పెండింగ్ అంశాన్ని పక్కనబెట్టి తాయిలాల ఎర వేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొన్ని నెలలుగా పెండింగ్‌తో ఉంచుకున్న పొదుపు సంఘాల సభ్యులు, పింఛన్లు, రేషన్ కార్డులను నేటి నుంచి సంబంధిత గ్రామాల్లో నిర్వహించే సభల్లో పంపిణీ చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. వాటిని పరిశీలిస్తే..

డీఆర్‌డీఏ పరిధిలో..

బ్యాంక్ లింకేజ్ పథకంలో 19,479 సంఘాలకు రూ.604 కోట్లు అందజేయనున్నారు. వడ్డీలేని రుణాలు 61,838 మందికి గానూ రూ.62.69 కోట్లు, చంద్రన్న బీమా క్లెయిమ్ కింద 6,738 మందికి రూ.49.69 కోట్లు, ఉపకార వేతనాలు 1,27,946 మంది విద్యార్థులకు రూ.15.35 కోట్లు, 32వేల మందికి వివిధ రకాల పింఛన్లు అందజేయనున్నారు. 3,42,296 మందికి చంద్రన్న బీమా బాండ్లు ఇవ్వనున్నారు.

మెప్మా : బ్యాంక్ లింకేజ్ ద్వారా 2,238 మందికి రూ.108.08 కోట్లు ఇవ్వనున్నారు.

కార్పొరేషన్ రుణాలు : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ ద్వారా రుణాలకు అర్హత సాధించిన 21,712 మందికి రూ.228.54 కోట్ల రుణ మొత్తం మంజూరు చేయనున్నారు.

రేషన్ కార్డులు : జిల్లావ్యాప్తంగా 20,269 మందికి నూతన రేషన్ కార్డులు అందజేయనున్నారు. 52 ట్రాక్టర్లు, 14 రొటోవేటర్లు, 250 స్ప్రేయర్లు పంపిణీ చేస్తారు. మత్స్యకారులకు ఏరియేటర్లు, ఐస్ బాక్సులు, బోట్లు, వలలు తదితర సామగ్రి అందజేయనున్నారు.

జిల్లావ్యాప్తంగా రూ.1,300 కోట్ల రుణాలు

విజయవాడ: ఐదో విడత ‘జన్మభూమి– మా ఊరు’లో భాగంగా జిల్లాలో రు.1,300 కోట్ల విలువైన ఉపకరణాలు, రుణాలు అందించేందుకు సర్వంసిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబుకు వివరించారు. సోమవారం రాత్రి సీఎం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా, కలెక్టర్ ఇక్కడి క్యాంపు కార్యాలయం నుంచి రుణమేళా గురించి వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 11వ తేదీన విజయవాడలో మెగా గ్రౌండింగ్ మేళా నిర్వహించనున్నామని, లబ్ధిదారులకు ఉపకరణాలు, రుణాలు అందించనున్నామని తెలిపారు. వీటిలో స్వయం సహాయక సంఘాల గ్రూపులకు రూ.900 కోట్లు బ్యాంకు లింకేజీ రుణాలు అందిస్తామని చెప్పారు. వడ్డీలేని రుణాల కింద 61,838 మందికి, రూ.80కోట్లు, చంద్రన్న బీమా క్లయిమ్స్ కింద 6,738 మందికి రూ.47కోట్లు, 1,27, 946 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల కింద రూ.15కోట్లు అందిస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ, క్రిస్టియన్, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా 21,712 యూనిట్లకు రూ.228 కోట్లు బ్యాంకుల ద్వారా అందించనున్నట్లు చెప్పారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించి వివిధ యూనిట్ల కింద రూ.3.60 లక్షలు అందించనున్నామని కలెక్టర్ తెలిపారు.

గమనిక:
సోనోవిజన్,
కళానికేతన్,
బిగ్‌సి,
కో-స్పాన్సర్స్
మరియు
ఈపేజీలో
ప్రచురించిన
షోరూమ్‌లలో
షాపింగ్ చేసి
లక్కీ డ్రా
కూపన్స్
పొందండి

సాక్షి పండుగ సంబరాలు
9వ రోజు డ్రా విజేతలు
వేదిక: సోనోవిజన్, ఎనికేపాడు, విజయవాడ.

బహుమతి	కూపన్ నెం.	విజేత పేరు	షోరూం పేరు
బంపర్ బహుమతి	070150	వి. ప్రవీణ్‌కుమార్	సోనోవిజన్ గుడివాడ
మొదటి కన్సులేషన్	039730	పి. నాగేశ్వరరావు	సోనోవిజన్
రెండవ కన్సులేషన్	035409	అహ్మద్ ఫిర్దోష్	సోనోవిజన్
మూడవ కన్సులేషన్	039722	ఎన్.శ్రీనివాసబాబు	సోనోవిజన్
నాల్గవ కన్సులేషన్	036000	జి. శాంతి	సోనోవిజన్
ఐదవ కన్సులేషన్	020048	రాకీబ్	దారాస్

సాక్షి పండుగ సంబరాలు
(ది. 02-01-2018)
10వరోజు డ్రా నేటి సాయంత్రం 4 గంటలకు
వేదిక RAPPORT SHOES. ACCESSORIES యం.జి.రోడ్ విజయవాడ.

సాక్షి
మన కైకలూరు
4 కృష్ణాజిల్లా | మంగళవారం | జనవరి | 2 | 2018

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : కైకలూరు : జి.శ్యామలరాజు - 9010855504 ; కలిదిండి : ఇస్రాయెల్ - 9849970637
ముదినేపల్లి రూరల్ : జి. రామ్మోహనరావు -9705580373; మండవల్లి : బీవీ వీరాంజనేయులు - 9010855536



మీ కోసం

● కైకలూరు : కైకలూరు విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద ఉదయం నుంచి విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని బిల్ కలెక్టర్ ఏవిఎల్ శ్రీనివాసరావు చెప్పారు.

● కలిదిండి : మండలంలోని చిన తాడినాడ పంచాయతీ విభరాంపురంలో ఉదయం 9 గంటల నుంచి రామాలయం వద్ద ,మధ్యాహ్నం పంచాయతీ కార్యాలయం వద్ద విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని బిల్ కలెక్టర్ రమేష్ తెలిపారు.

వీఐపీ డైరీ

● మండవల్లి: తహసీల్దార్ పి. మధుసూదనరావు, ఎంపీడీవో వి. పూర్ణచంద్రరావు కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

● ముదినేపల్లి రూరల్ : ఎంపీడీవో కె.మణికుమార్,తహసీల్దార్ ఎం.సూర్యారావు మండలంలోని వైవాక,ఊటుకూరు,వి.రావిగుంట, వాడవల్లి గ్రామాల్లో జరిగే జన్మభూమి-మాఊరు గ్రామ సభల్లో పాల్గొంటారు.

● కైకలూరు : మండల తహసీల్దారు శ్రీనునాయక్, ఎంపీడీవో దివాకర్, వ్యవసాయాధికారి రమేష్‌నాయుడు, ఎంఈవో రామారావు ఆయా కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

రైతుల్లో మినుము గుబులు

- మూలుగుతున్న గత ఏడాది పంట
- మద్దతు ధర లేకేనంటున్న రైతు
- నీరులేక ఎండిపోతున్న ప్రస్తుత పంట
- పట్టించుకోని ప్రభుత్వం

ముదినేపల్లిరూరల్ : నియోజకవర్గంలో రెండో పంటగా వరి మాగాణుల్లో సాగు చేసిన మినుము పైరు రైతుల్లో ఆందోళన నింపుతోంది. దాళ్వా వరిసాగు రద్దుతో గతిలేక రెండో పంటగా మినుము సాగు చేశారు. ముందుగా విత్తనాలు చల్లిన పైర్లు పూత దశకు చేరుకున్నాయి.ఈ సాగులో ఇంతకు ముందెన్నడూ లేని విపత్కర పరిస్థితిని రైతులు ఎదుర్కొంటున్నారు.

వాడిపోతున్న పైర్లు

కీలక దశలో ఉన్న మినుము పైర్లన్నీ ప్రస్తుతానికి తేమలేక వాడిపోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలరాజ్, క్యాంప్‌బెల్ ప్రధాన కాల్వలకు సంబంధించిన బ్రాంచి కాల్వల ఆయకట్టు పరిధిలోని భూముల్లో పైర్లు రోజురోజుకూ దిగజారిపోతున్నాయి. ముదినేపల్లి మండలంలో బీఎండీ ఛానెల్ ఆయకట్టు పరిధిలోని వాడవల్లి, వణుదుర్రు, ఊటుకూరు, దేవపూడి తదితర గ్రామాల్లో ఈ పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. ఇప్పటి వరకు దుక్కులు, విత్తనాలు, మందుల పిచికారీ కోసం ఎకరానికి రూ.5వేలకు పైగా వ్యయం చేశామని రైతులు చెబుతున్నారు. పైరు కీలక దశలో భూమిలో తేమ లేకపోతే తీవ్రంగా నష్టపోతామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



గుట్టలుగా నిల్వలు

గతేడాది పండించిన మినుముకు సరైన ధరలేక రైతులు అమ్ముకోలేకపోయారు. దీంతో రైతుల వద్ద గుట్టలుగా నిల్వలు పేరుకుపోయాయి.పండిన పంటలో సగం రైతుల వద్ద నిల్వ ఉన్నట్లు అంచనా. క్వింటాలు మినుములు కనీసం రూ.8వేలకు కొనుగోలు చేస్తేనే పెట్టుబడులు దక్కుతాయి. ఈ ధర కోసం వేచి చూసినా ప్రయోజనం లేకుండాపోయింది. ప్రస్తుతం క్వింటాలు మినుములు రూ.4,500లోపు మాత్రమే ధర పలుకుతోంది. అయినప్పటికీ కొనే నాథుడే లేడని రైతులు వాపోతున్నారు. మరో 50 రోజుల్లో ఈ ఏడాది పంట చేతికొస్తుంది.దీంతో ధర మరింత దిగజారి పాత,కొత్త మినుములు అయినకాడికి అమ్ముకోక తప్పదనే భయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

కొనుగోలు కేంద్రాలేవీ?

వరిసాగుకు నీరందించలేక చేతులెత్తేసిన ప్రభుత్వం ఆరుతడి పంటలు వేసుకోవాలని రైతులను ప్రోత్సహించింది.ఈ పంటలకు మాత్రం సరైన మద్దతు ధర కల్పించడంలో విఫలమవుతోంది. క్వింటాలు మినుములకు మద్దతు ధర రూ.5,400 ప్రకటించినా ఈ ధరకు ఎక్కడా కొనుగోలు చేయడం లేదు. ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన పాపాన పోలేదు.

కొనుగోలు కేంద్రాలే దిక్కు



ధాన్యం కొనుగోలు కేంద్రాల వలెనే మినుముల కొనుగోలుకు ఏర్పాటు చేయాలి.దీనివల్ల వ్యాపారుల దోపిడీకి అడ్డుకట్ట పడి మద్దతు ధర వచ్చే అవకాశం ఉంటుంది.ఈ దిశగా ఇప్పటినుంచే చర్యలు ప్రారంభించాలి

–మూకల నాగమల్లేశ్వరరావు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు

ఆశ చావకే



గతేడాది పంటను అమ్ముదామని ప్రయత్నిస్తుంటే ఎప్పటికప్పుడే ధర దిగజారిపోతోంది.ధర పెరుగుతుందనే ఆశతో 10నెలలుగా ఎదురు చూస్తున్నా ఫలితం లేకపోయింది.ఇతర దేశాల నుంచి దిగుమతులే కారణమని వ్యాపారులంటున్నారు.

– సి.హెచ్.రామకృష్ణ, రైతు, లింగాల

కోడి పందేలపై పోలీసులు దాడి

రేపల్లె (కైకలూరు) : మండలంలోని తామరకొల్లు శివారు రేపల్లె గ్రామంలో నిర్వహిస్తున్న కోడి పందేలపై కైకలూరు టౌన్ ఎస్‌ఐ ఎ.గణేష్‌కుమార్ సోమవారం దాడి చేశారు. మొత్తం 8 మంది నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి 6 కోడిపుంజులు, 2 కోడి కత్తులు, రూ.1230 స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌ఐ మాట్లాడుతూ జూదాల వల్ల జీవితాలు నాశనమవుతాయని ఇప్పటికే గ్రామాల్లో అవగాహన కలిగిస్తున్నామన్నారు. పేకాట, కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వెండితెర తెలుగు/హిందీ



కైకలూరు
విజయలక్ష్మి : ఎమ్‌సీఏ
మాగంటి : హలో!
ముదినేపల్లి:
పూర్ణిమా థియేటర్ : హలో!

విద్యాభివృద్ధికి దోహదపడాలి

ముదినేపల్లిరూరల్ : ఉపాధ్యాయ సంఘాలు విద్యాభివృద్ధికి దోహదపడే కార్యక్రమాలు చేపట్టాలని ఏలూరు ఎంపీ మాగంటి వెంకటేశ్వరరావు(బాబు) అన్నారు.మండలంలోని పెదపాలపర్రులో ఆదివారం రాత్రి జరిగిన ఓ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను ఎంపీ ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి రూ.కోట్లలో నిధులు కేటాయిస్తున్నా ఆశించిన ఫలితాలు సాధించలేకపోతున్నట్లు చెప్పారు. ఫలితాల సాధనకు ఉపాధ్యాయ సంఘాలు కృషిచేయాలని కోరారు.మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలివిఠల్ రావు, స్వచ్ఛాంధ్ర మిషన్ ఉపాధ్యక్షుడు సి.ఎల్.వెంకట్రావు, టీడీపీ నేత చల్లగుళ్ల శోభనాద్రిచౌదరి, ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి బేతాళ రాజేంద్రప్రసాద్, నేతలు సి.హెచ్.నాగమల్లేశ్వరరావు, డి.ప్రకాష్ బాబు, చక్రధర్, సి.వి.ఎల్.నరసింహారావు, శ్రీహరి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఏపీటీఎఫ్ డైరీ ఆవిష్కరిస్తున్న ఎంపీ మాగంటి

మార్కెట్ యార్డులో బయోమెట్రిక్ హాజరు

కైకలూరు : సిబ్బందిలో జవాబుదారీతనం పెంపొందించడానికి బయోమెట్రిక్ యంత్రంతో హాజరు ఉపయోగపడుతోందని కైకలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సామర్ల శివకృష్ణ అన్నారు. మార్కెట్‌యార్డులో బయోమెట్రిక్ యంత్ర సేవలను సోమవారం ఆయన ప్రారంభించారు. సిబ్బంది అంతా సమయానికి విధులకు హాజరు కావాలని కోరారు. యార్డును అన్ని విధాల అభివృద్ధి పరుస్తున్నామన్నారు. మొదటి హాజరును ఉన్నత శ్రేణి కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డి నమోదు చేసుకున్నారు.



ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్ శివకృష్ణ

జన్మభూమి ప్రాధాన్యత తెలపండి

ముదినేపల్లిరూరల్ : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమ ప్రాధాన్యతను విద్యార్థులకు తెలపాలని ఎంపీడీవో కె.మణికుమార్ కోరారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో జన్మభూమిపై సమావేశాన్ని మండల పరిషత్ సమావేశపు హాలులో సోమవారం నిర్వహించారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు విధిగా సాయంత్రం 6నుంచి 9గంటల వరకు జన్మభూమికి సంబంధించి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆటల పోటీలు, పద్యాలు, గేయాలు, వ్యాసరచన పోటీలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విద్య ప్రాధాన్యత ఇందుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం గురించి తెలియజేయాలన్నారు.

నేడు ముదినేపల్లిలో పల్లెనిద్ర, రచ్చబండ

కైకలూరు : ప్రజాసమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకోవడానికి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రతిపక్షనేత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో జరుగుతున్న పల్లెనిద్ర కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని పార్టీ సమన్వయకర్త దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) సోమవారం చెప్పారు. ముదినేపల్లి గ్రామంలో మంగళవారం పల్లెనిద్ర, రచ్చబండ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు తప్పక హాజరు కావాలని డీఎన్నార్ కోరారు.

ఉత్సాహంగా 'నూతన' వేడుకలు



కైకలూరులో డీఎన్నార్‌కు శుభాకాంక్షలు చెబుతున్న అభిమానులు



వరహాపట్నంలో పీఆర్‌టీయూ క్యాలెండరును ఆవిష్కరిస్తున్న మంత్రి కామినేని



ఆటపాకలో మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకట రమణకు కేక్ తినిపిస్తున్న సీఐ రవికుమార్, ఎస్‌ఐలు

కైకలూరు : పాత ఏడాదికి వీడ్కోలు చెబుతూ, నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ సోమవారం కై కలూరు నియోజకవర్గంలో ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు. కైకలూరు సంతమార్కెట్ వద్ద వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) ఇంటి వద్ద నూతన ఏడాది వేడుక అట్టహాసంగా జరిగింది.

మంత్రి కామినేని ఇంటి వద్ద సందడి

స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ ఆయన స్వగ్రామమైన వరహాపట్నంలో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. భారీ కేక్‌ను కట్ చేశారు. పీఆర్‌టీయూ – 2018 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

టీడీపీ ఆధ్వర్యంలో

మండలంలోని ఆటపాకలో నూతనంగా ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ కార్యాలయ సమీపంలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి.

మండవల్లి మండలంలో

మండవల్లి : నూతన సంవత్సరం సందర్భంగా చర్చిల్లో

ఎక్కడ చూసినా..సందడే సందడి

ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. హోలీఆర్మీఫెలోషిప్ చర్చిలో నిర్వాహకురాలు రాణీ అబ్రహాం మాట్లాడుతూ క్రీస్తు సూచించిన మార్గం ప్రజలకు ఆచరణీయమని తెలిపారు.

పీఆర్‌టీయూ నేతల శుభాకాంక్షలు

మండల విద్యాశాఖ అధికారి కె.రామారావుకు పీఆర్‌టీయు నేతలు శుభాకాంక్షలు తెలిపారు.

ముదినేపల్లి మండలంలో

ముదినేపల్లిరూరల్ : నూతన సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంఈవో బొడ్డు శ్రీనివాసరావు కోరారు.ఏపీటీఎఫ్, యూటీఎఫ్, ఎస్టీయూ, పీఆర్టీయూ నేతలు పాల్గొన్నారు.

ప్రార్థనామందిరాల్లో

నూతన సంవత్సర ప్రారంభం సందర్భంగా మండలంలోని పలు ప్రార్థనా మందిరాల్లో సేవా కార్యక్రమాలు జరిగాయి. శ్రీహరిపురం బీసీ కాలనీ ఏసుక్రీస్తు ప్రార్థనా మందిరంలో పాస్టర్ బి.ఏసుదాస్ ఆధ్వర్యంలో పేదలకు చీరెలు పంపిణీ



సీఎం చంద్రబాబుతో కైకలూరు నేతలు

చేసి అన్నసమారాధన జరిపారు.

గురజ బిలీవర్స్ చర్చిలో పాస్టర్ బాలసుందరం ఆధ్వర్యంలోనూతన సంవత్సర వేడుకలు జరిగాయి.

సీఎం చంద్రబాబును కలిసిన నేతలు

కైకలూరు : నూతన సంవత్సర ప్రారంభం సందర్భంగా సచివాలయంలో సీఎం చంద్రబాబును తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు వీరాబత్తిన సుధా, ఎంపీటీసీ పైడిమర్రి రాధాకృష్ణ కలిసి శుభాకాంక్షలందజేశారు.



మండవల్లిలో ఎంఈవో రామారావుకు పీఆర్‌టీయూ నేతల శుభాకాంక్షలు



మండవల్లిలో కేక్ కట్ చేస్తున్న చిన్నారులు



ముదినేపల్లిలో కేక్ కట్‌చేస్తున్న ఎంఈవో

ఆలయ చైర్మన్లకు సత్కారం



కైకలూరు : నూతన సంవత్సరం సందర్భంగా స్థానిక వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పలువురు దేవాలయాల చైర్మన్లను ఘనంగా సోమవారం సత్కరించారు. సంఘం అధ్యక్షుడు తుపాకుల సోమాచారి మాట్లాడుతూ ప్రతి ఏటా జనవరి 1న పేదలకు వస్త్రాలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ ఏడాది కైకలూరు శ్యామలాంబ దేవాలయం, రామలింగేశ్వర, వేంకటేశ్వరస్వామి దేవాలయం, కలిదిండి మండలం సోమేశ్వరస్కామి దేవాలయాల చైర్మన్లు జంపన రామలింగరాజు, కె.కె.బాబు, అడవి వెంకట కృష్ణమోహన్, అంకెం నరసయ్యను సత్కరించారు. సంఘం సెక్రటరీ పొట్లూరి భాస్కరరావు, కోశాధికారి దేవరపల్లి శర్మ, నాయకులు సుబ్బారావు, ప్రసాద్, కాళీదాసు పాల్గొన్నారు.

కలిదిండికి 153 రేషన్‌కార్డులు మంజూరు

కలిదిండి : 5 వ విడత జన్మభూమి గ్రామ సభల్లో పేదలకు పంపిణీ చేయడానికి 153 రేషన్ కార్డులు మంజూరయ్యాయని తహసీల్దార్ వెన్నెల శ్రీనివాస్ తెలిపారు. గ్రామాల వారీగా వీఆర్‌వోలకు జాబితా తెలియజేశామని 2వతేదీ నుంచి జరుగనున్న జన్మభూమి–మాఊరు గ్రామ సభల్లో అర్హులకు పంపిణీ చేస్తామన్నారు. కాగా పింఛన్లు మంజూరు గురించి ఎంపీడీవో ఆంజనేయులను ప్రశ్నించగా తమకు ఎటువంటి సమాచారం ఇంకా రాలేదని తెలిపారు. మండలంలో వివిధ వర్గాల పేదలు,వికలాంగులు 700 మంది కొత్త పింఛన్ల కోసం దరఖాస్తు చేసి ఎదురు చూస్తున్నారు.

జిల్లా జడ్జికి శుభాకాంక్షలు



కైకలూరు : జిల్లా న్యాయమూర్తి వై.లక్ష్మణరావుకు కైకలూరు జూనియర్ సివిల్ జడ్జికోర్టు న్యాయమూర్తి ఎం.సత్యకుమారి దంపతులు సోమవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మచిలీపట్నం కోర్టు వద్ద జరిగిన నూతన సంవత్సర వేడుకల కార్యక్రమానికి సత్యకుమారి దంపతులు హాజరయ్యారు.

ఫాదర్ జోసఫ్ తంబికి సన్మానం



భాస్కరరావుపేట(కలిదిండి) : మండలంలోని భాస్కరరావు పేటలోని ఆర్‌సీఎంకు చెందిన ఏసు తిరుహృదయ దేవాలయంలో 9 రోజుల పాటు నిర్వహించిన క్రీస్తు జయంతి,మరియమాత మహోత్సవాలను ఘనంగా ముగిశాయి. సోమవారం ముగింపు ఉత్సవ కార్యక్రమంలో ఫాదర్ జోసఫ్ తంబీని సంఘస్తులు ఘనంగా సన్మానించారు. సోమవారం గ్రామ గ్రామాన క్రైస్తవ దేవాలయాల్లో నూతన సంవత్సరం వేడుకలపై ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

'జన్మభూమి' అధికారుల నిలదీత?

మండవల్లి: జన్మభూమి గ్రామసభల్లో అధికారులను పలు సమస్యలు చుట్టుముట్టనున్నాయి. ప్రధానంగా ఇళ్లస్థలాల చదును, తాగునీరు, రహదారులు వంటి సమస్యలున్నాయి. 2వ తేదీన మండవల్లిలో జన్మభూమి కార్యక్రమం జరుగనుంది. 130 మంది లబ్ధిదారులకు దివంగత ముఖ్యమంత్రి, మహానేత వై.ఎస్.రాజశేఖరరెడ్డి హయాంలో ఇళ్ల స్థలాలు పంపిణీ చేశారు. సుమారు 8 సంవత్సరాలైనా ఆ స్థలాల్లో ఇంతవరకు చదును చేసిన దాఖలాలు లేవు. ఈ విషయంపై గత జన్మభూమిలో లబ్ధిదారులు అధికారులను నిలబెట్టారు. వెంటనే చదును చేసేలా చర్యలు తీసుకుంటామని అప్పటి ఎంపీడీవో, తహసీల్దార్ వారికి హామీ ఇచ్చారు. అయితే ఇప్పటివరకు ఆ పనులు జరుగలేదు. అధికారులు ఇచ్చిన హామీలు నెరవేరలేదు. ఈ కారణంగా లబ్ధిదారులు జన్మభూమి గ్రామసభలో అధికారులను నిలదీసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది.



మండవల్లిలో లబ్ధిదారులకు ఇచ్చిన నివేశన స్థలాలు

భవిష్యం

మేషం: రహస్య విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఆర్థిక ప్రగతి. కొన్ని సమస్యలు తీరతాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు హోదాలు.

వృషభం: పనుల్లో స్వల్ప ఆటంకాలు. వృథా ఖర్చులు. కుటుంబసభ్యులతో మాట పట్టింపులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు.



మిథునం: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆశ్చర్యకరమైన విషయాలు తెలుస్తాయి. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు చిక్కుల నుంచి విముక్తి.

కర్కాటకం: శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. మిత్రులతో కలహాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఊహించని మార్పులు.

సింహం: కుటుంబంలో శుభకార్యాలు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. విందువినోదాలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కన్య: ఆర్థిక లావాదేవీలు సంతృప్తినిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. భూ వివాదాలు పరిష్కారం. సంఘంలో గౌరవం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

తుల: వ్యవహారాలలో అవాంతరాలు. వ్యయప్రయాసలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ కలిగించవచ్చు.

వృశ్చికం: అనుకోని ప్రయాణాలు. కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక పరిస్థితి అంతగా అనుకూలించదు. వ్యాపారాలలో లాభాలు సామాన్యమే. ఉద్యోగులకు పనిభారం.

ధనుస్సు: నూతన వ్యక్తులు పరిచయం. శుభవార్తలు అందుకుంటారు. ఆర్థికాభివృద్ధి. ముఖ్య నిర్ణయాలు. కార్యజయం. ఆహ్వానాలు, గ్రీటింగ్‌లు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో కొత్త ఆశలు.

మకరం: రుణ ఒత్తిడులు తొలగుతాయి. ఆప్తుల సలహాలు స్వీకరిస్తారు. భూములు, వాహనాలు కొంటారు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితి.

కుంభం: వ్యవహారాలు ముందుకు సాగవు. ఆర్థిక ఇబ్బందులు. మిత్రులు, కుటుంబ సభ్యులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు.

మీనం: వ్యయప్రయాసలు. బంధు వర్గంతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం



- **సుదర్శనం :** రూ. 300 దర్శనం జనవరి 8 నుంచి 28–02–2018 వరకు అందుబాటులో ఉన్నాయి.
- **వసతి గదులు :** ఫిబ్రవరి 15వ తేదీ తరువాత అందుబాటులో ఉన్నాయి.బుక్కింగ్ చేసుకునే వారు గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకురావలెను.
- **డైరీ :** తిరుమల తిరుపతి దేవస్థానం 2018 డైరీ రూ. 120, క్యాలెండర్ రూ. 90లకు అందుబాటులో కలవు.
- **ఆర్జిత బ్రహ్మోత్సవం :** (ప్రతిరోజు) మధ్యాహ్నం 1.30గంటలకు – రూ. 200 (ఒకరికి)
- **అష్టదళపాద పద్మారాధన :** ప్రతి మంగళవారం ఉదయం 5.30 గంటలకు – రూ. 1250 (ఒకరికి)
- **సుప్రభాతం :** ప్రతిరోజు ఉదయం 2.30 గంటలకు – రూ. 120 (ఒకరికి)
- **ఊంజల సేవ :** ప్రతిరోజు మధ్యాహ్నం 1.00 గంటకు – రూ. 200 (ఒకరికి)
- **వసంతోత్సవం :** ప్రతిరోజు మధ్యాహ్నం 2.30 గంటలకు – రూ. 300 (ఒకరికి)
- **నిజపాదదర్శనం :** ప్రతి శుక్రవారం ఉదయం 5.30 గంటలకు – రూ. 200 (ఒకరికి)
- **విశేషపూజ :** ప్రతి సోమవారం ఉదయం 6.30 గంటలకు – రూ. 600 (ఒకరికి)
- **కల్యాణం :** ప్రతిరోజు మధ్యాహ్నం 12గంటలకు – రూ. 1000 (జంటకు)
- తిరుమలలో వివాహం చేసుకునే వారు ముందుగా టీటీడీ ఈ–దర్శనం కౌంటర్ వద్ద నమోదు చేయించుకోవాలి.
- దర్శనం, గదులను 90 రోజులు ముందు నుంచి జారీ చేస్తారు.
- ఆర్జిత సేవల టిక్కెట్లు 60 రోజుల ముందు నుంచి జారీ చేస్తారు.
- **కౌంటర్ పనిచేయు వేళలు :** ఉదయం 9 నుంచి 1గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి 6గంటల వరకు, ఫోన్ : 220172, ప్రతి మంగళవారం సెలవు

– చిలకలపూడి (మచిలీపట్నం)

తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ చాలా ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 19 కంపార్ట్‌మెంట్లు నిండి, క్యూలు వెలుపలకు వచ్చాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాధన

క్రికెట్ నెట్స్ ప్రారంభించిన ఎంఎస్‌కే ప్రసాద్




విజయవాడస్పోర్ట్స్: ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో కేడీసీఏ–డీవీ కృష్ణారావు స్మారక క్రికెట్ అకాడమీ నెట్స్‌ను బీసీసీఐ సెలక్షన్ కమిటీ చైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్ సోమవారం ప్రారంభించారు. ఈనెట్స్‌ను ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రూ.25 లక్షలు ఖర్చుపెట్టి ఆ. దునీకరించింది. ప్రారంభోత్సవం కార్యక్రమంలో శాప్ వీసీ అండ్ ఎండీ ఎన్.బంగారురాజు, ఏసీఏ ప్రధాన కార్యదర్శి సీహెచ్.అరుణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు త్రినాథ్‌రాజు, మీడియా మేనేజర్ సీఆర్ మోహన్, కేడీసీఏ కార్యదర్శి ఎ.యల్లారావు, సంయుక్త కార్యదర్శి బాపూజీ, కోచ్‌లు పాల్గొన్నారు. అనంతరం శాప్ వీసీ అండ్ ఎండీ బంగారు రాజు కేక్‌ను కట్ చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

వీఐపీ డైరీ

- **కైకలూరు :** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ కైకలూరు మండలంలో నిర్వహించే జన్మభూమి – మా ఊరు కార్యక్రమంలో పాల్గొంటారు.
- రాష్ట్ర న్యాయ, యువజన సర్వీసులు, క్రీడాశాఖ మంత్రి కొల్లు రవీంద్ర మంగళవారం మచిలీపట్నంలో ఉంటారు.
- బందరు పార్లమెంట్ సభ్యులు, లోక్‌సభ ప్యానల్ స్పీకర్ కొనకళ్ల నారాయణరావు పెనమలూరు, మచిలీపట్నంలో ఉంటారు.
- జెడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనూరాధ పెనమలూరు, విజయవాడలో ఉంటారు.
- కలెక్టర్ బి.లక్ష్మీకాంతం ఉదయం పెనమలూరు మండలం పునాదిపాడులో జరిగే జన్మభూమి కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతర, విజయవాడలో ఉంటారు.
- జాయింట్ కలెక్టర్ కె.విజయకృష్ణన్, జాయింట్ కలెక్టర్–2 పి.బాబూరావు విజయవాడలో ఉంటారు.
- జెడ్పీ సీఈఓ కె.శ్రీదేవి ఉదయం పెదపారుపూడి, అనంతరం పెనమలూరు మండలం పునాదిపాడులో ఉంటారు.

–చిలకలపూడి(మచిలీపట్నం)

దుర్గగుడి సమాచారం



- తెల్లవారుజామున 3 గంటలకు ఆలయం తెరుస్తారు. అనంతరం దుర్గమ్మకు వస్త్రాలంకరణ సేవ చేస్తారు.
- తెల్లవారుజామున 4 గంటలకు ఖడ్గమాల పూజ, ఉదయం 6 గంటలకు యాగశాలలో నవగ్రహ హోమం జరుగుతాయి.
- ఉదయం 6, 10.45, 4.45 గంటలకు త్రికాలార్చన నిర్వహిస్తారు.
- ఉదయం 7 నుంచి 9 గంటల వరకు రుద్ర హోమం, అనంతరం లక్ష కుంకుమార్చన, శ్రీచక్ర నవార్చన, శాంతి కల్యాణం, చండీ హోమం జరుగుతాయి.
- ఉదయం 11 గంటలకు సౌభాగ్య ప్రదాయిని పూజ చేస్తారు.
- మధ్యాహ్నం 12 గంటలకు మహా నివేదన, సాయంత్రం 4 గంటలకు స్వర్ణ పుష్పార్చన, సాయంత్రం 6 గంటలకు పంచహారతులు సమర్పిస్తారు.
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేస్తారు.

–ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం)

విమాన వేళలు

గన్నవరం విమానాశ్రయం నుంచి విమానాలు బయలుదేరు వేళలు

న్యూఢిల్లీకి		
ఎయిరిండియా	09.05	ప్రతిరోజు
ఎయిరిండియా	17.30	ప్రతిరోజు
ఎయిరిండియా	20.40	ప్రతిరోజు
హైదరాబాద్‌కు		
స్పైస్‌జెట్	08.35	ప్రతిరోజు
ఎయిరిండియా	12.10	బుధవారం మాత్రమే
స్పైస్‌జెట్	14.40	బుధవారం మినహా
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.35	ప్రతిరోజు
బెంగళూరుకు		
స్పైస్‌జెట్	07.45	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	20.10	ప్రతిరోజు
ఎయిరిండియా	08.25	గురు, శుక్ర, శని, ఆది
చెన్నైకు		
ఎయిరిండియా	12.35	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.20	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మాత్రమే
విశాఖపట్నానికి		
ఎయిరిండియా	12.30	బుధవారం మినహా
ఎయిరిండియా	15.35	బుధవారం మాత్రమే
ఎయిరిండియా	18.40	గురు, శుక్ర, శని, ఆది
తిరుపతికి		
ఎయిరిండియా	15.30	బుధవారం మినహా అన్ని రోజులు

చికెన్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ రైతు ధర	96, 104, 115
చికెన్ విత్ స్కిన్	184
చికెన్ విత్ స్కిన్‌లెస్	194

కోడి గుడ్ల ధరలు (నెక్)

రైతు ధర -రూ.3.51

వాతావరణం

ఉత్తర, వాయవ్య, తూర్పు రాష్ట్రాల్లో భారీ దట్టమైన పొగమంచు కురుసే అవకాశం ఉంది. ఈశాన్య రాష్ట్రాల్లో తేలికపాటి నుంచి మోస్తరుగా వర్షం పడుతుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. పంజబ్, హరియాణా, తూర్పు రాజస్తాన్‌లలో ఈదురు గాలులు వీస్తాయి.

గుంటూరు / విజయవాడ వాతావరణం

గరిష్టం కనిష్టం

31.2/20.4

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.2	05.7
కోల్‌కతా	24.6	15.3
బెంగళూరు	28.9	16.6
ముంబై	30.2	15.5
చెన్నై	30.2	22.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
అనంతపురం	34.0/18.6	వరంగల్	31.2/15.0
ఒంగోలు	33.1/22.0	మెదక్	30.8/11.8
నెల్లూరు	32.4/22.5	చిత్తూరు	30.4/19.4
కర్నూలు	32.1/20.1	తిరుపతి	30.4/19.4
గుంటూరు	31.8/13.8	ఏలూరు	29.7/22.1
ఖమ్మం	31.8/13.8	రాజమండ్రి	29.7/22.1
హైదరాబాద్	31.5/14.9	తాడేపల్లిగూడెం	29.7/22.1
రంగారెడ్డి	31.5/14.9	కాకినాడ	29.4/22.4
నిజామాబాద్	31.4/14.4	ఆదిలాబాద్	29.4/06.6
మహబూబ్‌నగర్	31.3/17.6	విశాఖపట్నం	29.0/22.6
కరీంనగర్	31.3/13.8	నల్లగొండ	28.8/14.0
విజయవాడ	31.2/20.4	శ్రీకాకుళం	27.5/18.8
కడప	31.2/17.0	విజయనగరం	27.5/18.8

బుల్లితెర

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్ ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

W

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 యువత
మ.12.00 లక్ష్మీకళ్యాణం
మ.03.00 స్వయంకృషి
సా.06.00 నిన్నే ప్రేమిస్తా
రా.09.00 కుబేరులు




మూవీస్ నౌ
ఉ.08.55 ఫైనల్ డెస్టినేషన్ 3
ఉ.10.45 ద అవెంజర్స్
మ.03.40 ఎంటర్ ద డ్రాగన్
సా.05.25 రాత్ ఆఫ్ ద టైటన్స్
రా.09.00 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్



హెచ్‌బీవో
ఉ.07.54 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.11.52 300
సా.04.08 కుంగ్‌ఫు పాండా 2
సా.05.46 వార్ డాగ్స్
రా.07.44 ద డిక్టేటర్



స్టార్ మూవీస్
ఉ.06.27 చైనీస్ జోడియాక్
ఉ.08.45 బేబీస్ డే ఔట్
సా.05.56 స్పైడర్ మ్యాన్ 3
రా.09.00 టామ్ యమ్ గూంగ్ 2
రా.11.11 ద డే ఆఫ్టర్ టుమారో



మా మూవీస్
ఉ.09.00 ఆహా
మ.12.00 పెళ్లిసందడి
మ.03.00 గౌరవం
సా.06.00 చూడాలనివుంది
రా.09.00 రంగం



జీ సినిమా
ఉ.04.45 మౌసమ్
ఉ.07.54 మస్తీ ఎక్స్‌ప్రెస్
మ.12.02 ఎన్‌కౌంటర్ శంకర్
మ.02.45 బర్సాత్
సా.05.43 వెల్కమ్

నిర్లక్ష్యం వహిస్తే కోతే...

● కొత్త జీవోతో అధికారుల్లో కలవరం ● ఉద్యోగుల్లో జవాబుదారీతనం పెరిగేనా? ● ఇక అర్జీలకు సత్వరమే పరిష్కారం జరిగే అవకాశం

సాక్షి, అమరావతిబ్యూరో:

మున్సిపాలిటీల్లో , నగర పాలక సంస్థల్లో సమస్యలపై ఎవరైనా ఫిర్యాదు చేయడానికి కార్యాలయానికి వెళ్లినా .. ఫిర్యాదు ఇచ్చి పదిరోజులవుతుందని ప్రశ్నించినా అధికారుల నుంచి దురుసు సమాధానం ఎదురవుతుంది. ఫిర్యాదు చేశావుగా వెళ్లు..వెళ్లు ఇక్కడ ఖాళీగా కూర్చోలేదు..తీరిక దొరికితే సిబ్బందిని పంపి చేయిస్తాం..అంటూ వ్యంగ్యంగా సమాధానం చెప్పడం నిత్యం గమనిస్తున్నాం. కొత్త సంవత్సరంలో ఇలాంటి సమాధానాలు రావు. సమస్య పరి ష్కరించలేదేంటే ఫిర్యాదు దా రుడు అడగాల్సిన పనిలేదు. కార్యాలయంలో ఫిర్యాదు ఇచ్చి వచ్చేస్తే చాలు..నిర్ణీత సమయంలో ఆ పని పూర్తి చేస్తారు. సమస్యను పరిష్కరిస్తారు. కాదని నిర్లక్ష్యంగా పక్కన పెట్టారా... ఆ సమస్య పరిష్కరించనందుకుగాను ఆ అధికారి వేతనంలో ఓ సమస్యకి రోజుకు రూ.50చొప్పున కోత విధిస్తా రు. ఇదీ తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం. 1 నుంచి నగర పా లక, పుర పాలక సంఘాల్లో అమలు చేయాలని ఆ శాఖల ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇచ్చింది.



విజయవాడ నగర పాలక సంస్థ కార్యాలయం(ఫైలు)

జిల్లాలో ..

కృష్ణా జిల్లాలో ఒక నగర పాలక సంస్థతోపాటు ఐదు పురపాలక సంఘాలు. మూడు నగర పంచాయతీలు ఉన్నాయి. విజయవాడ నగరపాలక సంస్థలో ఏడాది కాలంగా వివిధ సమస్యలపై 16,380 ఫిర్యాదులు అందాయి. అందులో 16,330 ఫిర్యాదులను పరిష్కరించినట్లు చెబుతున్నారు. 50 పెండింగ్‌లో ఉన్నా యి. మచిలీపట్నం పురపాలక సంస్థలో 7,463 ఫిర్యాదులు అందాయి. ఒక్కటే పెండింగ్ ఉన్నట్లు చెబుతున్నారు.

అధికారుల్లో కలవరం

సకాలంలో ఫిర్యాదులను పరిష్కరించకుంటే జీతంలో కోత విధించే విధానంపై అధికారులు, ఉద్యోగుల్లో కలవరం మొదలైంది. ఎన్నో ఇతరత్రా పనుల్లో బిజీగా ఉంటే అధిక సంఖ్యలో వచ్చే ఫిర్యాదులపై దృష్టి పెట్టడం ఇబ్బందిగా ఉంటుంది. ఈ నేపథ్యంలో ఒక్క రోజు ఆలస్యమైనా జీతంలో కోత పెట్టే విధానం సరికాదని ఉద్యోగులు లోలోన మదనపడుతున్నారు.

కొర్రీలకూ చెక్

పని చేయడానికి లంచం ఇవ్వలేదని, సకాలంలో చేయకపోవడం వల్ల జీతంలో కోత పడుతుందని ఆ ఫిర్యాదు పరిష్కరించకుండా కొర్రీ వేసే ఆలోచన కొందరు అధికారులకు ఉంటుంది. దీన్ని కూడా నిరోధించడానికి ఇందులో కొత్త విధానాన్ని ప్రవేశపెట్టారు. వచ్చిన ఫిర్యాదును పరిష్కరించలేమని తిరస్కరించాల్సి వస్తే అందుకు గల కారణాలు సమగ్రంగా అందులో వివరించాలి. విషయాన్ని ఫిర్యాదుదారుడికి చెప్పాలి. ప్రజారోగ్యశాఖకు సంబంధించి వచ్చిన పారిశుధ్యం, మురుగుకాలువల నిర్వహణ తదితర ఫిర్యాదులను 24 గంటల్లో పరిష్కరించాలి. తాగునీటి సరఫరా, ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి విద్యు త్తు దీపాల నిర్వహణ తదితర సమస్యలకు 48 గంటల్లో పరిష్కరించాలి. పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించిన సమస్యలను ఒకవారం, రెవెన్యూ విభాగానికి సంబంధించిన సమస్యలను 15 నుంచి 30 రోజుల్లోగా పరిష్కరించాలి. ఇతర సమస్యలకు 15 రోజుల గడువు ఇచ్చారు.

ఉద్యోగుల్లో జవాబుదారీతనం

ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ఉద్యోగుల్లో జవాబుదారీతనం పెరుగుతుందని భావిస్తున్నారు. గడువులోగా సేవలు అందించడంతోపాటు పనిచేయడానికి లంచాలు ఇమ్మని అడగడం, ఇవ్వకపోతే జాప్యం చేయడం ఉండదు. ఫిర్యాదు చేసినప్పుడే అందులో ఫిర్యాదుదారుడి బ్యాంకు ఖాతా నెంబరు నమోదు చేస్తారు. ఆ సమస్య పరి ష్కారం కాకపోతే ఉద్యోగి ఖాతా నుంచి నేరుగా ఫిర్యాదుదారుడి ఖాతా లోకి జరిమానా సొమ్ము జమ అయ్యేలా ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించారు. పురపాలక సంఘాల్లో పట్టణ ప్రణాళిక, రెవెన్యూ, ప్రజారోగ్యం, ఇంజినీరింగ్ ఇలా నాలుగు విభాగాలు ఉంటాయి. ప్రజల నుంచి వచ్చిన వినతులు ఆయా విభా గాలకు ఆన్‌లైన్‌లో వెళతాయి. ముందుగా సంబంధిత సెక్షన్ ఉద్యోగికి ఇవి చేరగా అవి ఎవరు పరిష్కరిం చాలో వారికి పంపుతారు. ప్రతిరోజూ ఉదయాన్నే కార్యాలయానికి రాగానే వచ్చిన ఫిర్యాదులు పరిశీలించాలి. తన వద్ద అయ్యే పని అయితే వెంటనే చేయాలి. ఇలా ఆ వినతి ఏ రోజు ఎన్ని గంటలకు ఎవరి వద్ద ఉన్నది ఆన్‌లైన్‌లో కన్పిస్తుంది. ఏ స్థాయి అధికారి వద్ద అది పరిష్కారం కాకుండా ఉండిపోతుందో ఆ అధికా రికి జీతంలో కోత ఉంటుంది. ధ్రువ పత్రాలను ఇదే అమలు చేస్తారు. అందువల్ల ధ్రువపత్రాల జారీలోనే జాప్యం జరిగే అవకాశం లేదు.

పోలీసు సేవలను మరింత విస్తృతం చేయాలి

● జిల్లా అడిషనల్ ఎస్పీ సాయికృష్ణ



కేక్ కట్ చేస్తున్న అడిషనల్ ఎస్పీ సోమంచి సాయికృష్ణ

కోనేరుసెంటర్(మచిలీపట్నం): ప్రజలకు ఉత్తమ సేవలను అందించి పోలీసు శాఖ ప్రతిష్టను మరింత పెంచేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని జిల్లా అడిషనల్ ఎస్పీ సోమంచి సాయికృష్ణ జిల్లా పోలీసులకు సూచించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లాలోని పోలీసు అధికారులు సోమవారం జిల్లా అడిషనల్ ఎస్పీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సబ్–డివిజన్‌ల వారీగా కలిసిన అధికారుల మధ్య ఆయన కేక్ కట్ చేసి తినిపించారు. అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అధికారులతో కాసేపు సరదాగా గడిపారు. ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రతి పోలీసు కుటుంబంలో కొత్త వెలుగులు తీసుకువస్తాయని ఆశిస్తున్నాన న్నారు. వృత్తిపరంగా పోలీసులకు ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కరించేందుకు శాయశక్తులా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు నిజాయితీతో కూడిన సేవలను అందించి పోలీసు పరువును మరింత పెంచేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో బందరు డీఎస్పీ మహబూబ్‌బాషా, గుడివాడ డీఎస్పీ మహేష్, అవనిగడ్డ డీఎస్పీ పోతురాజు, ఆయా సబ్–డివిజన్‌ల సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

మండలానికో బీసీ సంక్షేమ సంఘం భవనం

● సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు డిమాండ్



విలేకరులతో మాట్లాడుతున్న నాగరాజు

మోపిదేవి(అవనిగడ్డ): ప్రతి మండలానికి ఒక బీసీ సంక్షే మ సంఘ భవనం నిర్మించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు శొంఠి నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోపిదేవిలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య పోరాటంతో నియోజకవర్గంలో రెండెకరాల విస్తీర్ణంలో బీసీ సంక్షేమ సంఘ భవన నిర్మాణానికి జీవో వచ్చినా ప్రభుత్వం స్పందిం చ డం లేదన్నారు. బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్, జనాభా దామాషా ప్రకారం పదోన్నతులు కల్పిం చాలని కోరారు. గతంలో సంఘ అభివృద్ధికి కేటాయిం చిన రూ.250 కోట్ల నుంచి జనాభా ప్రాతిపదికన 20 వేల కోట్లకు పెంచాలని సూచించారు. అవనిగడ్డ నియోజకవర్గాన్ని బీసీలకు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. మండల బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బెల్లంకొండ ఏడుకొండలు, నియోజకవర్గ కార్యదర్శి పఠాన్ కరీముల్లాఖాన్, వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం మం డల కన్వీనర్ రాజులపాటి నాగేశ్వరరావు, జిల్లా సం యుక్త కార్యదర్శి మోర్ల శ్రీనివాసరావు, రాయన సత్యనారాయణ, కె.సుబ్రహ్మణ్యం, చింతా శ్రీనివాసరావు, నాగినేని శేషగిరిరావు, దిడ్ల రాంబాబు, ఆర్ సురేష్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యాలయంలో న్యూఇయర్ వేడుకలు



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, నగర అధ్యక్షుడు వెలంపల్లి, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లాది విష్ణు

విజయవాడ సిటీ : విజయవాడనగరంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు కేక్ కట్ చేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమలో పార్టీ నగర అధ్యక్షుడు వెలంపల్లి శ్రీనివాస్, నగర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లాది విష్ణు, అధికార ప్రతినిధి పైలా సోమినాయుడు తదితరులు పాల్గొన్నారు. ఆయన నేతలందరికీ కేక్ తినిపించారు.

వినూత్న పథకాల అమలు సోనోవిజన్ ప్రత్యేకత

● లక్కీడ్రా విజేత ముజాహిద్

పటమట(విజయవాడతూర్పు): ప్రతి ఏడాది వినియోగదారులలో చైతన్యం తీసుకురావటానికి, కస్టమర్లకు వినూత్న పథకాలు అమలు చేయటం సోనోవిజన్ ప్రత్యేకతని విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. సోమవారం పటమట సెంటర్‌లోని సోనోవిజన్ షో రూంలో మొదటి లక్కీ డ్రా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. రాష్ట్రంలోనే అతిపెద్ద ఎలక్ట్రానిక్ షో రూం సోనోవిజన్ అని, అందరికన్నా తక్కువ ధరలకు, నాణ్యమైన సర్వీస్ అందిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. అనంతనం సోనోవిజన్ మేనేజింగ్ పార్టనర్ భాస్కరమూర్తి మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు తమ సంస్థ ఎప్పుడూ అగ్రస్థానంలో ఉంటుందని, నమ్మకమైన సేవలు అందిస్తూ ఇటు వినియోగదారుల మన్ననలు అందుకుంటున్నామని పేర్కొన్నారు. క్రిస్మస్, నూతన సంవత్సర సేల్ సందర్భంగా కొనుగోలుదారులకు 26 లక్కీ ఖరీదైన కార్లను బహుమతిగా అందిస్తున్నామని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే నూతన సంవత్సరం సందర్భంగా కేక్‌కట్ చేసి లక్కీడ్రా తీశారు. డ్రాలో గొల్లపూడికి చెందిన షేక్ ముజాహిద్ (కూపన్ నం.078528) మొదటి బహుమతిగా హోండా అమేజ్ కారును గెలుపొందారు. నున్నకు చెందిన నాగసురేష్ (కూపన్ నం.008057) ఎల్ఈడీ టీవీని, పటమటకు చెందిన మల్లీశ్వరి రవి (కూపన్ నం.135521)రిఫ్రిజిరేటర్‌ను గెలుపొందారని ప్రకటించారు. విజేతలకు తర్వలోనే బహుమతులు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పలువురు షో రూం సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.



లక్కీ డ్రా తీస్తున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

వల పండితేనే కడుపు నిండేది.. నదీమ తల్లిని నమ్ముకుని వందలాది కుటుంబా లున్నాయి. వారి నివాసం గట్టు, పుట్టలే.. అయినా పాలకులకు కనికరం లేదు..

ఉపాధి లేకుండా చేసి ఇక్కడ నుంచి తరిమేందుకు కుట్ర చేస్తోంది. దీంతో ప్రకాశం బ్యారేజీ పరిధిలో మత్స్యకారులు విలవిలలాడుతున్నారు.



మత్స్యకారులను వదిలేశారు

- మత్స్యకారుల ఉపాధికి గండి
- నెలలు గడుస్తున్నా అందని ప్యాకేజీ
- చేప పిల్లలు వదలని వైనం
- ప్రకాశం బ్యారేజీ పరిధి నుంచి మత్స్యకారులను పంపించే కుట్ర

తాడేపల్లిరూరల్(మంగళగిరి): ప్రకాశం బ్యారేజీ ఆయుకట్టు కింద జీవనం గడుపుతున్న మత్స్యకారులకు కష్టమొచ్చింది. అభివృద్ధి పేరుతో ఇక్కడ నుంచి తరలించేందుకు కుట్ర చేస్తున్నారు. మత్స్యకారులు ఎదురు నిలబడుతూనే ఉన్నారు.

ఎమ్మెల్యే సాయంతో...

పోలకంపాడు ఫిషర్‌మెన్ సొసైటీ కింద 800 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. గత సంవత్సరం కొండవీటి వాగు ఎత్తిపోతల పథకం కింద వీరిని ఇక్కడ నుంచి తరలించేందుకు ప్రయత్నించగా 118 రోజులు ఆందోళన నిర్వహించారు. మత్స్యకారులందరూ స్థానిక ఎమ్మెల్యే సహకారంతో ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని కోర్టును ఆశ్రయించారు. ప్రభుత్వం దిగివచ్చింది. మత్స్యకారులకు కృష్ణాతీరం వెంబడి 89 సెంట్లు స్థలం కేటాయించింది.

మంత్రి హామీ నీటిమూటలే..

స్థలం ప్రారంభానికి వచ్చిన మంత్రి కొల్లు రవీంద్ర మత్స్యకారులు హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేశారని, వారందరి పనిదినాలు నష్టపోయినందుకు పరిహారం అందజేసి పడవలను కూడా ఇస్తామని హామీ ఇచ్చారు. సొసైటీకి కేటాయించిన స్థలంలో పక్కా భవనం నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఇంత వరకు పట్టించుకోలేదు.

చేప పిల్లలు లేవు..

ప్రతి సంవత్సరం వేట నిషేధం కాలంలో కృష్ణానది ఎగువ ప్రాంతంలో కోటి యాభై లక్షల చేప పిల్లలను, దిగువ ప్రాంతంలో మరో కోటి చేప పిల్లలు వదిలేవారు. కానీ ఇప్పుడు ఆ కాలం గడిచినా చేప పిల్లలు వదలకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు.

బోటు యజమానుల ఒత్తిడి..

కృష్ణానదిలో చేపపిల్లలు వదిలితే వలలు వేసే సమయంలో టూరిస్టులకు ఇబ్బందిగా ఉంటుందని పలు ప్రైవేటు సంస్థలకు చెందిన బోటు యజమానులు



న్యాయం చేయాలంటూ ర్యాలీ నిర్వహిస్తున్న మత్స్యకారులు (ఫైల్)

మత్స్యశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. చేపలు వదలనీయకుండా మంత్రులు, ఎమ్మెల్యేలతో ఒత్తిడి చేయించారని సమాచారం. అందు వలన ప్రకాశం బ్యారేజీ వద్ద చేప పిల్లలను వదలటం లేదని మత్స్యకారులు చెబుతున్నారు. ప్రస్తుతం కృష్ణానది ఎగువ ప్రాంతం పులిచింతల, సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులలో చేప పిల్లలను వదిలారు. కానీ ఇక్కడ ఎందుకు వదలడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు.

పక్కదారి పడుతున్న పథకాలు..

మత్స్యకారుల కుటుంబాలను ప్రభుత్వ పథకాలు అమలు చేయాల్సి ఉండగా ఆ నిధులను పక్కదారి మళ్లిస్తున్నారు. ప్రకాశం బ్యారేజి పరిధిలో పులిచింతల నుంచి కృష్ణానది తీరంలో 50 గ్రామాలకు కేంద్ర ప్రభుత్వం గృహ నిర్మాణ పథకం కింద నగదు విడుదల చేసినా వాటిని మత్స్యకారులకు అందకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను పక్కదారి పట్టించింది. రిలీఫ్ కమ్ సేవింగ్స్ పథకం కింద నెలకు రూ.100 చొప్పున తొమ్మిది నెలలపాటు మత్స్యకారులు చెల్లిస్తే, వాటికి కేంద్ర ప్రభుత్వం రూ.900, రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.900 కలిపి మొత్తం రూ.2700 చెల్లించాల్సి ఉంటుంది. ఆ పథకం కూడా అమలు కావడం లేదు. మత్స్యకారులకు రుణాలు ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆవేదన చెందుతున్నారు.

పథకాలు అందడం లేదు

మత్స్యకారులకు అందాల్సిన సంక్షేమ పథకాలు అందటం లేదు. గుంటూరు జిల్లా కృష్ణా తీరం వెంబడి పది వేల కుటుంబాలు ఉన్నాయి. కనీస సౌకర్యాలు, ఇళ్లు లేవు. ఎలాగో కరకట్ట వెంబడి, కాలువ గట్ల వెంబడి నివాసం ఉంటున్నారు. ప్రస్తుతం అభివృద్ధి అంటూ భవానీ ఐలాండ్ కూడా తొలగిస్తున్నారు. మత్స్యకారులు నది ఒడ్డున కాకుండా పట్టణాల్లో ఉంటారేమో ప్రభుత్వం చెప్పాలి. రాజధాని ముఖ ద్వారం రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయిన మత్స్యకార బాధితులకు ప్రభుత్వం ఇళ్లు కట్టించాలి

–నడకుదిటి శివయ్య, జిల్లా ప్రెసిడెంట్

మత్స్యకారులను అడ్డుకుంటున్నారు



రాజధాని ముఖ ద్వారమైన ప్రకాశం బ్యారేజీ ఎగువ ప్రాంతంలో వేటను అడ్డుపడుతున్నారు. ఉద్యమం చేపడితే తప్ప మత్స్యకారులకు పడవల రేవు ఏర్పాటు చేయలేదు. చేప పిల్లలు వదలకపోతే మా జీవనోపాధికి గండి పడుతుంది. చావయినా రేవయినా ప్రతి ఒక్క మత్స్యకారులు కృష్ణానది వద్దనే బతుకుతాం. జిల్లా ఉన్నతాధికారులు వెంటనే చేప పిల్లలను వదలకపోతే రాజధాని రోడ్లు దిగ్బంధం చేస్తాం.

– సైకం వెంకటనారాయణ, పోలకంపాడు ఫిషర్‌మెన్ సొసైటీ అధ్యక్షుడు

వైభవంగా నటరాజ స్వామి కల్యాణం



కల్యాణ వేదికపై కొలువు దీరిన ఉత్సవ మూర్తులు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఆరుద్రోత్సవం పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై సోమవారం శివకామ సుందరీ సమేత నటరాజ స్వామి వార్షిక కల్యాణోత్సవం కనుల పండువగా నిర్వహించారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని నటరాజస్వామి ఆలయంలో ప్రతి ఏటా స్వామి ఆరుద్రోత్సవాలు దేవస్థానం ఘనంగా నిర్వహిస్తోంది. కళలకు ఆరాధ్యుడైన నటరాజస్వామి సతీసమేతంగా వేదికపై ఆశీనులై ఉండగా స్వామికి ప్రీతికరమైన నృత్యగానాలను పలువురు చిన్నారులు ప్రదర్శించారు. అనంతరం శివకామసుందరీ సమేత నటరాజ స్వామి కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. మల్లేశ్వరాలయ ప్రధాన అర్చకులు మల్లయ్యశాస్త్రి పర్యవేక్షించారు. కల్యాణోత్సవానికి నటరాజ స్వామి ఆలయ నిర్మాణకర్తల వంశీకులు కుటుంబ సమేతంగా హాజరయ్యారు. రాత్రి 10–30 గంటలకు స్వామికి అభిషేకం, విశేష అలంకరణ అనంతరం స్వామిని ఉత్తమ ముఖ ద్వారం ద్వారా భక్తులు దర్శించుకున్నారు.

త్యాగరాజ కృతులు తెలుగు భాషా వీచికలు

స్వామి ఆరాధన ఉత్సవాలు ప్రారంభం



మాట్లాడుతున్న నేతి విశ్వేశ్వరావు

విజయవాడ కల్చరల్: త్యాగరాజ కృతులు తెలుగు భాషా వీచికలని త్యాగరాజ సాంస్కృతిక సంఘం (గుంటూరు) కార్యదర్శి నేతి విశ్వేశ్వరావు పేర్కొన్నారు. సంగీత సన్మండలి ఆధ్వర్యంలో నిర్వహించనున్న సద్గురు త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు సోమవారం ప్రారంభించారు. దుర్గాపురంలోని సంగీత కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విశ్వేశ్వరావు మాట్లాడుతూ త్యాగరాజ కృతులు తెలుగు సంస్కృత భాషలో రచించారని చెప్పారు. తెలుగు వాడైన త్యాగరాజు తమిళనాడులో స్థిరపడ్డారని తమిళులు ఆయనను తన వాడిగా చేసుకున్నారని వివరించారు. సన్మండలి అధ్యక్షుడు పెమ్మరాజు సూర్యారావు మాట్లాడుతూ దేశంలో తమిళనాడు తరువాత విజయవాడలోనే సంగీత సభలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో సంగీత విద్వాంసురాలు కామరాజు అన్నపూర్ణ, సంస్కృత అధ్యాపకుడు ధూళిపాల రామకృష్ణ ప్రసంగించారు. కార్యక్రమంలో సన్మండలి కార్యదర్శి మోదుమూడి సుధాకర్, అంజాసుధాకర్, సంస్థ సభ్యులు జీ రమాసత్యనారాయణ పాల్గొన్నారు.

ట్రిపుల్‌ఐటీ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డైరెక్టర్ వెంకటదాసు తదితరులు

నూజివీడు: ట్రిపుల్‌ఐటీలో పనిచేసే సిబ్బంది సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని డైరెక్టర్ ఆచార్య వీరంకి వెంకటదాసు కోరారు. నూజివీడు ట్రిపుల్‌ఐటీలోని నాన్ టీచింగ్ కాంట్రాక్టు ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ రూపొందించిన క్యాలెండర్–2018ను సోమవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ తొలిసారిగా ట్రిపుల్‌ఐటీ నాన్‌టీచింగ్ స్టాఫ్ క్యాలెండర్‌ను రూపొందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఏఓ వెంకటనర్సయ్య, అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.నాగసురేష్, కార్యదర్శి జీ శ్యామ్‌శేఖర్, ఉపాధ్యక్షుడు బీ లక్ష్మణరావు, జాయింట్ సెక్రటరీ వై.బాలపెద్దిరాజు, కోశాధికారి ఆయూబ్‌ఖాన్ పాల్గొన్నారు.

నాటకానికి పూర్వవైభవం రావాలి

విశ్రాంత నాటకరంగ ఆచార్యుడు నాగభూషణ శర్మ

విజయవాడకల్చరల్: నాటక రంగానికి పూర్వవైభవం తీసుకు రావాలని విశ్రాంత నాటక రంగ ఆచార్యుడు మొదలి నాగభూషణ శర్మ ఆకాంక్షించారు. మొగల్రాజపురంలోని సిద్ధార్థ కళాశాలలోని కళావేదికపై నిర్వహించనున్న నాటకోత్సవాలను సోమవారం ప్రారంభించారు. మహతి క్రియేషన్స్, ఆంధ్రప్రదేశ్ సృజనాత్మక సమితి సంయుక్తంగా ఏర్పాటు చేసిన నాటిక ప్రదర్శన మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. ఆయన మాట్లాడుతూ నాటకం తెలుగువారి జీవితంలో భాగమని చెప్పారు. మహతి క్రియేషన్స్ అధ్యక్షుడు, సినీ నటుడు సుబ్బరాయ శర్మ, నాటక సినీ రంగ ప్రముఖుడు డీఎస్ దీక్షిత్, ఆకాశవాణి విశ్రాంత సంచాలకుడు పాండురంగ, విశ్రాంత అధికారి మాడుగుల రామకృష్ణ ప్రసంగించారు. నటుడు, దర్శకుడు చింతాకబీర్‌దాసును ఆత్మీయంగా సత్కరించారు.



చింతా కబీర్ దాస్ సత్కరిస్తున్న నాగభూషణశర్మ తదితరులు



బంధాల బరువెంత నాటకంలోని దృశ్యం

ఆలోచింపజేసిన 'బంధాల బరువెంత'..

ప్రస్తుతం సమాజంలో చోటుచేసుకుంటున్న మార్పులు, మానవ విలువల పతనం ఇతివృత్తం ప్రదర్శించిన 'బంధాల బరువెంత' నాటిక ప్రేక్షకులను ఆలోచింపజేసింది. మానవ సంబంధాల ఉనికిని ప్రశ్నిస్తూ జాస్తి రమాదేవి మూల కథ అందించగా చెలికాని వెంకట్రావు నాటకీరణ చేసిన నాటకం 'బంధాల బరువెంత' ప్రదర్శించారు. సమాజంలో మానవ సంబంధాలను డబ్బు శాసిస్తోందన్న సందేశంతో నాటకం సాగింది. రెండో నాటికగా లలిత కళావాహిని న్యూఢిల్లీ వారి 'సారీ రాంగ్ నంబర్' ప్రదర్శించారు. నాటకంలో అందరూ మహిళలే నటించటం విశేషం. మూఢ నమ్మకాలను బాబాలు, జ్యోతిష్యులు ఎలా ప్రజలను వంచిస్తున్నారో, దానివల్ల ప్రజలు ఎలా బాధలు పడుతున్నారో అన్న సందేశంతో నాటకం సాగింది. రచన ఎస్‌పే రావు, దర్శకత్వం కుసుమ వహించారు.

నేటి నాటికలు..

సాయంత్రం 6 గంటలకు ప్రారంభమవుతాయి (బాలల నాటిక) భళా డింగరీ, గుర్తుతెలియని శవం, పచ్చందద్రుడు నాటికలు ప్రదర్శించనున్నారు.

పుస్తక మహోత్సవంలో నేడు

- సాయంత్రం 3 గంటలకు 'తెలుగు భాష–వికాసం' అంశంపై సదస్సు సీవీ సాహిత్య వేదికపై జరుగుతుంది.
- సాయంత్రం 6 గంటలకు సీవీ సాహిత్య సమీక్ష కార్యక్రమం సీవీ సాహిత్య వేదికపై జరుగుతుంది.
- సాయంత్రం 8 గంటలకు 'ఉపాధి అవకాశాలు' అంశంపై పుస్తకాల ఆవిష్కరణ జరుగుతుంది.
- సాయంత్రం 6 గంటలకు అబ్దుల్ కలామ్ ప్రతిభావేదికపై కవితా పఠన పోటీ (ఎల్‌కేజీ నుంచి ఆరో తరగతి వరకు) జరుగుతుంది.

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ)

ఎప్పుడెప్పుడా.. అని ఎదురుచూసిన పుస్తక మహోత్సవం మన ముగింటకు వచ్చి వాలింది. అద్భుతమైన అవకాశం.. అపారమైన విజ్ఞానం. 11 రోజుల పాటు విజయవాడలోని స్వరాజ్యమైదానంలో జరిగే ఈ మహోత్సవాన్ని ఏటా లక్షలాది మంది పాఠకులు, సాహితీ అభిమానులు, పుస్తకప్రియులు సందర్శిస్తారు. ఎన్నిసార్లొచ్చినా అందరికీ ఒకటే సందేహం. వందల సంఖ్యలో స్టాళ్లు. ఏ పుస్తకం ఎక్కడ కొనాలి? పుస్తకం ధర ఎక్కడ తక్కువకు దొరుకుతుంది? అవే అంశాలతో మరో సంస్థ పుస్తకమేదైనా ఉందా? అన్ని స్టాళ్లు వెతికే ఓపిక లేనివారు దొరికినదానితో సరిపెట్టుకుంటున్నారు. అలాకాకుండా 11 రోజుల పాటు జరిగే పుస్తక మహోత్సవానికి ముందే సంసిద్ధమైతే మీరు నచ్చిన పుస్తకం మీ చేతిలో ఉంటుంది. ఇందుకు చక్కటి ప్రణాళిక తప్పనిసరి. అదెలా అంటే.. - వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ)





స్టాళ్లలోని పుస్తకాలను ఆసక్తిగా చూస్తున్న చిన్నారులు, మహిళలు, యువతులు

పుస్తకమ్



ఈ జాగ్రత్తలు మేలు

- పుస్తక మహోత్సవంలోని అన్ని స్టాళ్లలోకి వెళ్లి బయటకు రావాలంటే కనీసం గంటన్నర నుంచి రెండు గంటల సమయం పడుతుంది. పుస్తకాలను పరిశీలిస్తూ ముందుకు సాగాలంటే మరో గంటన్నర అదనంగా పడుతుంది.
- కాబట్టి కుటుంబంలోని భార్యాభర్తలు, పిల్లలు అందరూ మంచి పుస్తకాలు కొనాలంటే కనీసం రెండుసార్లు పుస్తక మహోత్సవానికి వస్తే బాగుంటుంది.
- ఏయే పుస్తకాలు కొనాలో ముందు ఒక కాగితంపై రాసుకోవాలి.
- మొదటిసారి వచ్చినపుడు తాము కొనాలని నిర్ణయించుకున్న పుస్తకాలు ఏ స్టాల్‌లో ఉన్నది, వాటి ధర, ఆ స్టాల్ ఇస్తున్న రాయితీ వివరాలను రాసుకుంటే మంచిది.
- కొనాలని నిర్ణయించుకున్న పుస్తకం నూతన వెర్షన్ మరో స్టాల్‌లో కనిపించవచ్చు లేదా అదే పుస్తకాన్ని మరో రచయిత మరో కోణంలో అందుబాటులోకి తీసుకొచ్చి ఉండొచ్చు. ఆయా అంశాలను కూడా నమోదు చేసుకుని ఉంచుకోవాలి.
- మొదటిసారి కొనకుండా అన్ని స్టాల్స్ తిరుగుతూ, తమకు కావాల్సిన పుస్తకాలను ఎంపిక చేసుకుని, వాటి గురించి తెలుసుకుని బయటకు వచ్చినప్పుడు ఏ స్టాల్‌లో అవసరమైన పుస్తకం కొనాలో ఒక నిర్ణయానికి వస్తారు.
- రెండోసారి పుస్తక మహోత్సవానికి వచ్చినప్పుడు తాము ఎంచుకున్న స్టాల్‌లో ఆ పుస్తకం కొంటేనే ప్రయోజనకరంగా ఉంటుంది.
- కొన్ని స్టాల్స్‌లో ప్రత్యేక రాయితీతో కొన్ని పుస్తకాలను విక్రయిస్తారు. వాటిని గమనించి కొంటే బాగుంటుంది.
- కొన్ని స్టాల్స్‌లో స్వైపింగ్ యంత్రాలను కూడా అందుబాటులో ఉంచుతున్నారు. అవసరమైన వారు వాటి ద్వారా నగదు చెల్లించవచ్చు.
- చిన్నపిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఎందుకంటే భారీసంఖ్యలో సందర్శకులు వస్తుంటారు. చిన్నారులు తప్పిపోతే మళ్లీ వారిని గుర్తించి పట్టుకోవటం కష్టమవుతుంది.
- ప్రతి ఒక్కరూ తమ చిన్నారులను పుస్తక మహోత్సవానికి తీసుకొచ్చి చూపించాలి. తద్వారా మంచి అభిరుచిని పెంచిన వారవుతారు. అంతేకాకుండా భవిష్యత్‌లో కూడా మీ పిల్లలు పుస్తకాల పట్ల ఆకర్షితులవుతారు. ఈ అంశాలన్నింటినీ ఆచరిస్తే పుస్తక మహోత్సవంలో ఏమాత్రం సందిగ్ధం లేకుండా మంచి పుస్తకాలను ఎంపిక చేసుకోవచ్చు.

పఠనం లేక విలువలు పతనం

'నన్ను ప్రభావితం చేసిన పుస్తకం'లో ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు

సాక్షి,విజయవాడ: పుస్తక పఠనం తగ్గడంతో మానవ విలువలు తగ్గిపోతున్నాయని వైఎస్సార్ సీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు అభిప్రాయపడ్డారు. స్వరాజ్యమైదానంలో జరుగుతున్న పుస్తక మహోత్సవంలో తొలిరోజు 'నన్ను ప్రభావితం చేసిన పుస్తకం' అనే అంశంపై వివిధ పార్టీ నేతలు ప్రసంగించారు. ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పుస్తకాలకు వెలకట్టలేమని, పుస్తకానికి మించిన ఖజానా లేదన్నారు. డాక్టర్ చదవాల్సిన తాను కారల్‌మార్క్స్ రచించిన 'దాస్ క్యాపిటల్' చదివి ప్రేరణకు గురయ్యాయన్నారు. ఆ తరువాత అగ్రికల్చరల్ ఎకనామిక్స్‌ను చదివానని చెప్పారు. స్వామినాథన్ రాసిన 'ప్రావర్టీ ఎమాంగ్ ప్లెంటీ' అనే పుస్తకం తనలో అనేక ఆలోచనలు రేకెత్తించిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి రాజకీయవేత్తలను మూడు తరాలుగా చూడవచ్చని ఆయన వివరించారు.

పుస్తక పఠనంతో మార్పు : కె.రామచంద్రమూర్తి

సమావేశానికి అధ్యక్షత వహించిన 'సాక్షి' ఎడిటోరియల్ డైరెక్టర్ కె.రామచంద్రమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ఏదో ఒక అంశం ప్రేరణ కలిగిస్తుందన్నారు. ఈ ప్రేరణతో తమ జీవనశైలిని మార్చుకున్నవారే.. తమ లక్ష్యాన్ని సాధిస్తారన్నారు. ఈ మార్పు తెచ్చే శక్తి పుస్తకానికి ఉందన్నారు. మహోద్యమాలు నడిపిన వారంతా పుస్తక ప్రియులేనన్నారు. స్వాతంత్ర్య సమరంలో ప్రతి.. నాయకుడు ఒక రచయితే, వ్యక్తే, మేధావేనని చెప్పారు. సమాజాన్ని, దేశాన్ని అర్థం చేసుకోవడానికి, భవిష్యత్తుకు బాటలు వేయడానికి పుస్తకమే తోడ్పడిందని ఆయన పేర్కొన్నారు. పుస్తకానికి, రాజకీయానికి మధ్య దూరం పెరుగుతూ వచ్చిందన్నారు. పుస్తకాల వల్ల ప్రభావితమైన రాజకీయ నాయకుడికి, పుస్తకం స్పర్శ తెలియని నాయకుడికి తేడా తెలిసిపోతుందన్నారు.



మాట్లాడుతున్న ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు. పక్కన మాట్లాడుతున్న సాక్షి ఎడిటోరియల్ డైరెక్టర్ కె.రామచంద్రమూర్తి. చిత్రంలో ఉమామహేశ్వరరావు, నారాయణ తదితరులు

చిన్నప్పుడు గణపతి భక్తుడిని : నారాయణ

సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ మాట్లాడుతూ చిన్నప్పుడు గణపతి భక్తుడినని, తరువాత యద్దనపూడి సులోచనారాణి అభిమాన పాఠకుడిననని, విద్యార్థి సంఘంలో చేరాక శ్రీశ్రీ రచనలు చదివానని తెలిపారు. మాక్సిమ్ గోర్కి రాసిన 'అమ్మ', చలం రాసిన 'మైదానం' వంటి రచనలు చదివానని తెలిపారు. మార్పును సమాజానికి అనుకూలం చేయడానికి బదులు, వాటిని ఏకపక్షంగా వ్యతిరేకించడం తప్పన్నారు.

– బీజేపీ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీపతిరాజా మాట్లాడుతూ డిజిటల్ యుగం కావడంతో పుస్తకాలకు ప్రాధాన్యత తగ్గుతోందన్నారు. కార్పొరేట్ విద్యావిధానం వల్ల పుస్తక పఠనం మందగించిందని చెప్పారు.

– సీపీఎం నాయకుడు ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా జీవితంలో 'ఏకే గోపాలన్' అనే పుస్తకం తనను బాగా ప్రభావితం చేసిందన్నారు. ఈ సమావేశంలో పుస్తక మహోత్సవం నిర్వాహకుడు బాబ్జీ, ఎమెస్కో విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'పుస్తక మహోత్సవ ఏర్పాటులో యోగి కీలకం'

సాక్షి,విజయవాడ: విజయవాడలో పుస్తక మహోత్సవం ఏర్పాటులో ప్రముఖ ప్రచురణకర్త యూఎస్ యోగి కీలకపాత్ర పోషించారని నవ్యాంధ్ర పుస్తక సంబరాలు సమన్వయకర్త ఎమెస్కో విజయకుమార్ తెలిపారు. స్థానిక స్వరాజ్యమైదానంలో జరుగుతున్న పుస్తక మహోత్సవం తొలిరోజు సోమవారం 'యూఎస్ యోగి సంస్మరణ సభ' జరిగింది. విజయకుమార్ మాట్లాడుతూ విజయవాడలో పబ్లిషర్స్ అసోసియేషన్ ఉండేదని, దానికి రామ్మోహనరావు కీలక పాత్ర పోషించారన్నారు. తరువాత దానికి తనను అధ్యక్షుడిగా, యోగిని కార్యదర్శిగా ఎన్నుకున్నారని గుర్తుచేసుకున్నారు. ఆ తరువాత పుస్తక మహోత్సవం ప్రారంభించామని తెలిపారు. యోగా నిర్వాహకుడు యోగానంద్ మాట్లాడుతూ సీవీవీ యోగాను ఆయన అభ్యసించడమే కాకుండా వాటిద్వారా వచ్చే ఫలితాలను పదిమందికీ పంచేందుకు కృషిచేశారని కొనియాడారు. సమావేశంలో వినయ భూషణరావు తదితరులు పాల్గొన్నారు.



కడదాకా నీవెంటే..




ఎవరో తెలియదు.. ఎందుకో తెలియదు.. వైఎస్ రాజశేఖరరెడ్డిపై ప్రేమాభిమానాలు పెంచుకున్నారు. ఆ కుటుంబానికి అండగా ఉండాలని నిశ్చయించుకున్నారు. వందల కిలోమీటర్ల దూరం నడుస్తూ అభిమానాన్ని చాటుకుంటున్నారు.. కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన వైఎస్.ప్రశాంత్, గుంటూరు జిల్లా మల్లయపాళెంకు చెందిన లంకపోటు సుబ్బారెడ్డి. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ఓదార్పు యాత్ర.. వైఎస్ షర్మిల చేపట్టిన పాదయాత్రల్లో తుదివరకు నడిచి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇప్పుడు ప్రజాసంకల్పయాత్రలో ఇడుపులపాయ నుంచి నడుస్తూ వస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

–చిత్తూరు అర్బన్

మూగ వేదన!



తంబళ్లపల్లెలోని సిద్ధారెడ్డి కాలనీకి చెందిన డి రాజేశ్వరికి మాటలు రావు. పుట్టకతోనే మూగ. వికలాంగ పింఛన్ మంజూరు కోసం ముప్పుతిప్పలు పడాల్సి వస్తోంది. మాటలు రావని చెప్పడానికి సాక్ష్యం కావాలని అధికారులు చెప్పడంతో వైద్యుల వద్దకు వెళ్లింది. వారిచ్చిన ధ్రువీకరణ పత్రంలో 42 శాతం మాత్రమే వైకల్యం ఉండడంతో రాజేశ్వరి పింఛన్‌పై ఆశలు వదులుకుంది. పర్సెంటేజీతో పనిలేకుండా వైకల్యం ఉన్నవారందరికీ పింఛన్ ఇవ్వాలని రాజేశ్వరి తన సహాయకురాలి ద్వారా జగన్ వద్ద మొరపెట్టుకున్నారు.

– చిత్తూరు అర్బన్

ఎన్నాళ్లీ నోటీసులు?



'ఎప్పుడో బ్యాంకులో బంగారు కుదువబెట్టి లోను తీసుకున్నానప్పా. దాన్ని కట్టేసి వస్తువులు (ఆభరణాలు) కూడా తెచ్చేసినా. కానీ ఇంకా నేను అప్పు కట్టాలని బ్యాంకు వాళ్లు నోటీసులు పంపుతానే ఉండారు. ఎవుర్నిపోయి అడిగేదప్పా..' అంటూ కురబలకోట మండలం గొర్లవారిపల్లెకు చెందిన ఆనందరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. తంబళ్లపల్లె నియోజకవర్గం కడపక్రాస్ వద్ద వైఎస్ జగన్‌తో పాటు ప్రజాసంకల్ప యాత్రలో నడిచిన ఆనందరెడ్డి తన బాధల్ని చెప్పుకున్నారు. చిన్నతిప్ప సముద్రం ఇండియన్ బ్యాంకులో బంగారు ఆభరణాలపై రుణం తీసుకుని చెల్లించేసినప్పటికీ ఇంకా బ్యాంకు అధికారుల నుంచి నోటీసులు వస్తూనే ఉన్నాయన్నారు.

కష్టాలు..కన్నీళ్లు



'అయ్యా.. ఓ ముఖ్యమంత్రి బిడ్డె ఉండి నువ్వీ ఎండలో తిరగతా ఉండావు. పగోడికీ వద్దయ్యా ఈ కట్టం. మాలాంటి కూలినాలీ సేసెటోల్ని ఈ గవర్నమెంటు రోజుకో మోసం సేస్తా ఉండాది. లోనంతా తోసేస్తామన్నారు. ఇళ్లు కట్టిస్తామన్నారు. ఎక్కడ కట్టించినారు..? అంతా మోసం. మీకండాగా మేముంటాం..' అంటూ చింపిరెడ్డిగారిపల్లెకు చెందిన రైతు చిన్నప్ప వైఎస్ జగన్ ఎదుట కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈయన్ను వైఎస్ జగన్ ఆప్యాయంగా ఆలింగనం చేసుకోవడంతో ఒక్కసారిగా ఉద్వేగానికిలోనై కన్నీళ్లు పెట్టుకున్నారు.

రూపాయి కూడా రాలేదు



'సామీ.. పొలంలో నీళ్లు లేవు. కూలీనాలీ చేసి బతకతా ఉండాం. పాడి కోసం బ్యాంకులో నగలు పెట్టి 2013లో డబ్బు తీసుకున్నా. ఎలక్షన్‌కు ముందు చంద్రబాబు రుణమాఫీ చేస్తామన్నారు. కానీ మాకేమీ సేయకపోవడంతో డబ్బు కట్టేసి నగలు తెచ్చుకున్నా. మళ్లీ రూ.64 వేలు లోను తీసుకున్నా. అది కూడా కట్టేసినా. కానీ నా అప్పును కొట్టేస్తా ఉండామని రుణమాఫీ కాయితాన్నిచ్చారు. బ్యాంక్‌కు వెళితే రూపాయి కూడా రాలేదని సెబుతా ఉండారు' అంటూ గుర్రంకొండ మండలం మర్రిమేకలపల్లెకు చెందిన రైతు పోటగనం నాగిరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. సీటీఎం వద్ద జననేతను కలిసి ప్రభుత్వం తనకు అందచేసిన రుణమాఫీ పత్రాన్ని చూపించారు.

జనహితుడు



మదనపల్లె నియోజకవర్గంలోని చిన్నతిప్పసముద్రంలో సోమవారం ప్రజా సంకల్పయాత్రకు స్వాగతం పలుకుతున్న జనం



జగన్‌కు అభివాదం చేస్తున్న మట్టివారిపల్లె గ్రామస్తులు



ఆర్‌సి కురవపల్లెలో రైతు కష్టాన్ని ఆలకిస్తూ..

నాలుగేళ్ల టీడీపీ పాలన
రోజులు గడుస్తున్నా దరి
దోపిడీ రాజ్యంలో నలిగి
అరాచక ప్రభుత్వం ఇంకె

నేనున్నానంటూ జననేత
బడుగు బలహీన వర్గాల్లో
నవరత్నాలతో వెల్లివిరిసి
రాజన్న రాజ్యం మళ్లీ తె

పేదల జీవితాల్లో వెలుగు
రైతు కష్టానికి ప్రతిఫలం
ప్రతి ఇంటా ఆనంద కాం
ఇదే జనహితుడి సంకల్ప

• మరువలేని అభిమానం



వైఎస్సార్, జగన్ చిత్రపటాన్ని అందజేస్తున్న అభిమానులు

• మీ వెంటే..



జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అక్కాచెల్లెమ్మలు

• సంకల్ప సారథ



ముదివేడు వద్ద పాదయాత్రలో
ఎమ్మెల్యేలు నారాయణస్వామి



...అంతా అస్తవ్యస్తం
...చేరని సంక్షేమం
...పోతున్న జనం
...న్నాళ్లంటున్న ప్రజానీకం

...అడుగేసిన తరుణం
...ల్లో గుండె నిండా ధైర్యం
...న ఆనందం
...స్తారనే నమ్మకం

...లు నింపాలనే ఆశయం
...దక్కాలనే ధ్యేయం
...ంతులు నింపాలనే లక్ష్యం
...ం.

...లు



...లో ఎంపీ విజయసాయిరెడ్డి, ...ం, సునీల్‌కుమార్

మధుర జ్ఞాపకం



సిద్ధారెడ్డిగారిపల్లెలో వైఎస్ జగన్‌తో చెల్లెమ్మల సెల్ఫీ

అవ్వకు భరోసా



కడప క్రాస్ వద్ద అవ్వను పలకరిస్తున్న మనవడు

కష్టాలు వింటూ..



అవ్వ కష్టాలు తెలుసుకుంటున్న జననేత

ప్రగతి రథానికి బాసటగా



వైఎస్ జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ కరచాలనం



మిద్దెపై నుంచి జగన్‌కు అభివాదం చేస్తున్న అభిమానులు

Praja Sankalpa Yaatra



సంకల్పానికి బాసటగా



అడ్డగిద్దవారిపల్లె వద్ద జగన్ రాక కోసం వేచి ఉన్న మహిళలు

• ఎదురుచూపు



మదనపల్లె : చిలకవారిపల్లెలో జననేతను చూసేందుకు..

• నవశకం



కాయలవారిపల్లెలో నవరత్నాలను వివరిస్తున్న జగన్

• ఆత్మీయ స్పర్శ



కడప క్రాస్ వద్ద ప్రయాణికులతో జగన్ కరచాలనం

• నేనున్నా..



అడ్డగిద్దవారిపల్లె వద్ద అక్కాచెల్లెమ్మలతో మాటామంతి

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అల్లుడి చేతిలో అత్త హతం



లక్ష్మీ మృతదేహం

ఎం.నూరవరం (ఆగిరిపల్లి): అల్లుడి చేతిలో అత్త హతమైన ఘటన మండలంలో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... ముసునూరు మండలం గోపవరం గ్రామానికి చెందిన చాటరాతి మనీషతో మండల పరిధిలోని ములగలమ్మ నూరవరానికి చెందిన జక్కుల ఏసుబాబుతో 3 సంవత్సరాల కిందట వివాహమైంది. వారికి ఓ కుమారుడు ఉన్నాడు. వివాహమైనప్పటి నుంచి భార్యాభర్తలిద్దరి మధ్య మనస్పర్థలు ఏర్పడి తరచూ గొడవ పడుతూ ఉండేవారు. దీంతో మనీష పుట్టింటి వద్దే ఉంటూ అప్పుడప్పుడు వచ్చిపోతూ ఉండేది. సోమవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పక్కనే గన్నవరం మండలం బండారుగూడెంలో గల చర్చిలో కుమారుడికి ప్రార్థన చేయిద్దామని భార్యను పుట్టింటి నుంచి ఏసుబాబు పిలిపించాడు. దీంతో మనీష, ఆమె తల్లి లక్ష్మీ, బాబాయి శెట్టి రంగారావుతో కలిసి బైక్‌పై ఎం.నూరవరం వచ్చారు. చర్చిలో ప్రార్థనలు పూర్తయిన తరువాత సాయంత్రం తిరిగి గోపవరం కుమారుడు, తల్లి, బాబాయితో కలిసి మనీష పుట్టింటికి బయలుదేరింది. కొమ్మూరు పెద్ద చెరువు సమీపంలోకి రాగానే వీరు వెళ్తున్న బైక్‌ను ఏసుబాబు తన బైక్‌తో కుమారుడిని చూడాలంటూ వెంబడించి ఎదురుగా నిలిపాడు. వారు బైక్‌ను ఆపేలోపే ఏసుబాబు అత్త లక్ష్మీపై తన వెంట తెచ్చుకున్న కత్తితో భుజం మీద, ఎడమ చెయ్యి మణికట్టుపై విచక్షణారహితంగా దాడిచేసి, అనంతరం పైశాచికంగా కత్తితో పీకకోసి పరారయ్యాడు. దీంతో మనీష తల్లి లక్ష్మీ అక్కడికక్కడే మృతి చెందింది. రక్తపుమడుగులో పడిఉన్న లక్ష్మీ మృతదేహంతో ఆ ప్రాంతమంతా భీతావహంగా మారింది. ఘటనా స్థలాన్ని ఎస్సై ఎం.లక్ష్మణ్ పరిశీలించి హతుడు ఏసుబాబు కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

కాపురానికి అడ్డు వస్తుందనే కోపంతో...

తన కాపురానికి అడ్డువస్తుందనే కోపం మనస్సులో పెట్టుకున్న ఏసుబాబు పథకం ప్రకారమే అత్తను హతమార్చినట్లు పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలోనే సోమవారం కుమారుడికి ప్రార్థన చేయించే నెపంతో అత్త లక్ష్మీని ఏసుబాబు విచక్షణారహితంగా హతమార్చి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు.

జిల్లాలో 17 మంది ఎస్సైల బదిలీ

గుంటూరు: రూరల్ జిల్లా పరిధిలో 17 మంది ఎస్సైలను బదిలీ చేస్తూ ఎస్పీ సి.హెచ్.వెంకటప్పలనాయుడు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. వీఆర్‌లో ఉన్న 11 మందితో పాటు, వివిధ పోలీసు స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న ఎస్సైలు బదిలీ అయిన వారిలో ఉన్నారు. వీఆర్‌లో ఉన్న ఎ.శేషాచారిను సత్తెనపల్లి –1 టౌన్, ఎస్.కోటేశ్వరరావును మాచర్ల టౌన్, ఎ.గోపికృష్ణను నరసరావుపేట –1 టౌన్, కె.వెంకటేశ్వర్లును నరసరావుపేట –2 టౌన్, ఎం.సంపూర్ణను గుంటూరు రూరల్ మండల పోలీస్ స్టేషన్, పి.వెంకటసుబ్బారావును తెనాలి –1 టౌన్, కె.ఆర్.దుర్గారావును తెనాలి –2 టౌన్, ఎస్.శ్రీనివాసరెడ్డిని తెనాలి –3 టౌన్, షేక్ మస్తాన్‌వలిని తుళ్లూరు ట్రాఫిక్ పోలీసు స్టేషన్, కె.వెంకటేశ్వర్లును తుళ్లూరు ట్రాఫిక్‌కు, ఎ.కృష్ణను తెనాలి పోలీసు కంట్రోల్ రూమ్‌కు బదిలీ చేశారు. అదేవిధంగా పి.అనిల్ కుమార్‌రెడ్డిని కొల్లూరు పోలీసు స్టేషన్ నుంచి వీఆర్‌కు బదిలీ చేశారు. బాపట్ల టౌన్ పీఎస్ ఎస్.ఐ కె.శ్రీనివాసరెడ్డిని కొల్లిపరకు, నరసరావుపేట ట్రాఫిక్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్.ఉజ్వలకుమార్ తెనాలి రూరల్ పీఎస్‌కు, వినుకొండ టౌన్‌లో పనిచేస్తున్న కె.శ్రీనివాసరావును తుళ్లూరు లా అండ్ ఆర్డర్ పోలీసు స్టేషన్‌కు, అక్కడ విధులు నిర్వహిస్తున్న షేక్ మొహమ్మద్ షరీఫ్‌ను వీఆర్‌కు బదిలీ చేశారు. వీరంతా వెంటనే బదిలీ చేసిన స్టేషన్లలో వెంటనే రిపోర్టు చేయాలని రూరల్ ఎస్పీ సూచించారు.

రూరల్ ఎస్పీ అప్పలనాయుడు ఉత్తర్వులు

ముఖ్యమంత్రిని కలసిన రూరల్ ఎస్పీ

గుంటూరు : రూరల్ ఎస్పీ సీహెచ్ వెంకటప్పలనాయుడు సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తొలుత పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, రేంజ్ డీఐజీ కేవీవీ గోపాలరావును క్యాంపు కార్యాలయంలో కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు చెప్పారు.

అంతంతమాత్రమే..

- జిల్లాలో ఊపందుకోని ధాన్యం కొనుగోళ్లు
- కొన్ని కేంద్రాల్లో ఇప్పటికీ ప్రారంభంకాని వైనం
- మద్దతు ధర, ఆంక్షలపై రైతుల అనాసక్తి

జిల్లాలో కొనుగోలు కేంద్రాల సంఖ్య	330
ప్రస్తుతం కొనుగోళ్లు జరుగుతున్న కేంద్రాలు	323
ఇప్పటి వరకు కొనుగోలు ప్రారంభంకాని కేంద్రాలు	7
ఈ ఏడాది ధాన్యం కొనుగోలు లక్ష్యం	8.36 లక్షల మెట్రిక్ టన్నులు
ఇప్పటి వరకు సేకరణ	2,24,189 మెట్రిక్ టన్నులు
విక్రయించిన రైతులు	17,266
చెల్లించిన మొత్తం	రూ.300 కోట్లు
బకాయి	రూ.55 కోట్లు

సాక్షి, మచిలీపట్నం:

జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర, ఆంక్షలు, రవాణా చార్జీలను భరించలేని రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకెళ్లేందుకు నిరాసక్తత చూపుతున్నారు. కొనుగోలు కేంద్రాలు వెలవెలబోతున్నాయి. వివరాల్లోకి వెళితే.. ఈ ఏడాది జిల్లాలో 2.37 లక్షల హెక్టార్లలో సార్వా సాగు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 75 నుంచి 80 శాతం వరి కోతలు పూర్తయ్యాయి. త్వరలో మిగిలినవి కూడా పూర్తి కానున్నాయి. 13.60 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి రావచ్చని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. ఈ ఏడాది 8.36 లక్షల మెట్రిక్ టన్నుల మేర ధాన్యం సేకరించాలని అధికారులు లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. ఆ మేరకు 330 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేశారు. 330 కేంద్రాల్లో 323 కేంద్రాల ద్వారా మాత్రమే కొద్దో గొప్పో కొనుగోళ్లు సాగుతున్నాయి. మిగిలిన ఏడు కేంద్రాల్లో గింజ కూడా కొనుగోలు లేక వెలవెలబోతున్నాయి. ఈ ఏడాది ఎకరానికి 30 నుంచి 35 బస్తాల మేర దిగుబడులు అందినట్లు చెబుతున్నా.. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు మాత్రం ధాన్యం తీసుకువచ్చేందుకు రైతులు సుముఖత చూపడం లేదు.



గూడూరు మండలంలోని ఆకులమన్నాడు పీఏసీఎస్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కేంద్రం

మద్దతుపై మథనం

ప్రభుత్వం ఈ ఏడాది ప్రకటించిన మద్దతు ధరపై రైతులు మదనపడుతున్నారు. క్వింటా గ్రేడ్–1 ధాన్యానికి రూ.1590, కామన్ రకానికి రూ.1550 మద్దతు ధర ప్రకటించింది. కొనుగోలు సవాలక్ష ఆంక్షలు విధించింది. రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చే ధాన్యంలో ఇసుక, మట్టి, రాళ్లు తదితర పదార్థాలు ఒక శాతం కంటే ఎక్కువ ఉండకూడదు, గడ్డి, చెత్త తప్ప, కలుపు కూడా ఒక శాతం ఉండకూడదని ఆంక్షలు విధించారు. రైతులు ఎంత శుభ్రం చేసినా ధాన్యం కొంత మేర చెత్త, గడ్డి ఉండటం సాధారణ అంశం. వీటినే భూతద్దంలో చూపడంతో సమస్య తలెత్తుతోంది. చెడిపోయిన, రంగుమారిన, మొలకెత్తిన, పురుగు తిన్న ధాన్యం గింజలు 5 శాతం కంటే ఉండకూడదని, పరిపక్వం కాని, ముడుచుకుపోయిన, వంకర తిరిగిన ధాన్యపు గింజలు 3 శాతం, తక్కువ శ్రేణి ధాన్యపు గింజు, కేళీలు (ఏ గ్రేడు రకం కొనుగోలులో) 6 శాతం ఉండకూడదు. ప్రధానంగా తేమ శాతం 17కి మించకూడదన్న నిబంధన రైతుల్లో ఆందోళన నింపుతోంది. దీనికితో రైతు పట్టాదారు పాసుపుస్తకం, రవాణా చార్జీలు తడిసి మోపెడవుతుంటంతో పలువురు రైతులు విసుగుచెంది అటువైపు కన్నెత్తి చూడటం లేదని తెలుస్తోంది. బహిరంగ మార్కెట్లో బయట మార్కెట్‌లో కమీషన్ వ్యాపారులు రూ.40 నుంచి రూ.50 అదనంగా చెల్లిస్తున్నారు. అధిక శాతం మంది రైతులు బయటి మార్కెట్‌లో విక్రయిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే ప్రభుత్వ, బయటి మార్కెట్‌లో ఆశించిన మేర మద్దతు ధరలు లభించకపోవడంతో ధాన్యం నిల్వకే అన్నదాతలు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం.

గతేడాది 277 కేంద్రాలు ఏర్పాటు చేయగా.. ఈ ఏడాది 330 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు 17,266 మంది రైతుల నుంచి 2,24,189 మెట్రిక్ టన్నుల మేర ధాన్యం సేకరించినట్లు అధికారులు చెబుతున్నారు. వారికి రూ.300 కోట్ల మేర చెల్లింపులు జరిగాయని అధికారులు చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో ఇంకా

83 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

పూర్తిస్థాయిలో అందలేదన్న ఆరోపణలున్నాయి. ఇంకా రూ.50 కోట్ల మేర రైతులకు అందాల్సిన మొత్తం పెండింగ్‌లో ఉంది. గత డిసెంబర్ 8 నాటికి 21 పీపీసీ కేంద్రాల ద్వారా 4,820 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 2,24,189 వేల మెట్రిక్ టన్నులు సేకరించారు. ఇప్పటికే ధాన్యం కొనుగోళ్ల శాతం ఇలా ఉందంటే.. ఇక పూర్తి స్థాయిలో కోతలు ముగిసినా ప్రభుత్వ కేంద్రాలకు వచ్చే సూచనలు మాత్రం కనిపించడం లేదన్నది స్పష్టంగా కనిపిస్తోంది.

జన్మభూమిలో ఇంటర్ విద్యార్థులు పాల్గొనాలి

ఆర్ఐవో సి.శివసత్యనారాయణరెడ్డి

మధురానగర్(విజయవాడ సెంట్రల్): మంగళవారం నుంచి 11వ తేదీ వరకు జరిగే 'జన్మభూమి–మన ఊరు' కార్యక్రమంలో ఇంటర్ విద్యార్థులు తప్పనిసరిగా పాల్గొనాలని ఆర్ఐవో సీ శివ సత్యనారాయణరెడ్డి జిల్లాలోని కళాశాల ప్రిన్సిపల్స్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఇంటర్ బోర్డు సెక్రటరీ జీ ఉదయలక్ష్మి ఉత్తర్వుల మేరకు తాము ఆదేశాలు జారీ చేశామన్నారు. కళాశాల సీనియర్ అధ్యాపకుని పర్యవేక్షణలో ఇంటర్ విద్యార్థులు గ్రామసభలలో పాల్గొని ప్రభుత్వ సేవలు, విద్య గురించి తెలియజేయాలన్నారు. 5వ తేదీన గ్రామసభలలో ప్రత్యేకంగా విద్య గురించి వ్యాసాలు, వక్తృత్వం తదితర విభాగాలలో పోటీలు నిర్వహించాలన్నారు. విద్యార్థులు చేసే కార్యక్రమాలను ఫొటోలు తీసి ఏరోజుకారోజు ఆర్ఐవో కార్యాలయానికి పంపాలన్నారు. 11వ తేదీన జరిగే ముగింపు కార్యక్రమంలో పోటీలలో విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేస్తామని చెప్పారు. జిల్లాలోని ప్రిన్సిపల్‌లు ఈ విషయాలను గమనించి ప్రతిరోజూ తమకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

ఉద్యోగ నియామకాల్లో జిల్లా ప్రథమం

పోస్టర్ విడుదల చేసిన కలెక్టర్


పోస్టర్‌ను విడుదల చేస్తున్న కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, డీఆర్‌డీఏ పీడీ చంద్రశేఖరరాజు, డివిజినల్ పీఆర్వో ఎస్‌ఏ మోహనరావు

విజయవాడ: జిల్లాలో 4,800 మందికి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ వెలుగు ద్వారా ఉద్యోగ నియామకాలు కల్పించి 98 శాతంతో రాష్ట్రంలోనే కృష్ణా జిల్లా మొదటి స్థానంలో ఉందని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం చెప్పారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ –వెలుగు ద్వారా అమలు చేస్తున్న దీనదయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కాలుష్య యోజన పథకంలో భాగంగా గ్రామీణ నిరుద్యోగ యువతకు అమలు జరుగుతున్న శిక్షణా కేంద్రాలు కల్పిస్తున్న ఉద్యోగాల కల్పనపై అవగాహన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ 2016–17 ఆర్థిక సంవత్సరంలో 5వేల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన లక్ష్యానికి గాను 4,800 మందికి పైగా ఉద్యోగాలు కల్పించి జిల్లా 98శాతంతో రాష్ట్రంలోనే అగ్రగామిగా ఉందన్నారు. జిల్లాలో గ్రామీణ నిరుద్యోగ యువతకు రెండు రకాలుగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగా నైపుణ్యం కలిగిన నిరుద్యోగ యువతకు నేరుగా ఉద్యోగాలు కల్పించడం, నైపుణ్యం లేని వారికి ఉచిత భోజన వసతులతో శిక్షణ, ఉద్యోగ నియామకాలు కల్పిస్తున్నామన్నారు. నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. కలెక్టర్ తన చాంబర్‌లో కేక్‌ను కట్‌చేసి వేడుకలు ప్రారంభించారు.

2017-18 ఆర్థిక సంవత్సరంలో 5వేల మందికి ఉద్యోగ కల్పన

2017–18 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 15 ప్రాజెక్టులలో ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీల ద్వారా 10వ తరగతి నుంచి పోస్టు గ్రాడ్యుయేషన్, సాంకేతిక విద్యార్హతలతో 3వేల మందికి, జాబ్‌మేళాల ద్వారా 2వేల మందికి ఉపాధి కల్పించే లక్ష్యంగా నిర్ణయించుకున్నామని కలెక్టర్ తెలిపారు. జాయింట్ కలెక్టర్ విజయకృష్ణన్, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ డి.చంద్రశేఖరరాజు, జెడీఎం బి.శ్రీనివాస్, శిక్షణా కేంద్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీలో నూతన క్యాంటీన్ ప్రారంభం


ఫలహారశాలను ప్రారంభిస్తున్న వర్సిటీ వైస్ చాన్సలర్

విజయవాడ (హెల్త్ యూనివర్సిటీ): డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీలో ఆధునికీకరించిన క్యాంటీన్(ఫలహారశాల), కిచెన్‌ను వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ సీవీ రావు సోమవారం ప్రారంభించారు. ఈ క్యాంటీన్‌కు 'అన్నపూర్ణ ఫలహార శాల'గా నామకరణం చేశారు. నూతన సంవత్సరం కావడంతో వైస్ చాన్సలర్ డాక్టర్ సీవీ రావు న్యూ ఇయర్ కేక్‌ను కట్ చేశారు. ఇరు తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ పనులపై వచ్చే విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు, యూనివర్సిటీ సిబ్బందికి అన్నపూర్ణ ఫలహారశాల అందుబాటులో ఉంటుందని వీసీ తెలిపారు. ప్రారంభోత్సవం కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఎస్.అప్పలనాయుడు, వర్సిటీ ఇంజినీర్ కేఎల్‌ఆర్‌కే ప్రసాద్, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ డి.విజయకుమార్, జాయింట్ రిజిస్ట్రార్లు జి.అనూరాధ, పీఎస్ రమాదేవి, వీవీ సుబ్బారావు తదితర అధికారులు, వర్సిటీ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం


ప్రమాణం చేస్తున్న ది కృష్ణా డిస్ట్రిక్ లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన పాలకవర్గం

పటమట(విజయవాడ): ది కృష్ణా డిస్ట్రిక్ లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన పాలకవర్గం సోమవారం ప్రమాణస్వీకారం చేసింది. బెంజసర్కిల్ వద్ద ఉన్న అసోసియేషన్ హాలులో జరిగిన ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులంతా ప్రమాణ స్వీకారం చేశారు. జనవరి 01, 2018 నుంచి 2020 డిసెంబర్ 31వ తేదీ వరకు వీరంతా బాధ్యతలు నిర్వహిస్తారు. నూతన కమిటీ అధ్యక్షుడు కోనేరు వెంకట రామారావు మాట్లాడుతూ రవాణారంగం పలు సవాళ్లను ఎదుర్కొంటుందని, ఏఐఎంటీసీతో సంప్రదింపులు జరుపుతూ సమస్యల పరిష్కారానికి తాము శాయశక్తులా కృషిచేస్తామని చెప్పారు. కార్యక్రమంలో అసోసియేషన్ నూతన ఉపాధ్యక్షులు ఆళ్ల శ్రీమన్నారాయణ, గాజుల బాల గంగాధర్ తిలక్, ప్రధానకార్యదర్శి అడుసుమిల్లి సదాశివరావు, కార్యదర్శులు కుర్రా సాయిరామ్, షేక్ బాషా, కోశాధికారి గుళ్లపల్లి రామ్మోహన్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల ప్రధాన అధికారి పాలడుగు వెంకటేశ్వరరావు కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.

జిల్లా స్థాయి ఓపెన్ చెస్ టోర్నీ విజేతలు


విజేతలతో పాఠశాల ప్రిన్సిపాల్ వాణి తదితరులు

విజయవాడ స్పోర్ట్స్: జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గొల్లపూడి ఎన్ఆర్ఐ ఇండియన్ స్ప్రింగ్స్ స్కూల్‌లో ఆదివారం జిల్లా స్థాయి చెస్ టోర్నీ నిర్వహించారు. మొత్తం 105 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఓపెన్ కేటగిరీలో టి.వెంకటసాయితేజ, ఎస్కే గఫర్, ఎస్ఎం ఫణికుమార్ వరుసగా మొదటి మూడు స్థానాల్లో నిలువగా, దామోదర్, టి.మనోజ్, ఎ.పద్మజ, ఎస్వీ రామ్‌తేజ, ఎ.శ్రావణ్, డి వరలక్ష్మి, ఎస్ఎన్‌వీ జయలక్ష్మి కన్సోలేషన్ బహుమతులు గెలుచుకున్నారు. జూనియర్ విభాగంలో సీహెచ్ అభినవ్, టీ.పూజ, భువనసూర్య వరుసగా మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. రుద్వి, ఎ.దావన్ తరువాతి స్థానాలు పొందారు. సీనియర్ విభాగంలో డీఎల్‌కే శంకరీ, పి.బృందగీతిక, టి.మోహిత్, ఆర్.కృష్ణ, ఎన్.హర్ష వరుసగా మొదటి ఐదు స్థానాలు పొందారు. టోర్నీ అనంతరం జరిగిన కార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి డి.శ్రీహరి, స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ ఎస్.వాణి, నెక్సాన్ పెయింట్స్ జోనల్ మేనేజర్ డి.శ్రీధర్, ఎస్ఆర్ఆర్ చెస్ అకాడమీ డైరెక్టర్ డి.వరలక్ష్మి, బచ్చు మురళీ తదితరులు పాల్గొన్నారు.

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం
సాక్షి
కృష్ణాజిల్లా | మంగళవారం | జనవరి | 2 | 2018
Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to vidya@sakshi.com

Why is the right kidney lower than..



P. Neelakantaiah
School Assistant, ZPHS, Kammakandriga, Chittoor.

Excretion - The wastage disposing system

Chemical reactions occur in the cells of living organisms all the time to carry out the life process. The sum of these reactions is called 'Metabolism'. Metabolism produces useful products as well as toxic by-products. These toxic substances have to be removed as they are harmful if allowed to accumulate. The removal of metabolic waste products from the body of an organism is known as 'Excretion'.

The major excretion products are CO_2, excess water and Nitrogen compounds like ammonia, urea, uric acid etc.

Keywords

Afferent arteriole: After entering the kidney, the renal artery divides and enters into each nephron as afferent arteriole and forms glomerulus.

Anticoagulant: The biochemical substance which prevents blood clotting is called 'anticoagulant'.

Alkaloid: These are nitrogenous by products and poisonous biochemicals stored in different parts of the plants.

Creatinine: This is one of the organic substances present in the urine along with other substances.

Calyces: In the medulla of kidney there are inverted pyramids. The broad end of each pyramid is branched. It appears like sepals of a flower and is called 'calyces'.

Dialyser: The apparatus through which blood is purified undercontrolled conditions. This is used for the patients who suffer from kidney damage.

Efferent arteriole: The arteriole of renal artery which is coming out of glomerulus is called 'efferent arteriole'.

Haemodialysis: The process of purifying the blood of a person with damaged kidneys by a dialysis machine is called 'haemodialysis'.

Micturition: Elimination or excretion of urine from urinary bladder is called 'micturition'. This is due to action of sphincter muscles in the bladder.

Podocyte cells: A single layer of squamous epithelial cells lining the glomerulus in Bowman's capsule.

Urochrome: The coloured pigment which gives amber colour to the urine.

Dializing fluid: The fluid present in the dialyzer apparatus of dialysis process. Nitrogenous wastes are absent in dialyzing fluids. So it can help to remove nitrogenous wastes from the blood easily there by purifying the blood.

Hilus: The concaved structure or a fissure present in the inner side of the kidney is know as Hilus. It is the point for the entry of a renal artery and exit of renal vein and ureter.

Hypertonic urine: The primary urine from which 75% of water content is removed in the PCT is called 'hypertonic urine'. In the presence of vasopressin the reabsorption of water takes place.

Metabolic activities: Anabolic and Catabolic activities are collectively called as metabolic activities.

Malpighian body: It is the main part of nephron. It comprises of Bowman's capsule and Glomerulus.

Primary urine: Filtrate from the glomerulus is called 'primary urine' which is almost equal to blood in chemical composition except the presence of blood cells.

Renal vein: It carries deoxygenated blood.

Tubular reabsorption: The peritubular capillaries around PCT reabsord the useful components of primary urine such as Glucose, Amino acids, Vitamin C, Potassium, Calcium, Sodium chlorides and 75% of water.

Urinary bladder: It is a median, pear shaped and distensible sac present in the pelvic part of the abdomen, It stores 300-800 ml of urine temporarily.

Vasopressin: It is the hormone (hormone secreted by pituitary). It is secreted only when concentrated urine is to be passed out.

Important Questions&Answers

1. Why is the right kidney lower than the left kidney?

A. The right kidney is lower than the left kidney due to the presence of the largest digestive gland liver on the right side.

2. Write the excretory organs for the following animals.

a) Annelida *b) Echinodermata*
c) Protozoa *d) Arthropoda*

A. a) Annelida-Nephridia
b) Echinodermata-Water vascular system.
c) Protozoa-Simple diffusion
d) Arthropoda - Green glands, Malphighian tubules

3. Distinguish between primary and secondary metabolites.

Primary metabolites

i) The bio-chemical substances which are required for normal growth and development are called 'primary metabolites'.
ii) Carbohydrates, fats and proteins are the example of primary metabolites.

Secondary metabolites

i) The biochemical substances which are not required for growth and development are called 'secondary metabolites'.
ii) Alkaloids, tannins, resins, gums, latex



etc., are the examples of secondary metabolites.

4. Name different excretory organs in human body and excretory material generated by them.

A. Excretory organs in human body and excretory materials generated by them are:


Excretory organs	Excretory material, generated
Kidneys	Urine
Skin	Sweat
Lungs	CO_2 and water
Liver	Bile pigments (Bilirubin and Biliverdin)
Intestine	Excess salts of calcium, magnesium and iron
Mouth	Small amount of nitrogenous wastes through saliva
Eyes	Small amounts of nitrogenous wastes

5. In winter season excessive repeated urination occurs. Why does it happen?

A. i) In winter season the muscles contract to cope up with cold.
ii) As a result the body produces more that heat to regulated the body temperature.
iii) That means the rate of metabolic activities increases and more urine is produced.
iv) Due to cool atmosphere, the sweat production is also reduced.
v) Therefore as it is the only way to excrete excess water salt in winter season excessive repeated urination occurs.

6. Observe the diagram and describe the process of dialysis.

A. i) Dialysis machine is used to filter the blood of a person when both kidneys are damaged. The process is called 'haemodialysis'.
ii) In this process blood is taken out from the main artery, mixed with an anticoagulant, such as heparin, and then pumped into the apparatus called dialyzer.



iii) In this apparatus blood flows through channels or tubes.
iv) These tubes are embedded in the dialyzing fluid.
v) The membrane separates the blood flowing inside the tube and dialyzing, which has the same composition as that of plasma, except the nitrogenous wastes.
vi) As nitrogenous wastes are absent in dialyzing fluids, these substances from the blood move out freely, there by cleaning the blood of its wastes.
vii) This process is called 'dialysis'.

7. Analyse the following information and answer the questions.

Alkaloids	Part of plant	Uses
Quinine	Bark	Anti malarial drug
Nicotine	Leaves	Insecticide
Morphine	Fruits	Pain killer, sedative
Caffeine	Seeds	Central Nervous System stimulant
Pyrethroids	Flowers	Insecticides
Scopolamine	Fruits, flowers	Sedative

i) *Which parts of the plants are used as alkaloids?*

A. Bark, leaves, flowers, seeds, stem etc.

ii) *What are the alkaloids which are used to control the diseases that occur in plants?*

A. Nicotine and Pyrethroids.

iii) *Name the parts of the plant from which we get alkaloids used as sedative*

A. Fruits and flowers

iv) *Name the alkaloid which is used to prevent malaria.*

A. Quinine

‘కలిమిగల లోభికన్నను విలసితముగ పేద మేలు..’



డాక్టర్ పి.వి.సుబ్బారావు
సబ్జెక్టు నిపుణులు

ఏపీ టెట్ తెలుగు ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. ‘స్వాతంత్ర్యపు జెండా’ గేయ రచయిత ఎవరు?
   1) వేదుల సత్యనారాయణ శాస్త్రి
   2) దేవులపల్లి కృష్ణశాస్త్రి
   3) శంకరంబాడి సుందరాచార్య
   4) గరిమెళ్ల సత్యనారాయణ
2. కింది వాటిలో దేవులపల్లి కృష్ణశాస్త్రి రచన కానిది ఏది?
   1) కృష్ణపక్షం 2) ఊర్వశి
   3) ప్రవాసం 4) రుద్రవీణ
3. ‘జారిన గుండె’ పాఠ్యభాగ రచయిత?
   1) మధురాంతకం నరేంద్ర
   2) మధురాంతకం రాజారాం
   3) శాంతి నారాయణ
   4) మధురాంతకం మహేంద్ర
4. ‘జారిన గుండె’ పాఠ్యభాగం ఏ జిల్లా మాండలికంలో ఉంది?
   1) నెల్లూరు 2) కడప
   3) చిత్తూరు 4) గుంటూరు
5. సుమతి శతకకర్త ఎవరు?
   1) సోమన 2) బద్దెన
   3) మారన 4) మంచెన
6. సుమతి శతక పద్యాలు ఏ ఛందస్సులో ఉన్నాయి?
   1) తేటగీతి 2) ఆటవెలది
   3) చంపకమాల 4) కందం
7. ‘ఒరులేయని యొనరించిన
   నరవర! యప్రియము తనమనంబునకగు తా
   నొరులకు నవిసేయకునికి
   పరాయణము పరమధర్మ పథంబులకెల్లన్’
   ఈ నీతిపద్యం రచయిత ఎవరు?
   1) బద్దెన 2) తిక్కన
   3) వేమన 4) ఎర్రన
8. ‘మ్రోగిన గంటలు’ పాఠ్యభాగ రచయిత?
   1) గురజాడ 2) కృష్ణశాస్త్రి
   3) కరుణశ్రీ 4) స్ఫూర్తిశ్రీ
9. కరుణశ్రీ అసలు పేరు?
   1) జంధ్యాల శంకరశాస్త్రి
   2) జంధ్యాల జయకృష్ణశాస్త్రి
   3) జంధ్యాల రామశాస్త్రి
   4) జంధ్యాల పాపయ్యశాస్త్రి
10. ఆరుద్ర అసలు పేరు?
    1) భాగవతుల శంకరశాస్త్రి
    2) భాగవతుల సదానంద శాస్త్రి
    3) భాగవతుల సదాశివశంకర శాస్త్రి
    4) భాగవతుల పూర్ణానంద శాస్త్రి
11. ఆరుద్ర రచించిన త్వమేవాహం, కూనలమ్మ పదాలు వరుసగా ఏయే ప్రక్రియలకు చెందినవి?
    1) పద్యకావ్యం, గేయకావ్యం
    2) గేయకావ్యం, పద కవిత్వం
    3) గేయకావ్యం, వచన కవిత
    4) వచన కావ్యం, పద్య కవిత
12. ఆరుద్రకు ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రదానం చేసిన బిరుదు?
    1) డాక్టరేట్ 2) డి. లిట్.
    3) కళాప్రపూర్ణ 4) సర్వ కళావిశారద
13. ‘కుసుమోపదేశం’ పాఠ్యభాగ రచయిత?
    1) దాశరథి కృష్ణమాచార్యులు
    2) వానమామలై వరదాచార్యులు
    3) కాళోజీ నారాయణ రావు
    4) కరుణశ్రీ
14. కింది వాటిలో వానమామలై వరదాచార్యుల బిరుదు ఏది?
    1) అభినవ పోతన 2) అభినవ కాళిదాసు
    3) మధురకవి 4) పైవన్నీ
15. వానమామలై వరదాచార్యుల రచనలు ‘పోతన చరిత్రం’ ‘రైతుబిడ్డ’ వరుసగా ఏయే ప్రక్రియలకు చెందినవి?
    1) పద్యకావ్యం, బుర్రకథ
    2) గేయకావ్యం, పద్యకావ్యం
    3) వచన కావ్యం, బుర్రకథ
    4) పద్యకావ్యం, హరికథ
16. ‘గువ్వల చెన్న శతకం’ పద్యాలు ఏ ఛందస్సులో ఉన్నాయి?
    1) తేటగీతి 2) ఆటవెలది
    3) ఉత్పలమాల 4) కందం
17. ‘సుభాషిత రత్నావళి’ శతక రచయిత?
    1) ఎలకూచి బాలసరస్వతి
    2) ఏనుగు లక్ష్మణకవి 3) చిన్నయసూరి
    4) వీరేశలింగం పంతులు
18. ‘కలిమిగల లోభికన్నను విలసితముగ పేద మేలు వితరణి యైనన్..’ అనే పద్యపాదాలు ఏ శతకం లోనివి?
    1) వేమన 2) సుమతి
    3) గువ్వల చెన్న శతకం
    4) కుమారి శతకం
19. జాషువా రచించిన ‘శిల్పి’ పాఠ్యభాగం ఖండకావ్యంలోని ఏ భాగం నుంచి గ్రహించారు?
    1) రెండో భాగం 2) మూడో భాగం
    3) ఐదో భాగం 4) మొదటి భాగం
20. ‘అతిథి మర్యాద’ పాఠ్యభాగ రచయిత?
    1) కరుణశ్రీ 2) ఉషశ్రీ
    3) స్మితశ్రీ 4) హితశ్రీ
21. ఉషశ్రీ పూర్తిపేరు?
    1) చామర్తి కనకయ్య
    2) పురాణపండ మల్లయ్యశాస్త్రి
    3) పురాణపండ సూర్యప్రకాశ దీక్షితులు
    4) పురాణం సుబ్రహ్మణ్య శర్మ
22. నరసింహ శతకకర్త ఎవరు?
    1) మారద వెంకయ్య
    2) శేషప్ప కవి
    3) గోగులపాటి కూర్మనాథ కవి
    4) ఉత్పల సత్యనారాయణాచార్యులు
23. నరసింహ శతకంలో పద్యాలు ఏ ఛందస్సులో ఉన్నాయి?
    1) ఉత్పలమాల 2) చంపకమాల
    3) సీసం 4) కందం
24. ‘పత్రికొకటియున్న పదివేల సైన్యమూ పత్రికొక్కటున్న మిత్రకోటి..’ అని చెప్పిన శతకకర్త?
    1) వేమన 2) బద్దెన
    3) నార్ల వెంకటేశ్వరరావు
    4) గువ్వల చెన్నడు
25. సభారంజన శతకకర్త ఎవరు?
    1) నార్ల వెంకటేశ్వరరావు
    2) ఏలూరుపాటి అనంతరామయ్య
    3) పక్కి వెంకట నరసయ్య
    4) గుండవరపు లక్ష్మీనారాయణ
26. ‘సభారంజక శతకం’ ఏ ఛందస్సులో ఉంది?
    1) తేటగీతి 2) కందం
    3) ఆటవెలది 4) చంపకమాల
27. ‘మిత్ర సాహస్రి’ శతక కర్త?
    1) మారద వెంకయ్య
    2) కంచర్ల గోపన్న
    3) నార్ల వెంకటేశ్వరరావు
    4) కొండూరి వీర రాఘవాచార్యులు
28. ‘మిత్ర సాహస్రి’ శతకం ఏ ఛందస్సులో ఉంది?
    1) కందం 2) ఉత్పలమాల
    3) ఆటవెలది 4) సీసం
29. ‘చదువు జీర్ణమైన స్వాంతంబు పండును తిండి జీర్ణమైన నిండు బలము..’ ఈ పాదాలు ఏ శతకం లోనివి?
    1) భాస్కర శతకం 2) వెంకటేశ శతకం
    3) సభారంజన శతకం
    4) మిత్ర సాహస్రి శతకం
30. నండూరి సుబ్బారావు రచించిన ‘హద్దులు-హద్దులు’ పాఠ్యభాగం ఏ ప్రక్రియకు చెందింది?
    1) కథానిక 2) నాటిక
    3) నాటకం 4) గల్పిక
31. శ్రీశ్రీ ‘ప్రతిజ్ఞ’ ఖండికను ఏ గ్రంథం నుంచి గ్రహించారు?
    1) ఖడ్గసృష్టి 2) మరో ప్రస్థానం
    3) మహా ప్రస్థానం 4) సిప్రాలి
32. మార్క్సిస్టు ప్రణాళిక ఆధారంగా శ్రీశ్రీ రచించిన గేయం ఏది?
    1) జయభేరి 2) ప్రతిజ్ఞ
    3) నవ కవిత 4) దేశ చరిత్రలు
33. ‘మానవుడే నా సంగీతం- మనుష్యుడే నా సంగీతం’ అని పలికిన ఆధునిక కవి?
    1) దాశరథి 2) సినారె
    3) శ్రీశ్రీ 4) ఆరుద్ర
34. శ్రీశ్రీ ‘చైతన్య స్రవంతి పద్ధతి’ని ఏ రచనలో ప్రవేశపెట్టాడు?
    1) రేడియో నాటికలు
    2) కార్టూన్ కవితలు 3) సిప్రాలి
    4) చరమరాత్రి కథలు
35. ‘గులాబీ అత్తరు’ కథానిక రచయిత ఎవరు?
    1) శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి
    2) వేలూరి శివరామశాస్త్రి
    3) మాడపాటి హనుమంతరావు
    4) మునిమాణిక్యం నరసింహారావు
36. ‘ప్రకృతి ఒడిలో’ పాఠ్యభాగ రచయిత?
    1) ఎ.బి.కె. ప్రసాద్
    2) నార్ల వెంకటేశ్వరరావు
    3) కొడవటిగంటి కుటుంబరావు
    4) నండూరి రామ్మోహనరావు
37. ‘సందేశం’ పాఠ్యభాగ రచయిత ఎవరు?
    1) దాశరథి 2) బోయి భీమన్న
    3) జాషువా 4) ఎస్.టి. జ్ఞానానంద కవి
38. ‘కూలీ నుంచి కళాప్రపూర్ణ వరకు’ అనే స్వీయ చరిత్ర ఎవరిది?
    1) బోయి భీమన్న
    2) తుమ్మల సీతారామమూర్తి
    3) ఎస్.టి. జ్ఞానానంద కవి
    4) జాషువా
39. కింది వాటిలో జ్ఞానానంద కవి రచన కానిది?
    1) దీనబంధు శతకం 2) ఆమ్రపాలి
    3) పాంచజన్యం 4) క్రీస్తు చరిత్ర
40. ‘ఎందుకు పారేస్తా నాన్నా!’ పాఠ్యభాగ రచయిత ఎవరు?
    1) కాళీపట్నం రామారావు
    2) చాగంటి సోమయాజులు
    3) అట్టాడ అప్పలనాయుడు
    4) మునిమాణిక్యం నరసింహారావు
41. చాగంటి సోమయాజులు కథల్లో సామాజిక చిత్రీకరణ ఉన్న కథ ఏది?
    1) కుంకుడాకు 2) ఎంపు
    3) భల్లూక స్వప్నం 4) పైవన్నీ
42. ‘కళింగ కథానికలు’ సంపాదకులు ఎవరు?
    1) కాళీపట్నం రామారావు
    2) చాగంటి సోమయాజులు
    3) అట్టాడ అప్పలనాయుడు
    4) గెంటాడ గౌరినాయుడు
43. ‘ప్రకటన’ పాఠ్యభాగాన్ని తిలక్ రచించిన ఏ గ్రంథం నుంచి గ్రహించారు?
    1) గోరువంకలు 2) తిలక్ కథలు
    3) అమృతం కురిసిన రాత్రి
    4) తిలక్ నాటికలు
44. తిలక్ రచనలు ‘అమృతం కురిసిన రాత్రి’ ‘సుశీల పెళ్లి’ వరుసగా ఏ ప్రక్రియలకు చెందినవి?
    1) పద్యకావ్యం, కథానిక
    2) వచన కవిత్వం, నాటిక
    3) గేయకావ్యం, కథానిక
    4) ఖండకావ్యం, నాటకం
45. తిలక్ ‘అమృతం కురిసిన రాత్రి’ కవితా సంపుటికి లభించిన సాహితీ పురస్కారం?
    1) మూర్తిదేవీ పురస్కారం
    2) కబీర్ సమ్మాన్ పురస్కారం
    3) కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం
    4) జ్ఞానపీఠ్ పురస్కారం
46. ‘ఆలోచనం’ పాఠ్యభాగం దాశరథి రచించిన ఏ గ్రంథం లోనిది?
    1) ఆలోచనాలోచనం 2) అగ్నిధార
    3) మహాంధ్రోదయం 4) రుద్రవీణ
47. దాశరథి రచించిన ఏ గ్రంథానికి ‘కేంద్ర సాహిత్య అకాడమీ’ పురస్కారం లభించింది?
    1) కవితా పుష్పకం 2) రుద్రవీణ
    3) తిమిరంతో సమరం 4) పునర్నవం
48. ఆంధ్రప్రదేశ్ చివరి ఆస్థాన కవి ఎవరు?
    1) విశ్వనాథ సత్యనారాయణ
    2) చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి
    3) శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి
    4) దాశరథి
49. ‘కరపత్రం’ పాఠ్యభాగ మూల రచయిత?
    1) ఆచార్య జి. నాగయ్య
    2) ఆచార్య గల్లా చలపతి
    3) ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి
    4) ఆచార్య రాచపాలెం చంద్రశేఖర రెడ్డి
50. తిక్కన ‘నిర్వచనోత్తర రామాయణం’ ఏ కోవకు చెందిన కావ్యం?
    1) చంపూ కావ్యం 2) గద్య కావ్యం
    3) ద్విపద కావ్యం 4) పద్య కావ్యం
51. సర్వేశ్వర శతకకర్త ఎవరు?
    1) పాల్కురికి సోమనాథుడు
    2) యథావాక్కుల అన్నమయ్య
    3) కరుణశ్రీ 4) మారద వెంకయ్య
52. ‘రంగదరాతిభంగ, ఖగరాజతురంగ విపత్పరం పరోత్తుంగ’ అనే పద్య పాదం ఏ శతకం లోనిది?
    1) భాస్కర శతకం 2) శ్రీభర్గ శతకం
    3) దాశరథి శతకం 4) రాజశేఖర శతకం
53. ‘రామదాసు’గా పేరొందిన శతకకర్త?
    1) మారద వెంకయ్య
    2) యథావాక్కుల అన్నమయ్య
    3) తాళ్లపాక పెద తిరుమలాచార్యులు
    4) కంచర్ల గోపన్న
54. రాజశేఖర శతకకర్త ఎవరు?
    1) బమ్మెర పోతన 2) ధూర్జటి
    3) సత్యవోలు సుందర కవి
    4) అయ్యలరాజు రామభద్రుడు
55. శ్రీభర్గ శతకకర్త ఎవరు?
    1) కూచిమంచి తిమ్మకవి
    2) పోతన 3) పాల్కురికి సోమన
    4) ధూర్జటి
56. ‘గాజుం బూస యనర్ఘ రత్నమగునా? కాకంబు రాయంచ యౌనా?’ అనే పద్యపాదం ఏ శతకం లోనిది?
    1) సుమతి శతకం 2) రాజశేఖర శతకం
    3) శ్రీభర్గ శతకం 4) సర్వేశ్వర శతకం
57. ‘ఆడిన మాట’ పాఠ్యభాగం ఏ గ్రంథం లోనిది?
    1) హరిశ్చంద్రోపాఖ్యానం
    2) భోజరాజీయం 3) శివతాండవం
    4) ఆంధ్రావళి
58. అనంతామాత్యుడు రచించిన ‘భోజరాజీయం’ ‘రసార్ణవం’ వరుసగా ఏయే ప్రక్రియలకు చెందిన గ్రంథాలు?
    1) కథాకావ్యం, ఛందోగ్రంథం
    2) నీతిశాస్త్ర గ్రంథం, అలంకార శాస్త్ర గ్రంథం
    3) కథాకావ్యం, అలంకార శాస్త్ర గ్రంథం
    4) గేయకావ్యం, ఛందోగ్రంథం
59. ‘స్వభాష’ పాఠ్యభాగాన్ని పానుగంటి రచించిన ఏ గ్రంథం నుంచి గ్రహించారు?
    1) సాక్షి వ్యాసాలు - రెండో సంపుటి
    2) సాక్షి వ్యాసాలు - మూడో సంపుటి
    3) సాక్షి వ్యాసాలు - మొదటి సంపుటి
    4) సాక్షి వ్యాసాలు - నాలుగో సంపుటి
60. పానుగంటి రచించిన ‘సారంగ ధర’, ‘సాక్షి’ వరుసగా ఏయే ప్రక్రియలకు చెందినవి?
    1) పద్యకావ్యం, వ్యాస సంపుటి
    2) చారిత్రక నాటకం, అధిక్షేప వ్యాస సంపుటి
    3) పౌరాణిక నాటకం, గేయ కావ్యం
    4) సాంఘిక నాటకం, విమర్శ వ్యాస సంపుటి

సమాధానాలు

1) 2	2) 4	3) 2	4) 3	5) 2
6) 4	7) 2	8) 3	9) 4	10) 3
11) 2	12) 3	13) 2	14) 4	15) 1
16) 4	17) 2	18) 3	19) 4	20) 2
21) 3	22) 2	23) 3	24) 3	25) 2
26) 3	27) 4	28) 3	29) 4	30) 2
31) 3	32) 2	33) 3	34) 4	35) 1
36) 3	37) 4	38) 3	39) 4	40) 2
41) 4	42) 2	43) 3	44) 2	45) 3
46) 2	47) 3	48) 4	49) 2	50) 4
51) 2	52) 3	53) 4	54) 3	55) 1
56) 3	57) 2	58) 3	59) 2	60) 2

ప్రవేశాలు

కామన్ లా అడ్మిషన్ టెస్ట్ - 2018

దేశంలోని ప్రముఖ న్యాయ విశ్వ విద్యాలయాల్లో ప్రవేశాలకు నిర్వహించే ‘క్లాట్ - 2018’ (కామన్ లా అడ్మిషన్ టెస్ట్)కు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

వివరాలు..

- **అండర్ గ్రాడ్యుయేట్ కోర్సు**
  అర్హత: ఇంటర్ లేదా తత్సమానం ఉత్తీర్ణత.
  కోర్సు వ్యవధి: ఐదేళ్లు.
- **పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సు**
  అర్హత: ఎల్.ఎల్.బి. లేదా తత్సమానం ఉత్తీర్ణత.
  కోర్సు వ్యవధి: ఏడాది
- **ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేది:** మార్చి 31.
- **పరీక్ష తేది:** మే 13.

పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడొచ్చు.
వెబ్‌సైట్: www.clat.ac.in

తపాలా బీమాతో భరోసా



మంగళగిరి హెడ్ పోస్టాఫీసు, (ఇన్‌సెట్‌లో) హెడ్ పోస్ట్ మాస్టర్ కుకునూరు లోకనాథం

తాడేపల్లి రూరల్: గ్రామీణుల కోసం భారతీయ తపాలా శాఖ అనేక కొత్త బీమా పథకాలను అమలు చేస్తోంది. సరైన ప్రచారం, అవగాహన లేకపోవడంతో చాలా మంది సద్వినియోగం చేసుకోలేక పోతున్నారు. ఈ నేపథ్యంలో తపాలాశాఖ నూతనంగా ప్రవేశపెట్టిన పథకాలు, వాటి ఉపయోగాలపై ప్రచారం నిర్వహించేందుకు మంగళగిరి హెడ్ పోస్టాఫీస్ అధికారి కుకునూరు లోకనాథం నడుం బిగించారు. గ్రామాల్లోకి వెళ్లి ప్రచారం చేస్తున్నారు. పథకాల వివరాలు ఆయన మాటల్లో..

ప్రయో జనం

సువిధ

తక్కువ ప్రీమియంతో ఈ పథకంలో చేరి ఆపై ప్రీమియం ఎంతైనా పెంచుకునే వెసులుబాటు సువిధ బీమా పథకంలో ఉంది. ఈ పథకానికి 19 సంవత్సరాల నుంచి 55 ఏళ్ల మధ్య గల స్త్రీ, పురుషులు అర్హులు. ఇందులోనూ బీమా మొత్తం కనిష్టంగా రూ.10వేలు, గరిష్టంగా రూ.5లక్షల వరకు చేసుకునే అవకాశం ఉంది. ఐదేళ్ల తర్వాత చెల్లించిన ప్రీమియంపై రుణం లభిస్తుంది.

సురక్ష

ఈ పథకం 19 నుంచి 55 ఏళ్ల స్త్రీ, పురుషులకు వర్తిస్తుంది. కనిష్టంగా రూ.10వేల నుంచి గరిష్టంగా రూ.5 లక్షల వరకు బీమా చేసుకోవచ్చు. వయసును బట్ట ప్రీమియం ఉంటుంది. లబ్ధిదారులు మరణిస్తే పూర్తి బీమా మొత్తాన్ని నామినీకి చెల్లిస్తారు. బీమా ప్రీమియంపై రుణ సదుపాయం ఉంటుంది. ఈ పథకం దరఖాస్తులు పోస్టాఫీసుల్లో ఉచితంగా లభిస్తాయి. దరఖాస్తుతో పాటు బీమా చేయించుకునే వ్యక్తి వయసు ధ్రువీకరణ పత్రం, ఆధార్, రేషన్ కార్డుల జిరాక్స్‌లు, పాస్‌పోర్టు ఫొటోలు తప్పనిసరిగా జతపరచాల్సి ఉంటుంది. వీటితోపాటు సుకన్య సమృద్ధి యోజన, అటల్ పెన్షన్ యోజన, ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన వంటి అనేక ఇతర పథకాలు అమలులో ఉన్నాయి. ఆయా పథకాల గురించి పోస్టాఫీసుల్లో సమగ్ర వివరాలు అందిస్తారు.

చిల్డ్రన్స్

ఇది పిల్లలకు వర్తించే బీమా పథకం. ఐదేళ్ల నుంచి 20 ఏళ్ల లోపు వయసు కలిగిన పిల్లలకు రూ.10వేల నుంచి రూ.5లక్షల వరకు పాలసీ చేసుకోవచ్చు. రూ.లక్ష బీమా చేయించుకుంటే నెలకు ప్రీమియం రూ.965 నుంచి రూ.1015 వరకు చెల్లించాల్సి ఉంటుంది. బీమా చెల్లించే తల్లి లేదా తండ్రి మరణిస్తే అప్పటి నుంచి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. గడువు ముగిసిన తర్వాత బీమా మెచ్యూరిటీ మొత్తాన్ని పిల్లలకు చెల్లిస్తారు.

గ్రామప్రియ

మనీ బ్యాక్ పాలసీని పోలిన ఈ బీమాను 19 నుంచి 45 ఏళ్ల వయసు కలిగిన వారు చేసుకోవచ్చు. రూ.లక్ష బీమా చేయిస్తే రూ.965 నుంచి రూ.1015 వరకు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. పాలసీ చేసిన నాలుగేళ్లకు 10 శాతం, ఏడేళ్లకు 20శాతం బీమా సొమ్ము లబ్ధిదారునికి చేరుతుంది.

సుమంగళ్

ఇది పూర్తిగా మనీ బ్యాక్ పాలసీ. 15 నుంచి 20 ఏళ్ల కాలపరిమితి తర్వాత 20 శాతం చొప్పున బీమా సొమ్ము అందుతుంది. చివరిగా 40 శాతం సొమ్ముతో పాటు బోనస్ అందిస్తారు. 19 నుంచి 55 ఏళ్ల మధ్య వయసున్న వారెవరైనా అర్హులు. ఐదేళ్ల తర్వాత రుణ సౌకర్యం వర్తిస్తుంది.

సంతోష్

ఈ పథకంలో చేరితే బీమా గడువు ముగిసిన వెంటనే సొమ్ము పొందవచ్చు. లబ్ధిదారుల మరణానంతరం వరకు బీమా సొమ్ము కోసం వేచి చూడాల్సిన అవసరం లేదు. బీమా ప్రారంభమైన ఐదేళ్ల తర్వాత ప్రీమియం చెల్లింపులు నిలిపే వెసులుబాటూ ఉంది. ఈ పాలసీకి కూడా 19 నుంచి 55 ఏళ్ల వయసు ఉన్నవారు అర్హులు. ప్రతి ఏటా రూ.లక్షకు రూ.5,800 బోనస్ లభిస్తుంది.

వ్యాపారంపై నిఘా

జీఎస్‌టీ ముసుగులో వ్యాపారులు తమ చేతి వాటం ప్రదర్శిస్తున్నారు. ప్రతి వస్తువుపై వస్తు సేవా పన్ను వినియోగదారుడి నుంచి వసూలు చేస్తున్నారు. బిల్లులు మాత్రం ఇవ్వకుండా కథ నడిపిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి బారీగా గండి కొడుతున్నారు. ఈ వ్యవహారంపై వాణిజ్య పన్నుల శాఖ దృష్టి సారించింది. వ్యాపార లావాదేవీలపై నిఘా పెట్టింది.



- వ్యాపారస్తుల లావాదేవీలను నిశితంగా పరిశీలిస్తున్న వాణిజ్య పన్నులశాఖ
- బిల్లులు ఇవ్వకపోతే భారీ జరిమానాలు..
- నాలుగు నెలల్లో రూ.కోటి వసూలు

సాక్షి,విజయవాడ:

లావాదేవీల్లో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడంపై వాణిజ్య పన్నుల శాఖాధికారులు దృష్టి సారించారు. గత సెప్టెంబర్ నుంచి డెకాయిట్ దాడులు నిర్వహిస్తున్నారు. బిల్లులు ఇవ్వడం లేదని అనుమానం వచ్చిన వ్యాపారి వద్దకు తమ సిబ్బందినే కస్టమర్లుగా పంపుతారు. వారు సరుకు కొనుగోలు చేసి బయటకు వచ్చిన తర్వాత వారినీ తీసుకుని వెనుక్కు వెళ్లి బిల్లు ఎందుకు ఇవ్వలేదో వ్యాపారస్తుడిని ప్రశ్నించి, అతనికి భారీగా జరిమానాలు వేస్తున్నారు. ఒక్కో వ్యాపారస్తుడు నుంచి సుమారు రూ.20 వేలు వరకు జరిమానాగా వసూలు చేస్తున్నారు. అదే సమయంలో అతను రోజూ ఎంతమందికి బిల్లులు ఇస్తున్నాడు, ఎంత వ్యాపారం చేస్తున్నాడో ఆరా తీస్తున్నారు. ఒకే సారి పెద్ద మొత్తాల్లో జరిమానా చెల్లించాల్సి రావడంతో వ్యాపారస్తులు భయపడి జీఎస్టీని వేరుగా చూపిస్తూ బిల్లులు ఇస్తున్నారు.

ఎలక్ట్రికల్, కిరాణా, హోటళ్లలో బిల్లులు నిల్..

నాలుగు నెలలుగా సుమారు 667 దాడులు నిర్వహించారు. ఇందులో అన్ని రకాల వ్యాపారాలు ఉన్నప్పటికీ, ఎక్కువగా హోటళ్ల, కిరాణా, ఎలక్ట్రికల్స్ రంగాల్లోని వ్యాపారస్తులు బిల్లులు ఇవ్వడం లేదని వాణిజ్య పన్నుల శాఖాధికారులు గుర్తించారు. వీరిపైనే ఎక్కువ దాడులు చేశారు. గత సెప్టెంబర్ నుంచి ఇప్పటి వరకు డివిజన్–1 పరిధిలో 221 దాడులు నిర్వహించి రూ.26.80 లక్షలు వసూలు చేశారు. డివిజన్–2 పరిధిలో 446 దాడులు చేసి రూ.79.44 లక్షలు వసూలు చేశారు. రాబోయే రోజుల్లో ఈ దాడులు మరింత ముమ్మరం చేయనున్నట్లు ఆ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. వ్యాపారులు ప్రభుత్వ నిబంధన ప్రకారం లావాదేవీలు నిర్వహించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్లు స్పష్టం చేస్తున్నారు.

21న 'సినీ' అవార్డుల ప్రదానం



బ్రోచర్‌ను ఆవిష్కరించిన పొత్తూరి రంగారావు, చంద్రబాబు, మోహనరావు, మురళీకృష్ణ

పాతగుంటూరు: కళాదర్బార్ అమరావతి, దాసరి కల్చరల్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు పొత్తూరి రంగారావు సాంస్కృతిక రంగంలో 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఈ నెల 21న వార్షికోత్సవాలు నిర్వహించనున్నారు. స్థానిక అరండల్‌పేటలోని సంస్థ కార్యాలయంలో సోమవారం ఆ వివరాలు ఆయన విలేకరులకు చెప్పారు. 16 మంది సినీ ప్రముఖులకు ఫిలిం అవార్డులు, నగరంలోని వివిధ రంగాలలోని ప్రముఖులు 16 మందికి కళాజ్యోతి పురస్కారాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఫిలిం అవార్డులు ప్రముఖ సినీ నటులు రాజేంద్రప్రసాద్, రాధిక, సుమన్, ప్రభ, ఆర్.నారాయణమూర్తి, రోజారమణి, శివాజీరాజా, మధుమణి, సన, గీతాసింగ్, రాధా ప్రశాంతి, గాయకులు దివి మోహనకృష్ణ, రేవంత్, కల్పన, విజయలక్ష్మి, మిమిక్రీ కళాకారుడు శివారెడ్డి, కళాజ్యోతి పురస్కారాలను ఎమ్మెల్యేలు కొమ్మాలపాటి శ్రీధర్, జి.వి.ఆంజనేయులు, ప్రముఖులు మాదాల సుధాకర్, ఎ.మాణిక్యవేలు, కోవెలమూడి రవీంద్ర, మట్టుపల్లి శివప్రసాద్, డాక్టర్ పి.వి.రాఘవశర్మ, డాక్టర్ ఎన్.శరత్‌చంద్రకుమార్, మద్దాళిగిరి, మన్నవ సుబ్బారావు, డాక్టర్ బూసిరెడ్డి మల్లేశ్వరరెడ్డి, టి.అరుణ్‌కుమార్, రావి గోపాలకృష్ణ, గంటా పున్నారావు, కంచెర్ల రవిచంద్ర, పోలుసాంబశివరావుకు అందించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం సినీ సంగీత విభావరి, మిమిక్రీ, హాస్యవల్లరి ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా బ్రోచర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బి.మోహనరావు, జె.మురళీకృష్ణ, బి.చంద్రబాబు పాల్గొన్నారు.

టెన్నిస్ పోటీల్లో క్రీడాకారుల ప్రతిభ

కావలి: కావలిలోని విశ్వోదయ విద్యాసంస్థలకు చెందిన విట్స్, వెక్ ఇంజినీరింగ్ కళాశాలల ఆధ్వర్యంలో శనివారం జాతీయస్థాయి అండర్–16 టెన్నిస్ పోటీలు ప్రారంభమయ్యాయి. స్థానిక విట్స్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో జరిగే డీఆర్ స్మారక టెన్నిస్ టోర్నమెంట్‌కు 14 రాష్ట్రాలకు చెందిన 128 మంది క్రీడాకారులు హాజరయ్యారు. రెండు రోజులుగా జరిగిన క్వాలిఫై మ్యాచ్‌ల్లో విజేతలైన వారికి కూడా పాయింట్లు కేటాయించారు. తొలిరోజు జరిగిన 49 మ్యాచ్‌ల్లో బాలురు 32 మంది, బాలికలు 32 మంది విజేతలుగా జయకేతనం ఎగరేశారు. బాలికల విభాగంలో రేష్మ (కర్ణాటక) అనీషసాయి (ఆంధ్రప్రదేశ్)పై 6–2, 6–2 స్కోర్‌తో విజయం సాధించారు. బాలుర విభాగంలో అర్జున్ (తమిళనాడు) అనంతమణి (ఆంధ్రప్రదేశ్)పై 6–2,5–7,6–1 స్కోర్‌తో గెలుపొందారు. నితీన్(కర్ణాటక) రోషన్‌కుమార్ (ఆంధ్రప్రదేశ్)పై 6–4,7–5 స్కోర్‌తో విజయం సాధించారు. విశాల్ శేర్వాణ్ (కర్నాటక) ఆదిత్య (ఆంధ్రప్రదేశ్)పై 6–3, 6–3 స్కోర్‌తో గెలుపొందారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీద మస్తానరావు, టోర్నమెంట్ నిర్వాహకులు దొడ్డ వినయ్‌కుమార్‌రెడ్డి, దొడ్డ విద్యాధరకుమార్‌రెడ్డి, లిఖిత్ రెడ్డి, విశ్రాంత జిల్లా మెడికల్ అధికారి డాక్టర్ సి.లక్ష్మీ నరసారెడ్డి పాల్గొన్నారు.

అమరేశ్వరుని సన్నిధిలో పూనం మాలకొండయ్య

అమరావతి(పెదకూరపాడు): రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ కమిషన్ పూనం మాల కొండయ్య సోమవారం అమరావతిలో అమరేశ్వరస్వామిని దర్శించుకున్నారు. స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు ఆమెకు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి వస్త్రాలు బహూకరించి తీర్థ ప్రసాదాలు అందించారు.

సర్వే ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ


సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ సర్వే ఉద్యోగుల సంఘం క్యాలెండర్–2018ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేశ్‌కుమార్ ఆవిష్కరించారు. సోమవారం ఉదయం సీఎస్ చాంబర్‌లో జరిగిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సర్వే ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.చిరంజీవిరావు, రౌతు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఏపీడబ్ల్యూజేఎఫ్ డైరీ ఆవిష్కరించిన సీఎం

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) 2018 మీడియా డైరీని ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం ఆవిష్కరించారు. వెలగపూడి సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం.కోటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు కోటి శ్రీనివాస్, ఫెడరేషన్ నగర కార్యదర్శి షేక్ ఖాజావలి పాల్గొన్నారు.

నాన్నా చెప్పవా

తేనెటీగలు ఎంత దూరం ప్రయాణిస్తాయి?



సృష్టిలో....తమకు కావలసిన వాటి కోసం బాగా శ్రమపడే జీవుల్లో తేనెటీగ కూడా ఒకటి. కొన్ని భౌతిక మరియు రసాయనిక చర్యల సాయంతో తేనెగా మారే పూల మకరందం కోసం ఇవి ప్రతిరోజూ అనేక మైళ్ళ దూరం ప్రయాణిస్తాయి.

తేనెటీగల శరీరంలో 'హనీస్టుమక్' అనబడే ఒక ప్రత్యేకమైన ఉదరం ఉంటుంది. తాము సేకరించే మకరం దాన్ని తేనెటీగలు ఈ భాగంలోనే నిల్వ ఉంచుతాయి. అయితే ఇందులో కేవలం 60–70 మిల్లీగ్రాముల మకరందాన్ని మాత్రమే ఇవి ఉంచుకోగల్గుతాయి. ఈ కొద్దిపాటి మకరందం కోసం ఒక తేనెటీగ 1500 నుంచి 2000 దాకా పూలను సందర్శించాల్సి వస్తుంది. మొత్తానికి ఒక చెంచాడు తేనెను ఉత్పత్తి చేయడం కోసం ఒక తేనెటీగ 4000కు పైగా పూల నుంచి మకరందాన్ని సేకరించాలి. అంటే ఒక కిలో తేనెను ఉత్పత్తి చేసేందుకై తేనెటీగలు ఒక లక్షన్నరకు పైగా పూలను సందర్శించాల్సి ఉంటుంది.

పూల నుంచి మకరందాన్ని సేకరించడం కోసం సాధారణ తేనెటీగలు 2 మైళ్ల దాకాపోతే, పెద్ద తేనెటీగలు 3 మైళ్ల దూరం దాకా పోతాయి. తమ నివాస ప్రాంతం నుండి దశల వారీగా ఇంత దూరం దాకా పోవడం ఒక ఎత్తైతే, ఈ పరిధిలో ఒక పువ్వు నుంచి మరో పువ్వుకి పోవడం ఇంకో ఎత్తు.

కూలీ తేనెటీగలు (సంచార రకాలని) పొద్దున్నే తమ గూటిని వదిలిపెట్టి, సూర్యాస్తమయం అయ్యేదాకా మకరందాన్ని సేకరిస్తూనే ఉంటాయి. ఈ పద్ధతిలో ఒక్కో తేనెటీగ తన జీవితకాలంలో ఒక టేబుల్‌స్పూన్ అంత తేనెను ఉత్పత్తి చేయగల్గుతుంది.


ఒక్కో తేనెపట్టులో 10వేల నుంచి 90 వేల దాకా తేనెటీగలు వుంటాయి. వీటిలో కూలీ తేనెటీగలు ఒక కిలోగ్రాము తేనె ఉత్పత్తి కోసం తమ జీవిత కాలంలో సుమారు 6.66 లక్షల మైళ్ల దూరం ప్రయాణిస్తాయి. అంటే సుమారు 11లక్షల కిలోమీటర్ల దూరమన్న మాట! అంటే ఈ భూగోళాన్ని భూమధ్యరేఖ మీదుగా సుమారు 25 సార్లు చుట్టి వచ్చినంత దూరమన్న మాట!

అన్నట్లు సాధారణంగా తేనెటీగలు గంటకు 11.6 కి.మీ.ల వేగంతో ప్రయాణించగల్గుతాయి. వేగంగా ప్రయాణించగలిగే కీటకాలలో వీటిది 10వ స్థానం.



అంకెలు కలపండి


రంగులు వేయండి







ఈ రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




చుట్టూ ఉన్న బొమ్మలతో మధ్యలో ఉన్న పజిల్‌ను పూరించండి.

W	I	H	V	V	A	X	R	N	R	Z	G	O	A	L	S	A	Z	Y	F
G	R	B	K	G	Z	T	Y	Z	I	Z	Z	J	Q	C	O	M	P	X	B
M	D	M	B	T	B	K	T	P	X	N	S	L	T	K	C	X	X	W	T
M	I	Q	C	R	A	E	Y	W	E	N	O	Z	J	K	S	K	R	N	H
L	P	D	M	V	X	P	N	Z	J	L	O	V	Z	V	Y	D	Z	Q	G
G	P	E	X	A	X	K	O	Q	N	C	O	U	N	T	D	O	W	N	I
F	V	Z	N	D	S	S	M	B	P	C	Y	W	V	F	T	W	F	B	N
T	R	S	P	S	P	A	R	K	L	E	R	S	H	Q	T	O	J	A	D
P	J	O	L	B	Y	V	M	S	Y	L	N	N	N	R	C	A	F	L	I
Y	L	P	E	N	S	K	R	O	W	E	R	I	F	Z	N	Y	C	L	M
X	J	K	E	B	D	P	P	G	W	B	K	N	J	U	G	J	W	O	J
W	I	S	C	F	S	F	L	D	B	R	G	P	A	J	E	X	A	O	K
Q	S	C	A	O	W	D	J	R	M	A	W	R	T	J	H	Q	H	N	C
F	R	Q	K	J	N	W	P	A	R	T	Y	P	O	P	P	E	R	S	O
K	E	P	A	U	J	F	G	X	M	I	Z	X	R	T	S	X	K	Q	L
V	E	N	R	I	Y	E	E	B	G	O	Q	Y	I	U	P	H	K	Y	C
Y	H	I	S	I	R	E	O	T	J	N	O	I	T	U	L	O	S	E	R
Q	C	S	H	A	P	P	Y	G	T	B	O	U	V	C	D	L	R	Z	G
R	M	Q	G	Q	X	Y	B	N	O	I	S	E	M	A	K	E	R	G	F
N	A	E	N	K	V	K	T	Y	F	H	R	R	A	Y	R	Y	I	A	V

Countdown	Celebration	New Year	Party Poppers
Confetti	Fireworks	Clock	Noisemaker
Midnight	January	Cheers	Resolution
Balloons	Happy	Goals	Sparklers

కింద కొన్ని పదాలు ఉన్నాయి. ఈ పజిల్‌లో ఆ పదాలు ఎక్కడ ఉన్నాయో కనిపెట్టండి చూద్దాం!





కృష్ణాజిల్లా | మంగళవారం | జనవరి | 2 | 2018 సాక్షి

నూతన సందడి



ఉత్సాహం : నూతన సంవత్సర వేడుకలతో కోలాహలంగా బందరు రోడ్డు

నూతన సంవత్సరం 2018కి స్వాగతం పలుకుతూ విజయవాడ యువత సందడి చేసింది. భారీ సంఖ్యలో రోడ్లపైకి చేరుకున్న యువతీయువకులు ఆదివారం అర్ధ రాత్రి 12 గంటలు కాగానే కేకులు కట్‌చేసి, బాణసంచా కాల్చి వేడుక జరుపుకొన్నారు. ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. కొంత మంది కార్లు, బైకులపై అతివేగంగా ప్రయాణించి హల్‌చల్ చేశారు. మద్యంమత్తులో వాహనాలు నడిపేవారిని గుర్తించేందుకు పోలీసులు డ్రంకెన్‌డ్రైవ్ నిర్వహించారు.



సందడి : బూర ఊదుతూ యువతుల కేరింత



సెల్ఫీటైమ్ : వేడుకల్లో సెల్ఫీతీసుకుంటున్న యువతులు



తనిఖీలు : డ్రంకెన్‌డ్రైవ్ పరీక్ష చేస్తున్న పోలీసు



భళిభళిరా భళి : బాహుబలి గెటప్‌లో





హల్‌చల్ : కార్లపై కూర్చుని హల్‌చల్ చేస్తున్న యువకులు

60మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు

విజయవాడ : కొత్త సంవత్సరం సందర్భంగా ఆదివారం రాత్రి విజయవాడలో ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో 60 మంది మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారని ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ డీసీపీ క్రాంతి రాణా టాటా సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. నగరంలో వివిధ కూడలి ప్రాంతాల్లో రాత్రి 9 గంటల నుంచి అర్ధరాత్రి వరకు డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించామని పేర్కొన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై కేసు నమోదు చేసి, రెండు కార్లు, రెండు ఆటోలు, 56 బైక్‌లను సీజ్‌చేసి, వాహనదారులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో ట్రాపిక్ ఏడీసీపీ టి.వి.నాగరాజు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

'జన్మభూమి'లో క్రీడాపోటీలు

విజయవాడ స్పోర్ట్స్: జిల్లాలో ఈ నెల రెండు నుంచి 11వ తేదీ వరకు జరిగే జన్మభూమి కార్యక్రమంలో భాగంగా వివిధ క్రీడాంశాలల్లో పోటీలు నిర్వహిస్తామని డీఎస్‌డీఓ బి.శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. సంస్థ చైర్మన్, కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామ పంచాయతీలో క్రీడా పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. పోటీల్లో ప్రతి ఒక్కరు పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కనులపండువగా శ్రీవారి నిత్యోత్సవం



కార్యక్రమానికి హాజరైన భక్తులు



శ్రీదేవి, భూదేవితో దర్శనమిచ్చిన శ్రీవారు

పటమట (విజయవాడ తూర్పు): స్థానిక రైతు బజారు రోడ్డులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్న శ్రీవారి నిత్యోత్సవాలు రెండో రోజైన సోమవారం కనుల పండువగా జరిగాయి. ఉదయం 5 గంటల నుంచి స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. ఉదయం 11 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి కల్యాణం వైభవంగా జరిగింది. పుణ్యాహవచనం, రక్షాబంధనం, హోమం, మధుపర్కపూజ, మాంగళ్యధారణ, తలంబ్రాలు తదితర క్రతువులను వేద పండితులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మరోవైపు ఆలయంలో తిరుమల సంప్రదాయ వైఖానస ఆగమాన్ని అనుసరించి స్వామికి కైంకర్యాలను నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేతంగా స్వామివారు ఊంజల్ సేవ అందుకున్నారు. మహిళాభక్త బృందాలు అన్నమయ్య సంకీర్తనలతో కళార్చన చేశారు. ప్రముఖ గాయకుడు రాజామోహన్ ఆలపించిన అన్నమయ్య కీర్తనలు వీనులవిందుచేశాయి. ఉదయం ఏర్పేడుకు చెందిన వ్యాసాశ్రమ పీఠాధిపతి పరిపూర్ణానందగిరి, రాత్రి పదిపర్తి పద్మాకరరావు ప్రచవనాలు ఆకట్టుకున్నాయి.

నేటి కార్యక్రమాలు

ఉదయం 5 గంటలకు సుప్రభాతసేవ అనంతరం విశ్వరూపదర్శనం, 6 గంటలకు తోమాలసేవ, కొలువు, సహస్రనామార్చన, 8 గంటలకు మొదటి గంట నివేదన, 8 గంటల నుంచి సర్వదర్శనం, 9 గంటలకు వారాంతపుసేవ – అష్టదళ పాద పద్మారాధన, 9.30 గంటలకు రెండో గంట నివేదన, 11 గంలకు శ్రీవారి కల్యాణం, సాయంత్రం 6 గంటలకు అన్నమాచార్య సంకీర్తలనతో సహస్ర దీపాలంకరణసేవ, రాత్రి 7 గంటలకు వెంకటాచల మహత్యంపై ఆకెళ్ల విభీషణ శర్మతో ప్రవనచనాలు, 11 గంటలకు స్వామివారి ఏకాంత సేవ జరుగుతాయి.

సర్వభూపాల వాహన సేవ

శ్రీవారు భూపాల నాయకుని అవతారంలో సర్వభూపాల వాహనమెక్కి తిరుమాడ వీధుల్లో ఊరేగారు. మంగళవాయిద్యాలు, మహిళా బృందాల కోలాటం, భక్తుల గోవింద నామస్మరణ మధ్య ఛత్ర చామరాది కాగడాలతో సర్వభూపాల వాహన సేవ నిర్వహించారు.

ఆయుర్హోమం ప్రారంభం

సోమవారం ఆయుర్హోమం ప్రారంభించారు. సూర్యుణ్ణి ప్రార్థిస్తూ ఆరోగ్యంతో పాటు సర్వ సంపదలు ప్రసాదించాలని వేడుకొంటూ కాశ్యపజ్ఞాన కాండను అనుసరించి ఈ హోమం నిర్వహిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే యలమంచిలి రవి, కార్యక్రమం నిర్వాహకులు గరిమెళ్ల నాని, దూపగుంట్ల శ్రీనివాస్, మానేపల్లి లక్ష్మి దంపతులు, పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

హ్యాంగౌట్ ఈవెంట్ రసాభాస

విజయవాడ: నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా నగరంలో లబ్బీపేటలోని వజ్ర గ్రౌండ్‌లో హ్యాంగౌట్ పేరుతో ఏర్పాటైన ఈవెంట్ ఆదివారం అర్ధరాత్రి రసాభాసకు దారితీసింది. పోలీసులు వచ్చి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. హైదరాబాద్ యువకుడు మున్నా విజయవాడలోని వజ్ర గ్రౌండ్‌లో 'హ్యాంగౌట్' పేరుతో ఈ వెంట్ నిర్వహిస్తున్నామని, ప్రముఖ గాయనీగాయకులతో కచ్చేరి, డీజే మ్యూజిక్,, క్యామెడీ స్కిట్లు, డ్యాన్స్‌లు, ఫ్యాషన్ షో ఉంటాయని ప్రచారం చేశారు. రూ.1699, రూ.599 ధరలతో టికెట్లు విక్రయించారు. రూ.1699 టికెట్‌పై నలుగురిని అనుమతిస్తామని, కాంప్లిమెంటరీ కింద ఒక బీరు, ఒక సాఫ్ట్ డ్రింక్, ఒక ఫుడ్ ఐటమ్ ఇస్తామని ప్రచారం చేశారు. టికెట్ల విక్రయం ద్వారా రూ.3.50 లక్షల వరకు వసూలు చేశారు. టికెట్లు కొన్నవారు గ్రౌండ్‌లోకి వెళ్లగా అక్కడ రాళ్ల గుట్టల మధ్య షామియానా షాపుల్లో అద్దెకిచ్చే మామూలు కుర్చీలు కనిపించాయి. దీంతో ప్రేక్షకులు అసౌకర్యానికి గురై నిర్వాహకులను నిలదీశారు. అదే సమయంలో ఈవెంట్‌లో పాల్గొనాల్సిన యాంకర్లు, సింగర్లు, డ్యాన్సర్లు, ఇతర సౌంస్కృతిక కళాశారులు గైర్హాజరై తమను మోసం చేశారని ప్రేక్షకులకు వివరించి, తమను క్షమించాలని నిర్వాహకులు వేడుకున్నారు. ప్రేక్షకులు ఆగ్రహంతో నిర్వాహకులను చుట్టముట్టారు. ఈ సమాచారం తెలుసుకున్న కృష్ణలంక పోలీసులు అక్కడికి చేరుకుని ప్రధాన నిర్వాహకుడు మున్నా, అతని సహాయకులు రమేష్, సురేష్‌ను అరెస్టు చేసి గొడవను సర్దుబాటు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఈవెంట్ ఆర్గనైజర్‌ను అరెస్ట్ చేసి తీసుకెళ్తున్న పోలీసులు



పోలీసుల వద్ద ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రేక్షకులు

అపరాల్లో లద్దె పురుగుతో అపార నష్టమే

గుడ్లవల్లేరు : అపరాల సాగులో పొగాకు లద్దె పురుగు వల్ల నష్టం అధికంగా ఉంది. ఈ పురుగు వల్ల పైరుకు అపార నష్టం వాటిల్లటంతో రైతుకు ఆశించిన రీతిలో దిగుబడులు చేతికి అందకుండా పోతున్నాయి. పురుగు ఆకుల కింది భాగంలో గుడ్లను సముదాయంగా పెట్టుకుని రక్షణగా వెంట్రుకలతో కప్పి వేస్తుంది. గుడ్ల నుంచి వెలువడిన లద్దె పురుగులు గుంపులుగా ఆకుల అడుగు భాగాన చేరి ఆకు ల్లోని పత్ర హరితాన్ని గోకి తినేస్తాయి. దీని వల్ల తెల్లగా జల్లెడగా ఆకులు మారిపోతాయి. పెద్ద పురుగులు అయితే ఏకంగా ఆకుల్ని పూర్తిగా కొరికి తిని వేస్తాయి. ఈ పురుగు లు తర్వాత వచ్చే పూత, పిందెలు, కాయల్ని కూడా తినే స్తాయి. లద్దె పురుగులు పగటి పూట నెరల్లో ఉండి రాత్రి పూట మాత్రమే బయటకు వచ్చి పైరుకు నష్టం చేస్తాయి. ఈ విషయాలపై మచిలీపట్నం ఏరువాక కేంద్ర ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె.వసంత భాను ఇస్తున్న సూచనలు ఇవి.



మినుము చేలో మందు పిచికారీ చేస్తున్న రైతు

డాక్టర్ వసంతభాను



లద్దె పురుగు సోకటంతో రంగు మారిన ఆకులు



మినుము ఆకులపై పొగాకు లద్దె పురుగు

నివారణా చర్యలివి...

ఈ పురుగు నివారణకు గాను గుడ్ల సముదాయంతో ఉన్న ఆకుల్ని గుర్తించి వాటిని తొలగించి నాశనం చేయాలి. పురుగు తొలి దశలో మోనోక్రోటోఫాస్ 1.6మిల్లీలీటర్లు లేదా క్లోరిపైరిపాస్ 2.5మిల్లీలీటర్లు లేదా ఎసిఫేట్ ఒక గ్రామును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. పెద్ద పురుగు ఉండి వీటి ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు విషపు ఎరను ఉపయోగించాలి. దానికి గాను 5కిలోల తవుడులో అరకిలో బెల్లంతో పాటు అర లీటరు మోనోక్రోటోఫాస్ లేదా అర లీటరు క్లోరిపైరిపాస్ లేదా అరకిలో కార్బరిల్‌ను సరిపడా నీటితో కలిపి ముద్దగా చేయాలి. దానిని చిన్న చిన్న ఉండలుగా తయారు చేసుకుని మొక్కల మొదళ్ల దగ్గర ఉంచితే పెద్ద పురుగుల్ని నివారించవచ్చు.

మిక్సింగ్ పిచికారీలతో మొదటికే మోసం.....

అపరాల సాగులో కొంతమంది రైతులు కలుపు మందుల తో పాటు పురుగు మందులు, తెగులు మందుల్ని కలిపేసి వాడుతున్నారు. అలా చేస్తే ఆశించిన స్థాయిలో పంట దిగు బడులు చేతికి అందకుండా మొదటికే మోసం వస్తుంది.

మోతాదుకు మించి వాడకం చేటు...

కృష్ణా డెల్టాలో మాగాణి మినుము ఆకు విచ్చుకునే దశ నుంచి పూత దశల్లో ఉంది. తమ పక్కన వాడుతున్న రైతు ల్ని అనుసరించి కొందరు రైతులు కలుపు మందుల్ని రెండు, మూడు రకాలు కలిపేసి పైరుపై స్ప్రే చేసేస్తు న్నారు. మోతాదుకు మించి కూడా వాడున్నారు. దాని వల్ల ఆకులు వడలి పోవటం, ఎండి పోవటం కూడా జరుగు తుంది. మరి కొంతమంది రైతులు కలుపు మందులతో పాటు పురుగు మందులు, తెగులు మందుల్ని కలిపేసి వాడటం వల్ల పైరులో కొత్త సమస్యలు పుట్టుకొస్తున్నాయి.

రైతులు పాటించాల్సిన సూచనలివి...

పైరుపై కలుపు మందును పిచికారీ చేయాలనుకున్నపుడు ఏదో ఒక మందును వ్యవసాయ శాస్త్రవేత్తలు లేక స్థానిక వ్యవసాయాధికారుల సూచనల మేరకు ఎంచుకోవాలి. కలుపును కూలీలతో తీయించుకోవచ్చు. ఎక్కువగా కలుపు ఉండటం వల్ల కూలీల ఖర్చు అధికమవుతుందని అను కుంటే కలుపు నివారణ మందులనే పిచికారీ చేసుకోవాలి. దుకాణదారులు తమ మందుల సేల్‌కు చెప్పే మందుల్ని వాడితే నష్టపోతారు. కలుపు మందుల్ని వాడేటపుడు ఏ విధమైన ఇతర మందుల్ని కలపకూడదు. మోతాదుకు మించి కలుపు మందుల్ని వాడినా పైరుకు దెబ్బే. పైరు 30–50 రోజుల మధ్య నీటి లభ్యతను బట్టి ఒకటి లేక రెండు తడులు పెట్టాలి. లేదా రెండు శాతం యూరియా లేదా ఒక శాతం పొటాషియం నైట్రేట్ లేదా ఒక శాతం 19-19-19 ద్రావణాన్ని పిచికారీ చేయాలి. వీటిని స్ప్రే చేసేటపుడు ఏ విధమైన ఇతర మందుల్ని వాడరాదని ఆమె స్పష్టం చేశారు.

అనారోగ్యంతో దంపతుల ఆత్మహత్య

- అనారోగ్య కారణాలతో ఉరి వేసుకుని బలవన్మరణం
- గుంటూరు జిల్లా దేచవరంలో ఘటన
- ఒంటరిగా మిగిలిన ఒక్కగానొక్క కుమార్తె

నకరికల్లు(సత్తెనపల్లి): అనారోగ్య కారణాలతో భార్యాభర్తలు ఆత్మహ త్యకు పాల్పడిన ఘటన మండలంలోని దేచవరం గ్రామంలో సోమ వారం రాత్రి జరిగింది. తెలిసిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఏరువ రత్నారెడ్డి(40), ఏరువ అనిత(35) భార్యాభర్తలు. కొంతకాలంగా వారిద్దరూ తీవ్ర అనారోగ్య సమస్యతో బాధపడుతు న్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహ త్యకు పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. నూతన వత్సర శుభవేళ గ్రామంలో విషాదం నెలకొంది. మృతి చెందిన రత్నారెడ్డి, అనిత దంపతులకు ఒక్కగానొక్క కుమార్తె ఉంది. ప్రస్తుతం ఆమె ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. తల్లి, తండ్రి ఇరువురు మృతి చెందడంతో కుమార్తె రోదన చూపరులను కంటతడి పెట్టించింది.





ఏరువ రత్నారెడ్డి, అనిత మృతదేహాలు

పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలి



కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

గుణదల మేరిమాత ఆలయ ఫాదర్ వై. విలియం

గుణదల(విజయవాడతూర్పు): నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ మంచి ప్రణాళికతో ముందుకు సాగాలని గుణదల మేరీమాత పుణ్యక్షేత్ర రెక్టర్ ఫాదర్ యేలేటి విలియం జయరాజ్ సూచించారు. ఆలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వేడుకల సందేశం అందించారు. కొత్త సంవత్సరం లో నూతన ఆశయాలు తీర్మానించుకుని వాటి సాధన కోసం కృషి చేయా లని కోరారు. ప్రజలందరూ దేవుని దీవెనలు, శాంతి సమాధానాలు కలిగి ఉండాలన్నారు. పాత సంవత్సరంలో ఉన్న ఇబ్బందులు, వెనుక బాటు తనం, పాపపు జీవితాన్ని విడిచిపెట్టాలని హితవు పలికారు. అను దిన ప్రార్థన, దేవుని యెడల భయభక్తులతో నడుచుకోవాలని తెలిపారు. అనంతరం సమష్టి దివ్యబలి పూజ సమర్పించారు. కార్యక్రమంలో సహాయ గురువులు ఫాదర్ రమేష్, ఫాదర్ సువర్ణరాజు తదితరులు పాల్గొన్నారు.వేలాది మంది భక్తులు మేరిమాత పుణ్యక్షేత్రానికి చేరుకు న్నారు. ప్రత్యేక ఆరాధనల్లో పాల్గొని దేవుని దీవెనలు పొందారు.

బహిరంగ చర్చకు సిద్ధమే !

- ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌కు సవాల్
- వైఎస్సార్ సీపీ మచిలీపట్నం పార్లమెంటరీ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కొలుసు పార్థసారథి



ఉయ్యూరు: టీడీపీ దోపిడీ, ప్రజాసమస్య లపై బహిరంగ చర్చకు సిద్ధమేనని వైఎస్సార్ సీపీ మచిలీపట్నం పార్ల మెంటరీ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కొలుసు పార్థసా రథి తెలిపారు. హైదరాబాద్‌లో ఉన్న ఆయన సోమ వారం ఫోన్‌లో ఉయ్యూరు విలేకరులతో మాట్లా డారు. ఎమ్మెల్యే బోడె ప్రసాద్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. చర్చకు సిద్ధమేనని సవాల్ విసిరారు. వాస్తవాలు జీర్ణించుకోలేక ఎమ్మెల్యే సమస్యను పక్కదారి పట్టిస్తున్నాడని మండిపడ్డారు. టీడీపీ పాలనలో దోపిడీపై ఎక్కడైనా సరే చర్చించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. నియోజకవర్గంలో ప్రజాసమస్యలు పరిష్కరించకుండా సంతోషం గా ఉన్నామనే భ్రాంతి కల్పించడం సరికాదనేదే తన ఉద్దేశమన్నారు. ఆరు నెలల నుంచి ఉపాధి హామీ పథకం కూలీలకు కూలి డబ్బులు ఇవ్వక పోతే ఎమ్మెల్యే ఏం చేస్తున్నాడని ప్రశ్నించారు. గెలిచి మూడున్నరేళ్లు దాటుతున్నా ఒక్క పేదోడికి సెంటు భూమి ఇవ్వలేని ఎమ్మెల్యే గొంతు చించు కోవడం విడ్డూరంగా ఉందన్నారు. యనమలకు దురు, పోరంకి, తదితర గ్రామాల్లో గ్రూప్ హౌస్‌ల పేరుతో గజాల చొప్పున టీడీపీ నాయకులు దోచు కున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. కృష్ణానదీ పాయల్లో ఇసుకను కొల్లగొట్టి కోట్లు దిగమింగింది వాస్తవమే కదా అన్నారు. తాను ఎమ్మెల్యేగా, మంత్రిగా చేసిన కాలంలో కోట్లాది రూపాయలు విలువ చేసే భూములను పేదలకు సేకరించి పంపిణీ చేశామని గుర్తు చేశారు. అనేక గ్రామాల్లో ఇంకా పేదలకు ఇచ్చేందుకు భూములు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. నియోజకవర్గంలో అరకొర గా మంజూరు చేసిన ఎన్టీఆర్ గృహాలకు అసలు బిల్లులు ఇస్తున్నారో లేదో అధికారులని ప్రశ్నించి పేదలకు న్యాయం చేయాల్సిన బాధ్యత ఎమ్మెల్యేపై లేదా అని నిలదీశారు. కోడిపందేలకు పచ్చని పొలాలను చదును చేయడంపై కనబరుస్తున్న శ్రద్ధ మున్సిపాల్టీ, పంచాయతీలపై చూపాలని కోరారు.

ఎంత చెరుకు సాగవుతుందో తెలుసా..?

ఎమ్మెల్యేకి చెరుకు రైతుల కష్టాలు తెలుసా అని పార్థసారథి ప్రశ్నించారు. కేసీపీ కర్మాగార పరిధిలో ఎన్ని ఎకరాల్లో మొక్క తోట, పిలక తోట సాగవుతుందో, మద్దతు ధర, సబ్సిడీలు ఎలా ఇస్తున్నారో అవగాహన లేకుండా బోడె ప్రసాద్ మాట్లాడటం ప్రభుత్వానికి అన్నదాత పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థమవుతుంద న్నారు. కేసీపీ మొక్కతోటకు ఎకరానికి రూ.15 వేలు, పిలక తోటకు రూ.8 వేలు చెల్లిస్తుంద న్నారు. ఏ లెక్కన చూసినా టన్ను మద్దతు ధర రూ.3 వేలు లోపే ఉందన్నారు. జంక్షన్‌లో టన్నుకు రూ.3,250 ఇచ్చి మోసం చేయడంపై తాను ప్రశ్నిస్తే ఎమ్మెల్యే యాజమాన్యానికి మద్దతుగా మాట్లాడటం సిగ్గు చేటన్నారు.

మనసంతా సంబరమే..

- ఉత్సాహంగా 'సాక్షి' పండుగ సంబరాలు
- తొమ్మిదో డ్రా విజేత సోనోవిజన్ కస్టమర్
- ఎనికేపాడులోని సోనోవిజన్ షోరూమ్‌లో నిర్వహణ
- డ్రా తీసి విజేతను ఎంపిక చేసిన కుశలవ మోటార్స్ డైరెక్టర్ బి.వెంకటరెడ్డి
- ప్రధాన స్పాన్సర్ సోనోవిజన్



ఎనికేపాడులో జరిగిన సంబరాల్లో డ్రా తీస్తున్న కుశలవ మోటార్స్ డైరెక్టర్ వెంకటరెడ్డి తదితరులు

లబ్బీపేట (విజయవాడ తూర్పు): 'సాక్షి' పండుగ సంబరాలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. సాయంసంధ్యవేళ ఆహ్లాద భరిత వాతావరణంలో కస్టమర్‌ల సమక్షంతో నిర్వహిస్తున్న డ్రాకు విశేష స్పందన వస్తోంది. ఎనికేపాడులోని సోనోవిజన్ షోరూమ్‌లో నిర్వహించిన తొమ్మిదో డ్రాలో కుశలవ మోటార్స్ డైరెక్టర్ బి.వెంకటరెడ్డి డ్రా తీసి బంపర్ బహుమతి రూ.లక్ష విజేతను ఎంపిక చేశారు. సోనోవిజన్ కస్టమర్ వి.ప్రవీణ్‌కుమార్ విజేతగా నిలిచి రూ.లక్ష నగదు గెలుపొందారు. అనంతరం పలువురు కస్టమర్‌లు డ్రా తీసి మరో ఐదుగురిని కన్సొలేషన్ బహుమతులకు ఎంపిక చేశారు. డిసెంబరు 23న ప్రారంభమైన ఈ పండుగ సంబరాలు ఈనెల 6వ తేదీ వరకూ కొనసాగుతాయి. ఈ సంబరాల డ్రా కార్యక్రమంలో సోనోవిజన్ స్టోర్ మేనేజర్ రామకృష్ణ, సాక్షి డీజీఎం (యాడ్స్) బి.రంగనాథ్, యాడ్స్ మేనేజర్‌లు జేవీఎస్ ప్రసాద్, ఎం.రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తొమ్మిది డ్రా విజేతలు వీరే..

ఎనికేపాడులోని సోనోవిజ్‌లో నిర్వహించిన తొమ్మిదో డ్రాలో సోనోవిజన్ కస్టమర్ వి.ప్రవీణ్‌కుమార్ బంపర్ బహుమతి రూ.లక్ష గెలుపొందారు. కాగా సోనోవిజన్ కస్టమర్స్ పి.నాగేశ్వరరావు మొదటి కన్సొలేషన్, అహ్మద్ ఫిర్దోష్ రెండో కన్సొలేషన్, ఎన్.శ్రీనివాసబాబు మూడో కన్సొలేషన్, జి.శాంతి నాల్గో కన్సొలేషన్ గెలుపొందారు. కాగా, ధారాస్ కస్టమర్ రాకిబ్ ఐదో కన్సొలేషన్‌కు ఎంపికయ్యారు.

స్పాన్సర్‌లు వీరే..

'సాక్షి' పండుగ సంబరాలకు మెయిన్ స్పాన్సర్‌గా సోనోవిజన్ వ్యవహరిస్తుండగా, సపోర్టెడ్ బైగా కళానికేతన్, పవర్డ్ బైగా బిగ్‌సీ వారు ఉన్నారు. కో స్పాన్సర్లుగా రాధా మాధవ్ టయోటా, ధారాస్, రాపోర్ట్ షూస్, మారుతీ సుజుకి డీలర్స్ వరుణ్ మారుతి, సంతోష్ మారుతి, మిత్రా ఆటో ఏజెన్సీస్ వ్యవహరిస్తున్నారు. గిఫ్ట్ స్పాన్సర్స్‌గా ట్వీల్స్, నిత్యం వంటనూనెలు, సెల్‌కాన్ మొబైల్స్, వైట్‌హౌస్, దుర్గా మెగా ఫర్నిచర్ మార్ట్ వారు ఉన్నారు. ఈ సంబరాలకు రేడియో పార్టనర్‌గా రెడ్ ఎఫ్‌ఎం, టీవీ పార్టనర్‌గా 'సాక్షి' టీవీ వారు ఉన్నారు.

మంచి రెస్పాన్స్ వస్తోంది..



'సాక్షి' ఆధ్వర్యంలో పండుగ సంబరాలు ఐదేళ్లుగా విజయవంతంగా నిర్వహించడం అభినందనీయం. పండుగ సంబరాలు నిర్వహిస్తూ బహుమతులు అందజేయడం కస్టమర్లలో ఉత్సాహన్ని నింపుతోంది. విక్రయాలు కూడా భారీగా పెరిగాయి. డ్రా నిర్వహణ పారదర్శకంగా ఉంది. ఇలాంటి కార్యక్రమాలు 'సాక్షి' ఆధ్వర్యంలో మరిన్ని జరగాలని కోరుకుంటున్నా.

– బి.వెంకటరెడ్డి, డైరెక్టర్ కుశలవ మోటార్స్

నమ్మలేక పోతున్నా...



మాది శ్రీకాకుళం జిల్లా. విశాఖపట్నం గాజువాకలో ఉంటూ కోచింగ్ తీసుకుంటున్నాను. విజయవాడలో ఐబీపీఎస్ పరీక్ష రాసేందుకు వచ్చి, ప్రాఫిట్ షూ కంపెనీలో చెప్పులు బాగుంటాయని కొన్నాను. ఆ సమయంలో షోరూమ్ సిబ్బంది 'సాక్షి' పండుగ సంబరాల కూపన్ ఇవ్వగా, ఎందుకండీ ఇవన్నీ అన్నాను. మీరే విజేత కావొచ్చు అంటూ కూపన్ ఇచ్చారు. వారు చెప్పినట్టే నాకు బహుమతి లభించింది. బహుమతి వస్తుందని ఊహించలేదు. నాకు ఫోన్ చేసినప్పుడు కూడా నమ్మలేకపోయాను.

– వి.హారిక, ఎనిమిదో డ్రా విజేత

సంతోషంగా ఉంది..



'సాక్షి' పండుగ సంబరాలకు మంచి రెస్పాన్స్ వస్తోంది. కస్టమర్లు సైతం కూపన్‌లు అడిగి మరీ తీసుకుంటున్నారు. ఇప్పటివరకు మా కస్టమర్లు ముగ్గురు రూ. లక్ష బహుమతులు గెలుచుకోవడం సంతోషంగా ఉంది. ఇంత పారదర్శకంగా నిర్వహిస్తున్న డ్రాలో మేమూ భాగస్వాములు కావడం ఆనందంగా ఉంది. మా కస్టమర్లు బహుమతులు పొందడం కంటే మాకు ఇంకేం ఆనందం ఉంటుంది.

– రామకృష్ణ, సోనోవిజన్, స్టోర్ మేనేజర్

జనవరి 4 నుంచి సాక్షి ఎడ్జ్
స్పోకెన్ ఇంగ్లిష్ కోర్సులో శిక్షణ

SAKSHI edge

సాక్షి, హైదరాబాద్: ప్రపంచవ్యాప్తంగా రెండు బిలియన్ల మంది మాట్లాడే భాష ఇంగ్లిష్. అంతర్జాతీయంగా 53 దేశాల్లో అధికారిక భాష ఇంగ్లిష్. నేటి టెక్నాలజీ యుగంలో, మన దైనందిన జీవితానికి అత్యవసరమైన ఇంటర్నెట్ భాష కూడా ఇంగ్లిష్! అంతేకాదు.. సైన్స్, మ్యాథ్స్, కంప్యూటర్స్, ఏవియేషన్, టూరిజం, మెడిసిన్.. ఇలా ఏ సబ్జెక్టు నేర్చుకోవాలన్నా.. ఏ రంగంలో అవకాశాలు అందుకోవాలన్నా... కెరీర్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలన్నా.. ఇంగ్లిష్‌లో గలగలా మాట్లాడగలగడం తప్పనిసరి. ఇంతటి ప్రాధాన్యం కలిగిన అంతర్జాతీయ భాష ఇంగ్లిష్‌లో మీరు ఎలాంటి బెరుకు లేకుండా ఆత్మవిశ్వాసంతో మాట్లాడేలా శిక్షణ ఇచ్చేందుకు సాక్షి ఎడ్జ్ ముందుకు వచ్చింది. స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణలో విశేష అనుభవమున్న సాక్షి ఎడ్జ్ నిపుణుల వినూత్న బోధన ద్వారా తక్కువ సమయంలోనే మీరు భాషపై పట్టుసాధించొచ్చు. సాక్షి ఎడ్జ్ స్పోకెన్ ఇంగ్లిష్ కోర్సులో భాగంగా.. స్పీకింగ్, లిజనింగ్ స్కిల్స్, ఉచ్చారణ, మాట్లాడంలో దొర్లే తప్పులను సరిదిద్దడంతోపాటు గ్రామర్‌పైనా అవగాహన కల్పిస్తారు. ప్రత్యేకంగా రూపొందించిన కోర్సు మెటీరియల్‌ను సైతం అందిస్తారు. కోర్సు విజయవంతంగా పూర్తిచేసిన వారికి సర్టిఫికెట్లు కూడా అందజేస్తారు.

రిజిస్ట్రేషన్స్ నిర్వహించే స్థలం:
సాక్షి కార్యాలయం, పద్మా ఆర్కేడ్, రుక్మిణి రైస్‌మిల్లు రోడ్డు,
మల్బార్ గోల్డ్ జ్యూవెలరీ షాపు ఎదురుగా,
గరుడ హోటల్ పక్క సందు, లబ్బీపేట, విజయవాడ

తరగతులు నిర్వహించే స్థలం:
రూట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్
రెండవ అంతస్థు,
ఇందిరాగాంధీ మున్సిపల్‌స్టేడియం కాంప్లెక్స్,
ఎం.జి.రోడ్డు, విజయవాడ.

సమయం: సాయంత్రం: 5.30 గంటల నుండి 7.30 గంటల వరకు

కోర్సు కాలపరిమితి : జనవరి 4 వ తేదీ నుంచి ఒక నెల కోర్సు

కోర్సు ఫీజు : రూ. 3,500

ఆసక్తి కలిగిన అభ్యర్థులు :
9603533300, 96663 72301
ఉదయం : 10 నుంచి సాయంత్రం 6 గంటల్లోపు సంప్రదించగలరు.
లేదా ఇ–మెయిల్ : sakshiedge@gmail.com
అనే మెయిల్‌కు మీ వివరాలు పంపగలరు.

కొత్త ఏడాది ఇంద్రకీలాద్రి కిటకిట



ఆలయ ప్రాంగణంలోని క్యూలైన్‌లో భక్తుల రద్దీ

ఇంద్రకీలాద్రి (విజయవాడపశ్చిమ): కొత్త సంవత్సరం దుర్గమ్మ ఆశీస్సుల కోసం అశేష భక్తజనం ఇంద్రకీలాద్రికి వచ్చారు. సోమవారం రికార్డు స్థాయిలో 40వేలకు పైబడి భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. దసరా, భవానీ దీక్షల తర్వాత ఆ స్థాయిలో అమ్మవారిని దర్శించుకోవడం విశేషం. సర్వదర్శనం, రూ.100, రూ.300 టికెట్ దర్శనం క్యూలైన్లు భక్తులతో కిటకిటలాడాయి. సర్వదర్శనం క్యూలైన్‌లో అమ్మవారి దర్శనానికి రెండు నుంచి మూడు గంటల సమయం పట్టింది. మరోవైపు వీఐపీల తాకిడి కూడా ఎక్కువగానే ఉంది. సాధారణ భక్తులతో పాటు తిరుపతమ్మ అమ్మవారి దీక్షలు స్వీకరించిన భక్తులు సైతం సోమవారం ఇంద్రకీలాద్రి వచ్చారు. ఘాట్‌రోడ్డుతో పాటు మహా మండపంపైకి చేరుకున్న భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి ఆలయంతో పాటు ఉపాలయాల వద్ద భక్తుల రద్దీ కనిపించింది. మరోవైపు దేవాలయాల్లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించవద్దని ఆదేశాలు జారీచేసిన సంగతి తెలిసిందే. దేవస్థానం ఎలాంటి ఏర్పాట్లు చేయకపోయినా రికార్డు స్థాయిలో ఇంద్రకీలాద్రికి తరలివచ్చారు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తికి శుభాకాంక్షలు



న్యాయమూర్తి లక్ష్మణరావుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న పోలీసులు

చిలకలపూడి (మచిలీపట్నం): జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.లక్ష్మణరావుకు సోమవారం పలువురు శుభాకాంక్షలు తెలిపారు. వివిధ కోర్టులకు చెందిన న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బందితో పాటు పోలీస్ అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. డీఆర్వో బీఆర్ అంబేడ్కర్, ఏఎస్పీ సాయికృష్ణ, బందరు డీఎస్పీ ఎండీ మహబూబ్ బాషా, టౌన్ సీఐ వాసవి, రూరల్ సీఐ రవికుమార్ తదితర పోలీసు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

దుర్గమ్మ సన్నిధిలో తమన్నా



అమ్మవారిని దర్శించుకుని వస్తున్న సినీనటి తమన్నా

ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమ): ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను సినీనటి తమన్నా సోమవారం దర్శించుకున్నారు. తల్లితో కలిసి అమ్మవారి దర్శనానికి విచ్చేసిన ఆమెకు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించిన అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందజేయగా, ఆలయ అధికారులు అమ్మవారి ప్రసాదాలు ఇచ్చారు. తిరిగి వెళ్తున్న తమన్నాతో ఫొటోలు దిగేందుకు భక్తులతో పాటు ఆలయ అధికారులు, సిబ్బంది పోటీపడ్డారు. తమన్నాను చూసిన భక్తులు 'అవంతిక.. అవంతిక' అంటూ కేకలు వేశారు.



కడదాకా నీవెంటే..



ఎవరో తెలియదు.. ఎందుకో తెలియదు.. వైఎస్ రాజశేఖరరెడ్డిపై ప్రేమాభిమానాలు పెంచుకున్నారు. ఆ కుటుంబానికి అండగా ఉండాలని నిశ్చయించుకున్నారు. వందల కిలోమీటర్ల దూరం నడుస్తూ అభిమానాన్ని చాటుకుంటున్నారు.. కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన వైఎస్.ప్రశాంత్, గుంటూరు జిల్లా మల్లయపాళెంకు చెందిన లంకపోటు సుబ్బారెడ్డి. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ఓదార్పు యాత్ర.. వైఎస్ షర్మిల చేపట్టిన పాదయాత్రల్లో తుదివరకు నడిచి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇప్పుడు ప్రజాసంకల్పయాత్రలో ఇడుపులపాయ నుంచి నడుస్తూ వస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

–చిత్తూరు అర్బన్

మూగ వేదన!



తంబళ్లపల్లెలోని సిద్ధారెడ్డి కాలనీకి చెందిన డి రాజేశ్వరికి మాటలు రావు. పుట్టకతోనే మూగ. వికలాంగ పింఛన్ మంజూరు కోసం ముప్పుతిప్పలు పడాల్సి వస్తోంది. మాటలు రావని చెప్పడానికి సాక్ష్యం కావాలని అధికారులు చెప్పడంతో వైద్యుల వద్దకు వెళ్లింది. వారిచ్చిన ధ్రువీకరణ పత్రంలో 42 శాతం మాత్రమే వైకల్యం ఉండడంతో రాజేశ్వరి పింఛన్‌పై ఆశలు వదులుకుంది. పర్సెంటేజీతో పనిలేకుండా వైకల్యం ఉన్నవారందరికీ పింఛన్ ఇవ్వాలని రాజేశ్వరి తన సహాయకురాలి ద్వారా జగన్ వద్ద మొరపెట్టుకున్నారు.

– చిత్తూరు అర్బన్

ఎన్నాళ్లీ నోటీసులు?



'ఎప్పుడో బ్యాంకులో బంగారు కుదువబెట్టి లోను తీసుకున్నానప్పా. దాన్ని కట్టేసి వస్తువులు (ఆభరణాలు) కూడా తెచ్చేసినా. కానీ ఇంకా నేను అప్పు కట్టాలని బ్యాంకు వాళ్లు నోటీసులు పంపుతానే ఉండారు. ఎవుర్నిపోయి అడిగేదప్పా..' అంటూ కురబలకోట మండలం గొర్లవారిపల్లెకు చెందిన ఆనందరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. తంబళ్లపల్లె నియోజకవర్గం కడపక్రాస్ వద్ద వైఎస్ జగన్‌తో పాటు ప్రజాసంకల్ప యాత్రలో నడిచిన ఆనందరెడ్డి తన బాధల్ని చెప్పుకున్నారు. చిన్నతిప్ప సముద్రం ఇండియన్ బ్యాంకులో బంగారు ఆభరణాలపై రుణం తీసుకుని చెల్లించేసినప్పటికీ ఇంకా బ్యాంకు అధికారుల నుంచి నోటీసులు వస్తూనే ఉన్నాయన్నారు.

కష్టాలు..కన్నీళ్లు



'అయ్యా.. ఓ ముఖ్యమంత్రి బిడ్డై ఉండి నువ్వే ఎండలో తిరగతా ఉండావు. పగోడికీ వద్దయ్యా ఈ కట్టం. మాలాంటి కూలినాలీ సేసెటోల్ని ఈ గవర్నమెంటు రోజుకో మోసం సేస్తా ఉండాది. లోనంతా తోసేస్తామన్నారు. ఇళ్లు కట్టిస్తామన్నారు. ఎక్కడ కట్టించినారు..? అంతా మోసం. మీకండాగా మేముంటాం..' అంటూ చింపిరెడ్డిగారిపల్లెకు చెందిన రైతు చిన్నప్ప వైఎస్ జగన్ ఎదుట కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈయన్ను వైఎస్ జగన్ ఆప్యాయంగా ఆలింగనం చేసుకోవడంతో ఒక్కసారిగా ఉద్వేగానికిలోనై కన్నీళ్లు పెట్టుకున్నారు.

రూపాయి కూడా రాలేదు



'సామీ.. పొలంలో నీళ్లు లేవు. కూలీనాలీ చేసి బతకతా ఉండాం. పాడి కోసం బ్యాంకులో నగలు పెట్టి 2013లో డబ్బు తీసుకున్నా. ఎలక్షన్‌కు ముందు చంద్రబాబు రుణమాఫీ చేస్తామన్నారు. కానీ మాకేమీ సేయకపోవడంతో డబ్బు కట్టేసి నగలు తెచ్చుకున్నా. మళ్లీ రూ.64 వేలు లోను తీసుకున్నా. అది కూడా కట్టేసినా. కానీ నా అప్పును కొట్టేస్తా ఉండామని రుణమాఫీ కాయితాన్నిచ్చారు. బ్యాంక్‌కు వెళితే రూపాయి కూడా రాలేదని సెబుతా ఉండారు' అంటూ గుర్రంకొండ మండలం మర్రిమేకలపల్లెకు చెందిన రైతు పోటగనం నాగిరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. సీటీఎం వద్ద జననేతను కలిసి ప్రభుత్వం తనకు అందచేసిన రుణమాఫీ పత్రాన్ని చూపించారు.

జనహితుడు

ప్రజా సంకల్ప యాత్ర



మదనపల్లె నియోజకవర్గంలోని చిన్నతిప్పసముద్రంలో సోమవారం ప్రజా సంకల్పయాత్రకు స్వాగతం పలుకుతున్న జనం



జగన్‌కు అభివాదం చేస్తున్న మట్టివారిపల్లె గ్రామస్తులు



ఆర్‌సి కురవపల్లెలో రైతు కష్టాన్ని ఆలకిస్తూ..

నాలుగేళ్ల టీడీపీ పాలన అంతా అస్తవ్యస్తం
రోజులు గడుస్తున్నా దరి చేరని సంక్షేమం
దోపిడీ రాజ్యంలో నలిగిపోతున్న జనం
అరాచక ప్రభుత్వం ఇంకెన్నాళ్లంటున్న ప్రజానీకం

నేనున్నానంటూ జననేత అడుగేసిన తరుణం
బడుగు బలహీన వర్గాల్లో గుండె నిండా ధైర్యం
నవరత్నాలతో వెల్లివిరిసిన ఆనందం
రాజన్న రాజ్యం మళ్లీ తెస్తారనే నమ్మకం

పేదల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఆశయం
రైతు కష్టానికి ప్రతిఫలం దక్కాలనే ధ్యేయం
ప్రతి ఇంటా ఆనంద కాంతులు నింపాలనే లక్ష్యం
ఇదే జనహితుడి సంకల్పం.

- మరువలేని అభిమానం



వైఎస్సార్, జగన్ చిత్రపటాన్ని అందజేస్తున్న అభిమానులు

- మీ వెంటే..



జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అక్కాచెల్లెమ్మలు

- సంకల్ప సారథులు



ముదివేడు వద్ద పాదయాత్రలో ఎంపీ విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యేలు నారాయణస్వామి, సునీల్‌కుమార్

మధుర జ్ఞాపకం



సిద్ధారెడ్డిగారిపల్లెలో వైఎస్ జగన్‌తో చెల్లెమ్మల సెల్ఫీ

అవ్వకు భరోసా



కడప క్రాస్ వద్ద అవ్వను పలకరిస్తున్న మనవడు

కష్టాలు వింటూ..



అవ్వ కష్టాలు తెలుసుకుంటున్న జననేత

ప్రగతి రథానికి బాసటగా



వైఎస్ జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ కరచాలనం



మిద్దెపై నుంచి జగన్‌కు అభివాదం చేస్తున్న అభిమానులు

Praja Sankalpa Yaatra



సంకల్పానికి బాసటగా



అడ్డగిద్దవారిపల్లె వద్ద జగన్ రాక కోసం వేచి ఉన్న మహిళలు

- ఎదురుచూపు



మదనపల్లె : చిలకవారిపల్లెలో జననేతను చూసేందుకు..

- నవశకం



కాయలవారిపల్లెలో నవరత్నాలను వివరిస్తున్న జగన్

- ఆత్మీయ స్పర్శ



కడప క్రాస్ వద్ద ప్రయాణికులతో జగన్ కరచాలనం

- నేనున్నా..



అడ్డగిద్దవారిపల్లె వద్ద అక్కాచెల్లెమ్మలతో మాటామంతి